అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :236 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ సోమవారం- 02 - మార్చి - 2026

## భారతీయులు ఉన్న ఆయిల్ ట్యాంకర్‌పై ఇరాన్ దాడి



హోర్ముజ్ జలసంధి మీదుగా వెళుతున్న ఓ ఆయిల్ ట్యాంకర్‌పై ఇరాన్ తాజాగా దాడి చేసింది.

దాడి సమయంలో నౌకలో 15 మంది భారతీయ సిబ్బంది ఉన్నట్టు ఒమాన్ తెలిపింది.

నౌక సిబ్బంది అందరినీ సురక్షిత ప్రాంతానికి తరలించామని పేర్కొంది.

ఢిల్లీ : అమెరికా, ఇజ్రాయెల్‌లు ముప్పేట దాడి చేస్తున్న సమయంలో ఇరాన్ కూడా ప్రతీకార దాడులు చేస్తోంది. హోర్ముజ్ జలసంధి మీదుగా ప్రయాణిస్తున్న మిగతా..2లో

## హైదరాబాదులో డ్రంక్ అండ్ డ్రైవ్... వందల సంఖ్యలో దొరికిపోయారు!



వారాంతపు స్పెషల్ డ్రైవ్‌లో 787 మంది మందుబాబులు పట్టివేత

హైదరాబాద్ లిమిట్స్‌లో 506, సైబరాబాద్‌లో 281 కేసులు నమోదు

పట్టుబడిన వారిలో అత్యధికంగా బైక్ రైడర్లే ఉన్నట్టు వెల్లడి

ప్రమాదాలకు కారణమైతే భారతీయ న్యాయ సంహిత కింద పదేళ్ల జైలు

హైదరాబాద్: రోడ్డు భద్రతే లక్ష్యంగా హైదరాబాద్, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో వారాంతంలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో భారీ సంఖ్యలో మందుబాబులు పట్టుబడ్డారు. ఫిబ్రవరి 27, 28 తేదీల్లో చేపట్టిన ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న మొత్తం 787 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో మొత్తం 506 మంది పట్టుబడగా.. ఇందులో అత్యధికంగా 401 మంది ద్విచక్ర వాహనదారులే ఉండటం గమనార్హం. మిగతా..2లో

## రాజకీయ విమర్శలు మానుకొని.. అభివృద్ధిపై దృష్టి పెట్టండి




- రాజకీయ విమర్శలు మానుకొని, కేంద్రం, రాష్ట్రం నుంచి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి జరిగేలా చూడాలన్నారు.
- గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని,

సిద్దిపేట: కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా మెజార్టీ సీట్లు గెలిచినా, మేయర్ పదవి రాకుండా అడ్డుకునేందుకు విఫలయత్నం చేశారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఇప్పటికైనా రాజకీయ విమర్శలు మానుకొని, కేంద్రం, రాష్ట్రం నుంచి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి జరిగేలా చూడాలన్నారు.

## గల్ఫ్ దేశాల్లోని తెలుగు వారికి
# సీఎం రేవంత్ రెడ్డి కీలక సూచన

ఇరాన్‌తో పాటు గల్ఫ్ ప్రాంతాల్లో మారుతున్న పరిస్థితుల దృష్ట్యా అక్కడ నివసిస్తున్న తెలుగు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. వివరాల్లోకి వెళితే..

విదేశాల్లో ఉన్న తెలుగు వారి క్షేమ సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని,

భారత రాయబార కార్యాలయాలు జారీ చేసే సూచనలు, హెచ్చరికలను ఎప్పటికప్పుడు పాటించాలి.





హైదరాబాద్: ఇరాన్‌తో పాటు గల్ఫ్ ప్రాంతాల్లో మారుతున్న పరిస్థితుల దృష్ట్యా అక్కడ నివసిస్తున్న తెలుగు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. విదేశాల్లో ఉన్న తెలుగు వారి క్షేమ సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని, అవసరమైతే వారికి తగిన సహాయ సహకారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. గల్ఫ్ ప్రాంతంలోని తెలుగు అసోసియేషన్లతో నిరంతరం సంప్రదింపులు జరపాలని అధికారులకు సూచించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ 'ఇరాన్‌తో పాటు గల్ఫ్ ప్రాంతాల్లో యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో ఆయా దేశాల్లో ఉన్న తెలుగు వారు.. భారత రాయబార కార్యాలయాలు మిగతా..2లో

## రాజకీయాల్లో భాష మారాలి.. వెంకయ్య నాయుడు కీలక వ్యాఖ్యలు

- దేశవ్యాప్తంగా అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలు జరగటం సంతోషకరమని భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు వ్యాఖ్యానించారు.
- 'అటల్‌జీకి అక్షర నిరాజనం' కవితా సంకలనం పుస్తకం ఆవిష్కరించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.



ఖమ్మం జిల్లా, మార్చి 1: దేశవ్యాప్తంగా అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలు జరగటం సంతోషకరమని భారత మాజీ ఉప రాష్ట్ర పతి వెంకయ్య నాయుడు వవ వ్యాఖ్యానించారు. 'అటల్‌జీకి అక్షర నిరాజనం' కవితా సంకలనం పుస్తకం ఆవిష్కరించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తనకు పితృసామానులైన వాజ్‌పేయికి నివాళులర్పించడం తన బాధ్యత అని తెలిపారు. మిగతా..2లో

## ఖమేనీ మరణంతో విషాదంలో యూపీ, కర్ణాటకలోని ఊర్లు




- ఆ గ్రామాలతో సుప్రీం లీడర్ కు కనెక్షన్ ఏంటి
- ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణం
- ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్న దేశంలోని కొన్ని గ్రామాల ప్రజలు

## మమతా బెనర్జీ నుంచి బంగాల్ ను
# విముక్తి చేయడమే మా లక్ష్యం

- అక్రమ చొరబాటుదారులకు అండగా మమతా బెనర్జీ
- ఆమె అవినీతిమయ టీఎంసీ ప్రభుత్వం నుంచి బంగాల్ కు విముక్తి కల్పించడమే మా లక్ష్యం
- బీజేపీ చీఫ్ నతిన్ నబీన్ కీలక వ్యాఖ్యలు





ఢిల్లీ : అవినీతిలో కూరుకుపోయిన మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ప్రభుత్వ దుష్పరిపాలన నుంచి బంగాల్ ను విముక్తి చేయాల్సిన అవసరం ఉందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ అన్నారు. బంగాల్ ప్రజలు ప్రస్తుతం రాష్ట్రంలో పెను మార్పు కోసం తహతహలాడుతున్నారని, నిజమైన 'పరిబోర్తన్' (మార్పు) కోసం ఆకాంక్షిస్తున్నారని పేర్కొన్నారు. ఆదివారం కూచ్ బెహార్ లో పార్టీ చేపట్టిన 'పరిబోర్తన్ యాత్ర' ప్రారంభించిన ఆయన, మమతా బెనర్జీ సర్కార్ పై విమర్శలు గుప్పించారు.

### దేశ భద్రతకు ముప్పు!

ఎస్ఐఆర్ చేపట్టి ఓటర్ల జాబితాలోని అక్రమ చొరబాటుదారులను తొలగించే ప్రయత్నం ఎలక్షన్ కమిషన్ చేస్తే, దానిని మమతా బెనర్జీ అడ్డుకునే ప్రయత్నం

## డీఎంకే అధికార స్వప్నాలు పీడకలలుగా మారడం ఖాయం

వచ్చే ఎన్నికల్లో ఎన్ డీఏ కూటమి విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ప్రధాని మోదీ ధీమా



ఢిల్లీ : తమిళనాడులో ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార డీఎంకేపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. తిరిగి అధికారంలోకి వస్తామని చెబుతున్న డీఎంకేకు అది పీడకలగానే మిగిలిపోతుందని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మధురైలో నిర్వహించిన ఎన్ డీఏ ర్యాలీలో ఆయన ప్రసంగించారు. తమిళనాడులోని మహిళలు కష్టాల్లో చిక్కుకుపోయారు. రాష్ట్రంలో రోజురోజుకూ క్రైమ్ పెరిగిపోతుంది. ఆల్కహాల్, డ్రగ్ మాఫియాతో తమ కుటుంబాలు నాశనం అవ్వడాన్ని వారుక ల్లారా చూస్తున్నారు. అమ్మ జయలలిత పాలనలో ఎంత మెరుగ్గా జీవించామో అని వారు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారు. అయితే, ప్రతీ ఒక్క తమిళ తల్లి, సోదరి, కూతురుకి ఒక మాట ఇస్తున్నాను. ఎన్ డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటగా రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పై దృష్టి పెడతాం. మిగతా..2లో

## అమరావతిలో జ్యుడీషియల్ అకాడమీకి సీజేఐ శంకుస్థాపన




- ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో జ్యుడీషియల్ అకాడమీ నిర్మాణానికి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ శంకుస్థాపన చేశారు.
- ఆదివారం రాజధాని అమరావతి సమీపంలోని పిచ్చుకలపాలెం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

అమరావతి, మార్చి 01: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో జ్యుడీషియల్ అకాడమీ నిర్మాణానికి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ శంకుస్థాపన చేశారు. ఆదివారం రాజధాని అమరావతి సమీపంలోని పిచ్చుకల పాలెం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు

## అమరావతిలో మరో కీలక ఘట్టం
# ఏపీ జ్యుడీషియల్ అకాడమీకి శంకుస్థాపన

- అమరావతి వేదికగా న్యాయ వ్యవస్థలో మరో కీలక అడుగు
- పిచ్చుకలపాలెం వద్ద ఏపీ జ్యుడీషియల్ అకాడమీకి శంకుస్థాపన
- జ్యుడీషియల్ అకాడమీకి శంకుస్థాపన చేసిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్

అమరావతి : రాష్ట్ర రాజధాని అమరావతి వేదికగా న్యాయ వ్యవస్థలో మరో కీలక అడుగు పడింది.



పిచ్చుకలపాలెం వద్ద ఏపీ జ్యుడీషియల్ అకాడమీకి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, పలువురు సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు పాల్గొన్నారు. రూ.165 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించే అకాడమీ మొత్తం 2.05 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంటుంది. ఇక్కడ ఒకేసారి 120 మంది ట్రైనీ జడ్జిలకు శిక్షణ ఇచ్చేలా రూపకల్పన చేశారు. అకాడమీలో 500 సీట్ల సామర్థ్యంతో అత్యాధునిక ఆడిటోరియంను నిర్మిస్తారు. జీ ప్లస్ 8 అంతస్తులతో భారీ హాస్టల్ బ్లాక్ నిర్మాణం ఉంటుంది. అలాగే అమరావతిలో మిగతా..2లో

## అంగన్వాడీల సంక్షేమానికి కూటమి కట్టుబడి ఉంది




అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు, చిరు ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు.

అమరావతి, మార్చి 01: అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు, చిరు ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా చరిత్రలోనే తొలిసారిగా రెండు సార్లు అంగన్వాడీ వేతనాలు పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వంతోపాటు సీఎం చంద్రబాబు నాయుడికి దక్కుతుందన్నారు. ఆదివారం అమరావతిలో అంగన్‌వాడీ కార్యకర్తలతో హోం మంత్రి మాట్లాడుతూ.. ఎన్నికల్లో అంగన్వాడీలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి

## మొదటి పేజి తరువాయి

## డీఎంకే అధికార స్వప్నాలు- పీడకలలుగా మారడం ఖాయం

డ్రగ్ మాఫియా, క్రిమినల్స్ ను జైలులో వేస్తాం. మహిళల అభివృద్ధికి, సాధికారతకు ఎన్ డీఏ ఎప్పుడూ కట్టుబడి ఉంటుంది. రామేశ్వరానికి ఉన్న పాత పంబాన్ బ్రిడ్జ్ కు దాదాపు వందేళ్లు పూర్తయ్యాయి. ఇంత కాలం తర్వాత దానిని మార్చాల్సిన పరిస్థితి ఏర్పడింది. కానీ డీఎంకే, కాంగ్రెస్ కూటమి 2004 నుంచి 2014 వరకు పదేళ్లు అధికారంలో ఉండి ఏం చేసింది? రైళ్లు చాలా నిధానంగా వెళ్లాల్సి వచ్చేది. ఇంకా ప్రభుత్వ ఫైళు కూడా దానికంటే మెల్లగా కదిలేవి. కానీ మా ప్రభుత్వం ఆధునిక పాంబన్ బ్రిడ్జ్ కు అనుమతులు ఇచ్చాం. గతేడాది దానిని ప్రారంభించే అదృష్టం నాకు దక్కింది. మా పనితీరులో వేగాన్ని ప్రదర్శించాం. అందుకే ఇప్పుడు రైళ్లు కూడా వేగంగా పరిగెడుతున్నాయి. 2009 నుంచి 2014 మధ్య డీఎంకే, కాంగ్రెస్ పాలనలో తమిళనాడుకు రూ. 880 కోట్లు కేటాయించారు. ఒక్క 2026-27 ఆర్థిక సంవత్సరంలోనే రూ. 7,600 కోట్లు కేటాయించాం. ఇది దాదాపు ఎనిమిది రెట్లు ఎక్కువ.

## అంగన్వాడీల సంక్షేమానికి కూటమి కట్టుబడి ఉంది

కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ. 86.68 లక్షలు విడుదల చేశామన్నారు. అలాగే ఒక్కో కేంద్రానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. అంగన్వాడీలకు ప్రతి నెల ఒకటో తేదీనే వేతనాలు అందేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. తద్వారా జీతాల ఆలస్యానికి శాశ్వతంగా చెక్ పెట్టామని వివరించారు. 58,204 మంది అంగన్వాడీ వర్కర్లు, సూపర్‌వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు రూ.75 కోట్ల వ్యయంతో 5+ స్మార్ట్ ఫోన్లు అందించామన్నారు. ఈ ఫోన్ల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు మరింత వేగంతోపాటు సమర్థవంతంగా సేవలు అందుతున్నాయని వివరించారు. అంగన్వాడీ కేంద్రాల హాజరు 70 శాతం నుంచి 96 శాతానికి పెరగడం.. కూటమి పాలనకు వచ్చిన ప్రత్యక్ష ఫలితమని అభివర్ణించారు. ఏళ్ల తరబడి అంగన్వాడీలు ఎదురు చూసిన గ్రాట్యుటీ కలను కూటమి ప్రభుత్వం నిజం చేసిందని హోం మంత్రి అనిత వివరించారు. గ్రాట్యుటీ చెల్లింపుల కోసం 2025 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌లో రూ. 20 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అంగన్వాడీలకు అండగా నిలిచామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5,000 మినీ అంగన్వాడీలను పూర్తి స్థాయి అప్‌గ్రేడ్ చేస్తోందని భరోసా ఇచ్చారు. అందులో భాగంగా మినీ అంగన్వాడీ కార్యకర్తలకు టీచర్‌గా పదోన్నతి కల్పించి, పూర్తి స్థాయి వేతనాలు అందించనుందని హోం మంత్రి అనిత వివరించారు. అలాగే కొత్తగా 5,000 మంది అంగన్వాడీ సహాయకులను కూటమి ప్రభుత్వం నియమించనుందని మంత్రి అనిత వెల్లడించారు. అంగన్వాడీలు ప్రతిపాదించిన డిమాండ్లలో తొమ్మిదింటిని ఇప్పటికే కూటమి ప్రభుత్వం పరిష్కరించిందన్నారు. వేతనాల పెంపు అంశాన్ని కూడా వీలైనంత వరకు అమలు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ.. ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని అంగన్‌వాడీలకు ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు. ప్రతి నెల ఒకటో తేదీనే వేతనాలు చెల్లిస్తూ, ఉద్యోగులకు భరోసాగా కూటమి ప్రభుత్వం నిలుస్తోందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక రంగాన్ని దివాళ తీసి వెళ్ళిందని విమర్శించారు. వారు చేసిన అప్పులకు రాష్ట్రానికి వస్తున్న ఆదాయంతో పాటు ఇంకా అప్పులు తెచ్చి వడ్డీలు కట్టాల్సిన పరిస్థితి నేడు రాష్ట్రంలో నెలకొందని హోం మంత్రి అనిత ఆవేదన వ్యక్తం చేశారు.

## భారతీయులు ఉన్న ఆయిల్ ట్యాంకర్‌పై ఇరాన్ దాడి

స్కైలైట్ అనే చమురు రవాణా నౌకపై తాజాగా ఇరాన్ దాడి చేసింది. ఒమాన్‌లోని ముసందమ్ ద్వీపకల్పం తీరానికి సమీపంలో ఈ దాడి జరిగింది. ఆయిల్ ట్యాంకర్‌పై పలావు దేశ జెండా ఉన్నట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. నలుగురు గాయపడ్డారని ఒమాన్ తీర ప్రాంత రక్షణ కేంద్రం (ఓఎమ్‌సీ) ఒక ప్రకటనలో తెలిపింది స్కైలైట్ నౌకలో మొత్తం 20 మంది సిబ్బంది ఉన్నట్టు ఓఎమ్‌సీ. ఇందులో 15 మంది భారతీయులు, ఐదుగురు ఇరానియన్లు ఉన్నారని వెల్లడించింది. దాడి విషయం తెలిసిన వెంటనే సిబ్బందిని నౌక నుంచి సురక్షితంగా బయటకు తీసుకొచ్చామని వెల్లడించింది. నౌకపై క్షిపణితో దాడి చేశారా? అనే విషయంలో మాత్రం స్పష్టత ఇవ్వలేదు. ఈ దాడిలో గాయపడ్డ నలుగురు చికిత్స పొందుతున్నారు. అంతకుముందు, దుఖ్మ్ పోర్టు వద్ద జరిగిన డ్రోన్ దాడిలో ఒక కార్మికుడు గాయపడ్డారు. ప్రపంచ చమురు రవాణాకు హోర్ముజ్ జలసంధి మార్గం ఆయువుపట్టుగా ఉన్న విషయం తెలిసిందే. ప్రపంచ చమురు రవాణాలో 20 శాతం ఈ మార్గం మీదుగానే సాగుతుంది. ఈ జలసంధి మీదుగా నౌకలను అనుమతించబోమని ఇరాన్ నేవీ నిన్న రేడియో సందేశాలు ప్రసారం చేసింది. దీంతో, ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు పతాకస్థాయికి చేరుకున్నాయి. పర్షియన్ గల్ఫ్‌ను ఒమాన్ గల్ఫ్, అరేబియా సముద్రంతో అనుసంధానించే హోర్ముజ్ జల సంధికి ఉత్తరాన ఇరాన్, దక్షిణాన ఒమాన్, యూఏఈ దేశాలు ఉన్నాయి.

## గల్ఫ్ దేశాల్లోని తెలుగు వారికి సీఎం రేవంత్ రెడ్డి కీలక సూచన

జారీ చేసే సూచనలు, హెచ్చరికలను ఎప్పటికప్పుడు పాటించాలి. అత్యవసర పరిస్థితులు ఎదురైతే తెలుగు ప్రజలను సురక్షితంగా రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటుంది. ఇరాన్ ఇతర గల్ఫ్ దేశాల్లో ఉన్న తెలంగాణ వాసుల పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పరిశీలిస్తుంది. తెలంగాణ ప్రజల భద్రత రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం, ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉండాలి' అని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

## రాజకీయ విమర్శలు మానుకొని.. అభివృద్ధిపై దృష్టి పెట్టండి

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం విజయనగర్ కాలనీలో ఆదివారం బండి సంజయ్ పర్యటించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇటీవల ఏకగ్రీవమైన విజయనగర్ కాలనీ భాజపా గ్రామ సర్పంచ్ సాదుల అమూల్యకు రూ.10 లక్షల నిధులు అందించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో భాజపా బలపరిచిన అభ్యర్థులను ఏకగ్రీవ సర్పంచ్‌లుగా గెలిపిస్తే.. ఎంపీ నిధుల నుంచి రూ.10 లక్షలు ఇస్తానని చెప్పినట్లు గుర్తు చేశారు. ఎంపీ నిధుల కింద తనకు వచ్చే రూ.5 కోట్లతో తన పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని 5 జిల్లాల్లో అన్ని గ్రామాల్లోనూ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నానని చెప్పారు. తన నియోజకవర్గ పరిధిలోని 20 వేల మంది విద్యార్థులకు సైకిళ్లు ఇచ్చానని, తన జీతం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 15 వేల మంది పదోతరగతి విద్యార్థులకు పరీక్ష ఫీజులు చెల్లించానని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని, భవిష్యత్‌లో మరిన్ని నిధులు తీసుకొచ్చి గ్రామాలు అభివృద్ధి చెందేలా కృషి చేస్తానని బండి సంజయ్ అన్నారు.

## హైదరాబాదులో డ్రంక్ అండ్ డ్రైవ్... వందల సంఖ్యలో దొరికిపోయారు!

అలాగే 47 మంది ఆటో డ్రైవర్లు, 57 మంది కార్లు, ఇతర వాహనాల డ్రైవర్లు మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ దొరికిపోయారు. వీరిలో బ్లడ్ ఆల్కహాల్ గాఢత (బీఏసీ) స్థాయి 300 పాయింట్లు దాటిన వారు కూడా 10 మంది ఉన్నారని పోలీసులు తెలిపారు. మరోవైపు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో 281 మంది పట్టుబడ్డారు. ఇక్కడ కూడా 224 మంది బైక్ రైడర్లే ఉన్నారు. గత వారం (ఫిబ్రవరి 23-28) కోర్టుల్లో హాజరుపరిచిన వారిలో 13 మందికి జైలు శిక్ష పడగా, 5 మందికి జరిమానాతో పాటు సామాజిక సేవ శిక్ష విధించారు. మిగిలిన 200 మందికి జరిమానాలు విధించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై జీరో టోలరెన్స్ ఉంటుందని జాయింట్ సీపీ స్పష్టం చేశారు. ఎవరైనా మద్యం మత్తులో వాహనం నడిపి ప్రాణాంతక ప్రమాదాలకు కారణమైతే.. కొత్త చట్టం ప్రకారం భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 105 కింద పదేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని సైబరాబాద్ పోలీసులు తీవ్రంగా హెచ్చరించారు. వాహనదారులు పోలీసులకు సహకరించాలని కోరారు.

## మావోయిస్టుల త్యాగాలు వృథా కాకూడదు..

కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో 2026 ఫిబ్రవరి 24 ఒక చారిత్రాత్మకమైన రోజుగా మిగులుతుంది. ఈ రోజునే సీపీఐ (మావోయిస్టు) కేంద్ర కమిటీ కార్యదర్శిగా ఉన్న తిప్పిరి తిరుపతి (దేవుజీ), మల్లా రాజిరెడ్డి, సుజాతక్క, నూనె నరసింహారెడ్డి, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి దామోదర్ (బడే చొక్కారావ్) తదితరులు ఆయుధాలు విసర్జించి లొంగిపోవడంతో దేశంలో ఐదు దశాబ్దాల పైగా ఉనికిలో ఉన్న నక్సలైట్ ఉద్యమం దాదాపు అంతరించినట్లయింది. మావోయిస్టులు దశాబ్దాల తరబడి అనేక కష్టనష్టాలు భరించారు. ప్రాణాలను సైతం తృణప్రాయంగా భావించారు.. తాము నమ్మిన సిద్ధాంతాల కోసం కృషి చేశారు. అయితే దశాబ్దాల అనుభవాలనుండి తాము అను సరిస్తున్న విధానం వల్ల ఫలితాలు రావని గమనించి బయటకు వస్తున్నారు.. వారి త్యాగాలను వృథా కాని వ్వవద్దు. వారిని స్వాగతిద్దాం. ఆదరిద్దాం. గౌరవిద్దాం.. త్యాగపూరిత జీవితాలు కలిగిన ఈ నాయకులు ప్రజల మధ్యలో ఉండి, ప్రజలను చైతన్యపరిచి రాష్ట్రంలో వామపక్ష ప్రత్యామ్నాయాన్ని పటిష్ట పరచటానికి తోడ్పడతారని ఆశిద్దాం.

జాప్యం తోటే అధిక నష్టాలు..

మావోయిస్టులు ప్రాణాలు పోతాయని భయపడో లేదా అనారోగ్యం వలననో బయటికి వస్తున్నారనేది సరైనది కాదు.. వారు ఇంతకాలం కొనసాగించిన పోరాటాన్ని కొనసాగించలేమని భావించారు. రాజ్యాంగబద్ధంగా పోరాటాలు అవసరమని తమ పంథాని మార్చుకొని బయటికి రావడం ప్రశంసనీయం.. నిజానికి మావోయిస్టు పార్టీ 2024 ఆగస్టులోనే సాయుధ పోరాటాన్ని విసర్జించి, చట్టబద్ధమైన రాజకీయ కార్యకలాపాలకు సిద్ధపడాలని నిర్ణయించుకున్నది. నెలల తరబడి ఆ పార్టీ అంతరంగికంగా చర్చోప చర్చలు చేసి, తాము ఆయుధాలు సహితం వదిలి బయటకు రావటానికి సిద్ధంగా ఉన్నామని 2025 ఏప్రిల్ లోనే మావోయిస్టు పార్టీ నిర్ణయానికి వచ్చింది. నంబాల కేశవరావు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉన్నప్పుడే ఈ నిర్ణయం జరిగిందని, ఆ పార్టీలోని కొందరి వ్యతిరేకతతో నిర్ణయాన్ని అమలు జరపటంలో జాప్యం జరిగిందని వారి లేఖల ద్వారా తెలుస్తుంది. దానినే ప్రభుత్వం మంచి అవకాశంగా తీసుకొని మావోయిస్టులతో చర్చలు తిరస్కరించింది.

ఎన్నో ప్రాణాలు మిగిలేవి?

ప్రభుత్వం అప్పటికే కొనసాగిస్తున్న 'ఆపరేషన్ కగార్'ను ఉధృత పరిచింది. పౌరసంఘాలు, వామ పక్షాలు 'శాంతి చర్చలు' జరిపి సమస్యను పరిష్కరించాలని ఎంతో ప్రయత్నం చేసినా, ప్రభుత్వం మొండిగా నిరాకరించింది. దండకారణ్యం అంతా క్యాంపులు పెట్టడం ద్వారా, ఆధునిక టెక్నాలజీని ఉపయోగించడం

# అమరావతిలో మరో కీలక ఘట్టం - ఏపీ జ్యుడీషియల్ అకాడమీకి శంకుస్థాపన

## మొదటి పేజి తరువాయి

హైకోర్టు జడ్జిల అతిథిగృహానికి సీజేఐ శంకుస్థాపన చేశారు. రూ.69.4 కోట్ల వ్యయంతో 50 వేల చదరపు అడుగుల్లో దీని నిర్మాణం ఉంటుంది. శంకుస్థాపన కార్యక్రమంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, సీఎం చంద్రబాబుతోపాటు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జెకె మహేశ్వరి, జస్టిస్ పిఎస్ నర్సింహ, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎస్విఎన్ భట్టి,జస్టిస్ జోయ మాల్య బాగ్చి, రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, ఇతర న్యాయమూర్తులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్, జిఏడి ముఖ్య కార్యదర్శి శ్యామల రావు, మున్సిపల్‌శాఖ కార్యదర్శి సురేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అమరావతి అభివృద్ధి పనులపై డాక్యుమెంట్ : అంతకు ముందు జుడీషియల్ అకాడమీ, అమరావతి రాజధాని అభివృద్ధి పనులపై రూపొందించిన ఆడియో వీడియో డాక్యుమెంట్ ను వీరు తిలకించారు. అనంతరం అమరావతి సీఆర్ డీఏ పరిధిలో మొత్తం 6,300 చదరపు గజాల స్థల విస్తీర్ణంలో రూ.69 కోట్ల 40 లక్షల అంచనా వ్యయంతో 50 వేల చదరపు అడుగుల నిర్మాణ విస్తీర్ణం లో గ్రౌండ్ + 3 ఫ్లోర్స్ తరహాలో నిర్మించనున్న అతిథి గృహ భవనానికి శంకుస్థాపన చేశారు. హైకోర్టు భవనం నుంచి కేవలం 1.2 కిలోమీటర్ల దూరంలో ఈ భవనం ఉంటుంది. డి, 25 మీటర్లు మరియు 50 మీటర్ల వెడల్పైన రహదారుల ద్వారా సులభంగా చేరుకోవచ్చు. ఏపీ జుడీషియల్ అకాడమీని 165 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తుండగా ఇందులో బ్లాక్ దీలో ++3 అంతస్తులతో అకాడమిక్ బ్లాక్ నిర్మిస్తున్నారు. అలాగే ++8 అంతస్తులతో హాస్టల్ బ్లాక్, ++3 అంతస్తుల్లో ఇండోర్ స్పోర్ట్స్, గెస్ట్ ఫెసిలిటీస్ కల్పిస్తున్నారు. 120 మంది బ్యాచ్ ఆఫ్ ట్రైనీ జడ్జిలకు సామర్థ్యంతో నిర్మిస్తున్నారు. 120 సీట్లతో కూడిన సెమినార్ హాల్ : మొత్తం భవన విస్తీర్ణం 2.05 లక్షల చదరపు అడుగులు. ఏపీ హైకోర్టు నుంచి ఈ జుడీషియల్ అకాడమి 5.7 కి.మీల దూరంలో 50 మీటర్ల వెడల్పు కలిగిన రహదారి సౌకర్యం కలిగి ఉంది. బ్లాక్ 3 అంతస్తులతో కూడిన అడ్మినిస్ట్రేటివ్, అకాడమిక్ బ్లాక్ 500 సీట్ల సామర్థ్యంతో ఆడిటోరియంతో కూడిన స్టేజ్, ప్రీ ఫంక్షన్ ఏరియా,120 సీట్లతో కూడిన సెమినార్ హాల్,70 సీట్లతో కూడిన 2 క్లాస్ రూమ్ లు,70 సీట్లతో మూట్ కోర్టు హాల్, 60 సీట్లతో ఫోరెన్సిక్ ల్యాబ్ కలిగి ఉంటుంది. అంతేగాక 50 సీట్లతో కంప్యూటర్ ల్యాబ్, 48 సీట్లతో లైబ్రరీ, రీడింగ్ రూమ్, డైరెక్టర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, జడ్జిల లాంజ్, ఫ్యాకల్టి రూమ్, కొలాబరేషన్ స్పేస్స్,హెల్తు యూనిట్, క్రెచే సౌకర్యం, 3 మీటర్ల వెడల్పు కలిగిన కారిడార్స్, సెంట్రల్ లిఫ్టు వంటి ఆధునిక సౌకర్యాలు కలిగి ఉంటుంది. బ్లాక్-బి జిప్లస్ 3 అంతస్తులతో కూడిన ఈ భవనంలో రెసిడెన్షియల్, ఎమినీటీస్ సౌకర్యాలు ఉంటాయి. దీనిలో ముఖ్యంగా 108 సీట్లతో డైనింగ్ హాల్, 10 సీట్ల వీఐపీ డైనింగ్ హాల్, పూర్తి స్థాయి సౌకర్యాలతో కూడిన కిచెన్, సర్వీస్ ఏరియా జిమ్, 2 బ్యాడ్మింటన్ కోర్టు హాళ్లు, స్క్వాష్ కోర్టు,టేబుల్ టెన్నిస్ హాల్, యోగా, మెడిటేషన్ కు ప్రత్యేకంగా మల్టీ పర్పస్ హాల్ కలిగి ఉంటుంది. బ్లాక్ బి 2 జి ప్లస్ 8 అంతస్తులతో కూడిన భవనంలో జ్యుడీషియల్ అధికారులు, ట్రైనీలకు రెసిడెన్షియల్ ఎకామిడేషన్, 98 సీట్లతో టిఫికల్ హాస్టల్ యూనిట్, 5 సూట్ రూమ్ లు, ప్రతి అంతస్తులో లాంజ్ స్పేస్, ప్యాంట్రీ యుటిలిటీ సౌకర్యాలుంటాయి. బ్లాక్ బి 3 జి ప్లస్ 1 అంతస్తులతో కూడిన భవనంలో స్విమ్మింగ్ పూల్, పార్కింగ్, సపోర్టింగ్ స్టాఫ్ వసతి సౌకర్యాలు ఉంటాయి. పార్కింగ్ ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించి బేస్మెంట్ పార్కింగ్, రెండు జోన్లలో ద్విచక్ర వాహనాల పార్కింగ్, సైక్లింగ్, వాకింగ్ ట్రాక్ ఉంటాయి. డ్రైవర్స్ డార్మిటరి, రెండు సర్వీస్ క్వార్టర్స్ ఉంటాయి.

# అమరావతిలో జ్యుడీషియల్ అకాడమీకి సీజేఐ శంకుస్థాపన

## మొదటి పేజి తరువాయి



ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, సీఎం చంద్రబాబు నాయుడు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జె.కె. మహేశ్వరి, జస్టిస్ పీఎస్ నర్సింహ, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎస్వీఎన్ భట్టి, జస్టిస్ జోయ మాల్యా బాగ్చి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌తోపాటు పలువురు న్యాయమూర్తులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. రూ. 165 కోట్ల వ్యయంతో ఈ జ్యుడీషియల్ అకాడమీని నిర్మిస్తున్నారు. దీనిలో బ్లాక్ బిలో జి ప్లస్ 3 అంతస్తులతో అకాడమిక్ బ్లాక్ నిర్మాణం చేపట్టనున్నారు. అదే విధంగా జి ప్లస్ 8 అంతస్తులతో హాస్టల్ బ్లాక్, జి ప్లస్ 3 అంతస్తుల్లో ఇండోర్ స్పోర్ట్స్, గెస్ట్ ఫెసిలిటీస్ ఏర్పాటు చేస్తున్నారు. 120 మంది బ్యాచ్ ఆఫ్ ట్రైనీ జడ్జిల సామర్థ్యంతో ఈ జ్యుడీషియల్ అకాడమీ నిర్మిస్తున్నారు. మొత్తం భవన విస్తీర్ణం 2.05 లక్షల చదరపు అడుగులలో దీనిని ఏర్పాటు చేస్తున్నారు. ఏపీ హైకోర్టు నుంచి ఈ జ్యుడీషియల్ అకాడమి 5.7 కి.మీల దూరంలో 50 మీటర్ల వెడల్పు కలిగిన రహదారిని ఏర్పాటు చేయనున్నారు. బ్లాక్ ఏ జీ ప్లస్ 3 అంతస్తులతో కూడిన అడ్మినిస్ట్రేటివ్, అకాడమిక్ బ్లాక్ నిర్మిస్తున్నారు. 500 సీట్ల సామర్థ్యంతో ఆడిటోరియంతో కూడిన స్టేజ్‌తోపాటు ప్రీ ఫంక్షన్ ఏరియాను ఏర్పాటు చేస్తున్నారు. 120 సీట్లతో కూడిన సెమినార్ హాల్, 70 సీట్లతో రెండు క్లాస్ రూమ్‌లు, 70 సీట్లతో మూట్ కోర్టు హాల్, 60 సీట్లతో ఫోరెన్సిక్ ల్యాబ్‌లు నిర్మిస్తున్నారు. అంతేకాకుండా.. 50 సీట్లతో కంప్యూటర్ ల్యాబ్, 48 సీట్లతో లైబ్రరీ, రీడింగ్ రూమ్ ఏర్పాటు చేయనున్నారు. బ్లాక్ - బి జి ప్లస్ 3 అంతస్తులతో కూడిన ఈ భవనంలో రెసిడెన్షియల్ సౌకర్యాలు కల్పించనున్నారు. 108 సీట్లతో డైనింగ్ హాల్,10 సీట్ల వీఐపీ డైనింగ్ హాల్, పూర్తి స్థాయి సౌకర్యాలతో కూడిన కిచెన్, సర్వీస్ ఏరియా జిమ్, 2 బ్యాడ్మింటన్ కోర్టు హాళ్లు, స్క్వాష్ కోర్టు, టేబుల్ టెన్నిస్ హాల్, యోగా, మెడిటేషన్‌కు ప్రత్యేకంగా మల్టీ పర్పస్ హాల్ సౌకర్యాలు కల్పించనున్నారు. బ్లాక్ బి 2 జీ ప్లస్ 8 అంతస్తులతో కూడిన భవనంలో జ్యుడీషియల్ అధికారులు, ట్రైనీలకు రెసిడెన్షియల్ అకామిడేషన్, 98 సీట్లతో టిపికల్ హాస్టల్ల యూనిట్, 5 సూట్ రూమ్‌లు, ప్రతి అంతస్తులో లాంజ్ స్పేస్, ప్యాంట్రీ, యుటిలిటీ సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నారు. బ్లాక్ బి 3 జి ప్లస్ 1 అంతస్తులతో కూడిన భవనంలో స్విమ్మింగ్ పూల్, పార్కింగ్, సపోర్టింగ్ స్టాఫ్ వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నారు. పార్కింగ్ ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించిన బేస్మెంట్ పార్కింగ్, రెండు జోన్లలో ద్విచక్ర వాహనాల పార్కింగ్, సైక్లింగ్, వాకింగ్ ట్రాకులు ఏర్పాటు చేయనున్నారు. డ్రైవర్స్ డార్మిటరి, రెండు సర్వీస్ క్వార్టర్స్ నిర్మించనున్నారు.

# మమతా బెనర్జీ నుంచి బంగాల్ ను విముక్తి చేయడమే మా లక్ష్యం

## మొదటి పేజి తరువాయి

చేశారని నితిన్ నబీన్ ఆరోపించారు. "మమతా బెనర్జీ తన పార్టీ ఓటు బ్యాంక్ ను కాపాడుకోవడం కోసం, ఓటర్ల జాబితాలోని చొరబాటుదారులకు రక్షించేందుకు సుప్రీంకోర్టుకు వెళ్లారు" అని విమర్శించారు. అయితే ఈసీ మాత్రం బంగాల్ యువత ఉద్యోగులను కొల్లగొడుతున్న సుమారు 50 లక్షల మందికిపైగా అక్రమ చొరబాటుదారుల పేర్లను ఓటర్ జాబితా నుంచి తొలగించామని, రాష్ట్రంలో అక్రమ వలసదారుల కాలం చెల్లిందని అన్నారు. ఎస్ ఐఆర్ పూర్తి చేసిన తర్వాత బంగాల్ ఓటర్ జాబితా నుంచి 63.66 లక్షల పేర్లను తొలగించినట్లు ఈసీ ఇంతకు ముందే ప్రకటించిన నేపథ్యంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. "వాస్తవానికి ఓటర్ జాబితా నుంచి తొలగించబడిన వారంతా చొరబాటుదారులే. వారు అసలైన పౌరులకు చెందాల్సిన ప్రభుత్వ ఉద్యోగాలను, సంక్షేమ పథకాల ప్రయోజనాలను అక్రమంగా అనుభవిస్తున్నారు. పైగా వాళ్లు దేశభద్రతకు ముప్పుగా పరిణమించారు. మమతా బెనర్జీ అక్రమ చొరబాటుదారుల కోసం నకిలీ పత్రాలు సృష్టించి రక్షణ కల్పించారు. కానీ ఇప్పుడు మనం (బీజేపీ కార్యకర్తలను ఉద్దేశించి) కేవలం చొరబాటుదారులను రాష్ట్రం నుంచి తరిమి వేయడమే కాకుండా, బంగాల్ లోని అభివృద్ధిని పరుగులు పెట్టించే ఒక నిర్ణయాత్మక ప్రభుత్వాన్ని స్థాపించాల్సిన అవసరం ఉంది."

**- నితిన్ నబీన్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు**

మమతా ఓటు బ్యాంక్ రాజకీయం

'మమతా బెనర్జీ ఓటర్ల జాబితాలోని చొరబాటుదారులను కాపాడుకోవడం కోసం కోర్టులకు పరుగులు తీశారు. ఎందుకంటే వారే ఆమె పార్టీకి ఓటు బ్యాంక్ . కానీ రాష్ట్రంలో మహిళలు అవమానాలకు గురవుతుంటే మాత్రం, ఆమె కళ్లు మూసుకున్నారు' అని నితిన్ ఆరోపించారు. చొరబాటుదారులను ఉద్దేశించి మాట్లాడుతూ, 'బంగాల్ నుంచి మిమ్మల్ని తరిమేసే సమయం ఆసన్నమైంది' అని అన్నారు.

### ఏకంగా 63.66 లక్షల ఓటర్ల తొలగింపు

బంగాల్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈసీ శనివారం అధికారిక గణాంకాలు విడుదల చేసింది. గతేడాది నవంబర్‌లో ప్రారంభించిన ఎస్ ఐఆర్ ద్వారా 63.66 లక్షల ఓటర్ల పేర్లను (మొత్తం ఓటర్లలో 8.3 శాతం) తొలగించామని స్పష్టం చేసింది. దీనితో రాష్ట్ర ఓటర్ల సంఖ్య 7.66 కోట్ల నుంచి 7.04 కోట్లకు చేరింది. 2002 తరువాత జరిగి ఈ భారీ ప్రక్షాళనలో మరో 60.06 లక్షల మంది ఓటర్లను అండర్ అడ్జ్యుడికేషన్ విభాగంలో ఉంచారు. వీరి అర్హతపై మరికొన్ని వారాల్లో న్యాయ విచారణ జరగనుంది. ఇది నియోజకవర్గాల స్థాయి సమీకరణాలను మరింత మార్చే అవకాశం ఉంది. 2025 డిసెంబర్ 16న ప్రచురించిన ముసాయిదా జాబితాలో మరణం, వలసలు, నకిలీ నమోదులు, ఆచూకీ లేని కారణాలతో 58 లక్షల పేర్లను ఓటర్ జాబితా నుంచి తొలగించారు. కాగా తాజా విచారణ, అభ్యంతరాల స్వీకరణ తర్వాత ఫారమ్-7 ద్వారా మరో 5.46 లక్షల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తీసేశారు. అంటే మొత్తంగా 63.66 లక్షల పేర్లను అధికారికంగా తొలగించారు.



# ఖమేనీ మరణంతో విషాదంలో యూపీ, కర్ణాటకలోని ఊర్లు

## మొదటి పేజి తరువాయి

ఢిల్లీ : ఇజ్రాయెల్, అమెరికా సంయుక్తంగా జరిపిన దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించారు. ఈ క్రమంలో ఖమేనీతో సంబంధం ఉన్న భారత్‌లో ఉన్న కొన్ని గ్రామాలు తీవ్ర విషాదంలో మునిగిపోయాయి. ఖమేనీతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటున్నాయి. ఉత్తర్‌ప్రదేశ్ బారాబంకీ జిల్లాలోని బడోసరై ప్రాంతంలోని కింతూర్‌తో అయతుల్లా అలీ ఖమేనీ గురువు అయతుల్లా రుహోల్లా ముసావి ఖమేనీకి సంబంధాలు ఉన్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. అయతుల్లా రుహోల్లా ముసావి ఖమేనీ పూర్వీకులు సుమారు 150 ఏళ్ల క్రితం కింతూర్ నుంచి ఇరాన్‌కు వలస వెళ్లారని అన్నారు.

### 'రుహోల్లా తాత ఊరు కింతూరే'

ఇదే విషయంపై ఖమేనీ కుటుంబం నుంచి వచ్చిన వారసుడిగా చెప్పుకునే సయ్యద్ నిహాల్ అహ్మద్ కజ్మీ స్పందించారు. కింతూర్‌ను అయతుల్లా రుహోల్లా ఖమేనీ తాత సయ్యద్ అహ్మద్ ముసావి జన్మస్థలంగా పరిగణిస్తారని అన్నారు. ముసావి భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. 1834లో మతపరమైన ప్రయాణంలో ఇరాన్‌కు వెళ్లిపోయారని పేర్కొన్నారు. ఆ తర్వాత ముసావి ఇరాన్‌లోని ఖమేనీ నగరంలో స్థిరపడ్డారని, అక్కడే అతడి మనవడు రుహోల్లా ఖమేనీ జన్మించారని వెల్లడించారు. "1989లో అయతుల్లా రుహోల్లా ముసావి ఖమేనీ మరణం తర్వాత ఆయన వారసత్వాన్ని అయతుల్లా అలీ ఖమేనీ మందుకు తీసుకెళ్లారు. అయతుల్లా అలీ ఖమేనీ మరణం బాధాకరం. ఆయనపై చేసిన దాడి మానవత్వంపై జరిగిన దాడి. అయతుల్లా రుహోల్లా ముసావి ఖమేనీ శిష్యుడు మరణం ఇరాన్‌కు మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లింలకు తీరని లోటు" అని సయ్యద్ కజ్మీ పేర్కొన్నారు.

### 'హింస ఏ సమస్యకు పరిష్కారం కాదు'

ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణవార్త తెలిసి కింతూర్ గ్రామస్థులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఖమేనీ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థనలు చేశారు. సంతాప సమావేశాలు నిర్వహించారు. ఖమేనీని మానవాళికి మార్గదర్శకుడిగా చాలా మంది భావిస్తారని గ్రామస్థుడు ఒకరు తెలిపారు. హింస ఏ సమస్యకూ పరిష్కారం కాదని పేర్కొన్నాడు. అందరూ శాంతిగా ఉండాలని విజ్ఞప్తి చేశాడు.

### కర్ణాటకలోని గ్రామంలో ఖమేనీ పర్యటన

అలాగే కర్ణాటక చిక్కబల్లాపూర్ జిల్లాలోని అలిపురాలో ఖమేనీ మరణంతో విషాద వాతావరణం నెలకొంది. ఆ గ్రామస్థులు ఖమేనీ మృతికి సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని షియా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆ సమయంలో కన్నీళ్లు పెట్టుకున్నారు. అలాగే గ్రామంలో మూడు రోజులపాటు సంతాప దినాలు ప్రకటించి దుకాణాలు, వ్యాపార సంస్థలను స్వచ్ఛందంగా మూసేశారు. అన్ని రకాల వేడుకలు, బహిరంగ సభలు నిర్వహించకూడదని నిర్ణయం తీసుకున్నారు. అలిపురా జనాభా దాదాపు 30,000 కాగా, వీరిలో ఎక్కువ మంది షియా ముస్లింలే. 1986లో ఖమేనీ భారత్‌లో పర్యటించారు. ఆ సమయంలో గ్రామస్థుల ఆహ్వానం మేరకు అలిపురాను ఖమేనీ సందర్శించారు. అలా ఇరాన్‌తో అలిపురాకు బలమైన సంబంధాలు ఏర్పడ్డాయి. ఈ క్రమంలో ఖమేనీ గౌరవార్థం ఆయన పేరిట ఓ ఆస్పత్రిని నిర్మించారు. కాగా, అలిపురాలోని అనేక కుటుంబాలు ఇరాన్‌తో ప్రత్యక్ష సంబంధాలను కొనసాగిస్తున్నాయని గ్రామస్థులు తెలిపారు. కొంతమంది గ్రామస్థులు ఉన్నత విద్య, ఉపాధి కోసం ఇరాన్‌లోనే స్థిరపడ్డారని పేర్కొన్నారు.

### పంజాబ్‌లో నిరసనలు

అలాగే అయతుల్లా అలీ ఖమేనీ హత్యకు వ్యతిరేకంగా పంజాబ్‌లోని లూధియానాలో నిరసన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి షాహి ఇమామ్ మౌలానా మొహమ్మద్ ఉస్మాన్ రెహ్మానీ నాయకత్వం వహించారు. సుప్రీం లీడర్‌కు మృతికి సంఘీభావంగా వారం రోజుల సంతాప దినాలు పాటించాలని ఆయన భారత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే నిరసనకారులు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు దిష్టిబొమ్మను దహనం చేశారు. మరోవైపు, ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ హత్యను ప్రపంచంలోని అన్ని దేశాలు ముక్తకంఠంతో ఖండించాలని భారత్‌లోని ఇరాన్ ఎంబసీ కోరింది. తమ నేత ఖమేనీ మరణంపై తీవ్ర విచారం వ్యక్తం చేసింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది.

# రాజకీయాల్లో భాష మారాలి.. వెంకయ్య నాయుడు కీలక వ్యాఖ్యలు

## మొదటి పేజి తరువాయి

ఇవాళ(ఆదివారం) ఖమ్మం జిల్లాలో వెంకయ్య నాయుడు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. వాజ్‌పేయి నాయకత్వంలో అఖిల భారత జనతా పార్టీకి అధ్యక్షుడిగా పని చేసే మహాభాగ్యం తనకు దక్కిందని చెప్పుకొచ్చారు. ప్రజా హృదయ సామ్రాట్‌గా అటల్‌జీని పిలుచుకుంటారని వివరించారు.

### వాజ్‌పేయి జీవితాన్ని అధ్యయనం చేయాలి..

వాజ్‌పేయి ఎందరో నాయకులను తయారు చేశారని వెంకయ్య నాయుడు వ్యాఖ్యానించారు. నేటి యువత ఆయన జీవితాన్ని అధ్యయనం చేయాలని సూచించారు. యువత వాజ్‌పేయి లాంటి నాయకులుగా ఎదగాలని దిశానిర్దేశం చేశారు. వ్యక్తిగత విమర్శలు చేయడం, అభ్యంతరకరంగా మాట్లాడటం నేడు గొప్పతనంగా భావిస్తున్నారని.. అలా మాట్లాడటం గొప్పతనం కాదనే విషయాన్ని యువత తెలుసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. తాను పదవి విరమణ చేశానే కానీ పెదవి విరమణ చేయలేదని ఒక మిత్రుడికి చెప్పానని తెలిపారు. పత్రికల్లో, టీవీల్లో తాను పెద్దగా కనిపించడం లేదని ఆ మిత్రుడు అమెరికాలో అడిగారని ప్రస్తావించారు. పత్రికల్లో, టీవీల్లో అనుచితంగా మాట్లాడే వాళ్లని చూపిస్తున్నారని.. వ్యక్తిగత విమర్శలు చేసే వాళ్లని చూపిస్తున్నారని.. ఆ విధంగా మాట్లాడటం తనకు రాదని.. అలాంటి విమర్శలు తనకు చేతకాదని ఆ మిత్రుడికి చెప్పానని గుర్తుచేశారు. వాజ్‌పేయి వంటి మహానేత జీవితాలు ఆదర్శంగా తీసుకొని నేటి యువత ఆదర్శవంతమైన రాజకీయ నాయకులుగా ఎదగాలని దిశానిర్దేశం చేశారు.

### యువత రాజకీయాల్లోకి రాలేకపోతున్నారు..

నేటి రాజకీయ నాయకుల ప్రవర్తన, వాళ్ల మాటలు చూసి యువత రాజకీయాల్లోకి రావాలంటేనే ఆలోచిస్తున్నారని, ఉత్సాహంగా ముందుకు రాలేకపోతున్నారని వెంకయ్య నాయుడు వ్యాఖ్యానించారు. విలువలతో కూడిన రాజకీయం ప్రమాణాలు సిద్ధాంతాలతో కూడిన రాజకీయం మళ్లీ రావాలని ఆకాంక్షించారు. నేడు సిద్ధాంతాలు లేవని.. అంతా రాద్ధాంతమేనని తెలిపారు. పదవుల కోసం పార్టీలు మారే రాజకీయాలు మంచిది కాదని హితవు పలికారు. పదవుల కోసం ఏ ఎండకు ఆ గొడుగు పట్టినట్లుగా నేతలు పార్టీలు మారుతున్నారని విమర్శించారు. ఇది సరైన పద్ధతి కాదని సూచించారు. ఒకప్పుడు కశ్మీర్‌కి వెళ్లాలంటే అక్కడి ప్రభుత్వం అనుమతి తీసుకుని వెళ్లాలని, శ్యాం ప్రసాద్ ముఖర్జీ అందుకు ఒప్పుకోలేదని ప్రస్తావించారు. తన దేశంలోకి వెళ్లటానికి తనకు అనుమతి ఎందుకంటూ ఆయన కశ్మీర్‌లో ప్రవేశించారని గుర్తుచేశారు. అక్కడ శ్యాంప్రసాద్ ముఖర్జీని అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. అలాంటి రాజకీయ నేతలు మనందరికీ ఆదర్శం కావాలని సూచించారు. ఈ దేశం కోసం ప్రాణాలు ఫణంగా పెట్టి పోరాడిన ఎందరో మహనీయులు యువతకు ఆదర్శం కావాలని వెంకయ్య నాయుడు దిశానిర్దేశం చేశారు.



# భవిష్యత్తుకై ఎందుకు చింత... నారాయణ ఉందిగా మీ చెంత...!

చదువులోనే కాదు...సృజనత్మకత లో కూడా నారాయణ హవా..!

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు..

ముఖ్య అతిధిగా డిప్యూటీ జనరల్ మేనేజర్ రిజ్వానాఇమ్రాన్






**విజేత హన్మకొండ బ్యూరో ఛీఫ్ :** హన్మకొండ జిల్లాలో నారాయణ (కార్పొరేట్ ) స్కూల్ లొ ఘనంగా ఘనంగా జాతీయ సైన్స్ కార్యక్రమం జరిపినట్లు ప్రిన్సిపల్ వి అలేఖ్య ప్రకటన లొ తెలిపారు, ముఖ్య అతిధిగా హాజరైన డిప్యూటీ జనరల్ మేనేజర్ రిజ్వానాఇమ్రాన్ మాట్లాడుతూ...దీని ప్రాముఖ్యత విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎంతో ఉపయోగకరమైన కార్యక్రమం అంతేకాకుండా ఇది కేవలం ప్రదర్శన మాత్రమే కాకుండా, విద్యార్థుల ప్రతిభను బయటకు తీసుకువచ్చే ఒక మంచి వేదిక అని,ప్రాక్టికల్ జ్ఞానం పెరుగుతుంది,పాఠ్యపుస్తకాలలో నేర్చుకున్న విషయాలను ప్రాజెక్టులు, మోడల్స్ ద్వారా ప్రాక్టికల్‌గా చూపించే అవకాశం లభిస్తుందన్నారు నైపుణ్యం, సృజనత్మాకత, నూతన ఆవిష్కరణకు, విజ్ఞానిక, వైజ్ఞానిక,ప్రదర్శనలు ఇలా ఎన్నో రకాల నైపుణ్యాల వల్ల విద్యర్థులలో చాలా వరకు జీవితంలో సెల్ఫ్ కాన్ఫిడెంట్ పొడుతారన్నారు, అనంతరం ప్రిన్సిపల్ వి అలేఖ్య మాట్లాడుతా.. విద్యార్థులలొ ఆత్మవిశ్వాసం పెరుగుతుంది అంతేకాకుండ విద్యార్థులు తమ ప్రాజెక్టులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ముందు వివరించేటప్పుడు వారి ధైర్యం నమ్మకం పెరుగుతుందన్నారు అనంతరం అకాడమిక్ డిన్ మాట్లాడుతూ...సృజనాత్మకత అభివృద్ధి కొత్త ఆలోచనలు, కొత్త నమూనాలు రూపొందించడానికి విద్యార్థులు ప్రేరణ పొందుతారాని అదేవిదంగా కమ్యూనికేషన్ నైపుణ్యాలు మెరుగుపడతాయని తమ ఆలోచనలను స్పష్టంగా చెప్పడం నేర్చుకుంటరన్నారు, జట్టు భావన పెంపొందుతుంది గుంపుగా పని చేయడం ద్వారా సహకారం, బాధ్యత, నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయాన్నారు పరిశోధనా దృష్టి పెరుగుతుంది సమాచారం సేకరించడం, విశ్లేషించడం, సమర్పించడం వంటి నైపుణ్యాలు పెరుగుతాయని తెలిపారు, ఈ కార్యక్రమంలొ ప్రిన్సిపల్ వి అలేఖ్య,అకాడమిక్ డిన్ రాజశేఖర్,కో ఆర్డినేటర్స్ సాయి కృష్ణ, శ్యామల, శిరీష, సాఫ్ట్ స్కిల్ సిగ్మెంట్ లాక్పతి, వైస్ ప్రిన్సిపల్స్ అనూష,కరుణ శ్రీ ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు ఉన్నారు

# సంపాదన పదవులు శాశ్వతం కాదు: చేసిన పని సేవా శాశ్వతంగా నిలుస్తుంది

మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



**విజేత, సిద్దిపేట ప్రతినిధి :** హరీష్ రావు మాట్లాడుతూ అల్లీపూర్ అభివృద్ధి కై అనసూయమ్మ పాటుపడింది గ్రామ అభివృద్ధి కొరకై నిత్యం నన్ను కలిసే వారు. ఆమె జ్ఞాపకార్థం గ్రామానికి వైకుంఠ రథం, ఫ్రీజర్ ఇవ్వడం చాలా మంచి కార్యక్రమం ఆమె సేవలు ఎల్లప్పుడూ అల్లీపూర్ ప్రజల్లో ఉంటాయి. గ్రామాన్ని అన్నింటిలో ఆదర్శం గా నిలిపాం కస్తూర్బా పాఠశాల ఏర్పాటు చేసి ఇంటర్మీడియట్ కు అప్‌గ్రేడ్ చేసుకున్నాం గ్రామం లో అన్ని కమ్యూనిటి హాల్స్ నిర్మించుకున్నాం. అల్లీపూర్ గ్రామం లో మాజీ సర్పంచ్ అనసూయమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమం లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు. చిన్నకోడూరు మండలం అల్లీపూర్ గ్రామ మాజీ సర్పంచ్ బోడిగే అనసూయమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమం లో పాల్గొని ఆమె జ్ఞాపకార్థం వారి



కుమారులు గ్రామానికి వైకుంఠ రథం, శవ పెటిక ను మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. అనసూయమ్మ మన మధ్యలో లేక పోవచ్చు కానీ ఆమె చేసిన మంచి పనులు..సేవలు ఉన్నాయని, ఆమె జ్ఞాపకార్తం వారి కుమారులు వైకుంఠ రథం, ఫ్రీజర్ ను అందించడం చాలా మంచి కార్యక్రమం. అనసూయమ్మ హయాంలో గ్రామం మంచి అభివృద్ధి జరిగిందని, ఆమె నన్ను కలసి రోడ్లు, కమ్యూనిటీ హాల్స్, ఇతర పనులు విషయం నిత్యం నా వెంట పడి పనులు చేపించుకొనే వారని, ఎల్లప్పుడూ గ్రామ అభివృద్ధి కే పాటు పడేదని ఆమె సేవలను కొనియాడారు. డబ్బులు, సంపాదన పదవులు శాశ్వతం కాదు చేసే పనులు ఎల్లప్పుడూ ఉంటాయని చెప్పారు. అల్లీపూర్ గ్రామాన్ని అభివృద్ధి ఆదర్శం గా నిలిపామని గుర్తు చేశారు కస్తూర్బ పాఠశాల ను ఏర్పాటు చేసి ఇంటర్మీడియట్ వరకు చేసానని గుర్తు చేశారు.గ్రామం అన్ని కమ్యూనిటి హాల్స్ నిర్మాణం చేసుకున్నామని రోడ్లు కూడా దాదాపు గా పూర్తి చేసుకున్నామని చెప్పారు.. ఇంకా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని. ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించిన అనసూయమ్మ కుటుంబానికి అభినందనలు తెలిపారు. మిగతా గ్రామాలు కూడా ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కి వైకుంఠ రథం ఫ్రీజర్ శవ పెటికను అందజేశారు.

# పదవ తరగతి విద్యార్థులకు విజయీభవ ప్రేరణ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



**విజేత, సిద్దిపేట ప్రతినిధి :** హరీష్ రావు మాట్లాడుతూ పది విద్యార్థుల కు విజయీభవ మీ స్థితిని గతిని మార్చేదే పదో తరగతి. పదో తరగతి మంచి మార్కులతో పాసైతేనే మీ రాత మారుతుంది మంచి మార్కులు సాధిస్తే ఐ ప్యాడ్ గిఫ్ట్ గా ఇస్తా. మీ మైండ్ లో మ్యాటర్ ఉంటే చాలదు మీ హ్యాండ్ లో పవర్ ఉండాలి మీకు అన్ని సబ్జెక్టులపై పట్టు ఉంటే సరిపోదు దానిని పేపర్ మీద బాగా రాస్తేనే మంచి మార్కులు చేతి రాత బాగుండాలి.మీ తల రాత బాగుంటుంది మీ చేతుల్లోనే మీ భవిష్యత్తు ఉంటుంది రాష్ట్రమంతా వస్తున్న బాసర ట్రిపుల్ ఐటీ సీట్లు ఒక ఎత్తు మన సిద్దిపేట స్టూడెంట్స్ కు వస్తున్న సీట్లు ఒకెత్తు. సిద్దిపేట అన్నింట్లో ఆదర్శంగా ఉంది.. పది ఫలితాల్లో ఫస్ట్ రావాలన్నదే నా తపన ఈ ఏడాది పది ఫలితాలలో సిద్దిపేటకి మొదటి స్థానం తెచ్చి తల్లిదండ్రులకు పేరు తేవాలి. చదువుతో పాటు వ్రాయడం కూడా చాలా ముఖ్యం ఏకాగ్రతతో చదివితే లక్ష్యాన్ని సాధిస్తాం. పదవ తరగతి అనేది జీవితంలో ఒక్క మెట్టు నియోజక వర్గం నుండి 2875మంది విద్యార్థులు పది పరీక్షలు రాయబోతున్నారు. నేను నా స్వంత ఖర్చు లతో ప్రత్యేక తరగతులకు స్నాక్స్ ఏర్పాటు చేపించిన. మీ అమ్మ నాన్న లకు టివి లు బంద్ చేయించాలి మంచిగా చదవించాలని ఫోన్ లు చేశాను. ఇంట్లో ఉండి చదువు కొదానికి డిజిటల్ కంటెంట్ బుక్స్ ఇచ్చాను పేద పిల్లలు మాత్రమే ప్రభుత్వ పాఠశాలలో చదువుతారు, కానీ వారే మెరికలాంటి విద్యార్థులు. ఆత్మవిశ్వాసం తో చదివితే అనుకున్న లక్ష్యాన్ని చేరుతారు బాగా చదివి ఆల్ ఇండియా సర్వీస్ లో స్థానం సాధించాలి. విద్యార్థులు కష్టపడి కాదు ఇష్టపడి చదవాలి సిద్దిపేట నియోజక వర్గంలో ప్రభుత్వ పాఠశాలలో చదివి టాప్ ర్యాంక్ సాధించిన 30 మంది విద్యార్థులకు ఐ ప్యాడ్ గిఫ్ట్ గా ఇస్తాను.




# శాస్త్ర ప్రచారం అష్ట గ్రహాలు

తెలంగాణ చేనేత ఐక్యవేదిక స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు



**విజేత, హైదరాబాద్ ప్రతినిధి :** తెలంగాణ చేనేత ఐక్యవేదిక స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు తెలుపుతూ మన సౌరకుటుంబంలో గ్రహాలూ ఎన్ని, ఇప్పుడు అవి ఎనిమిది అని అందరికీ తెలిసిందే! ఒకప్పుడు ప్లూటో కూడా ఉండేది. మొత్తం తొమ్మిది. కానీ ఇప్పుడు ప్లుటోని గ్రహంగా లెక్కించటం లేదు. 2006 లో జాకోస్లోవేకియాలోని ప్రాగ్ నగరం లో సమావేశమయిన అంతర్జాతీయ ఖగోళశాస్త్ర సంఘం ఇంటర్నేషనల్ ఆస్ట్రనామికల్ యూనియన్-ఐఎయు, చేసిన నిర్ణయాన్ని బట్టి ఇకపై మనం సూర్య కుటుంబాన్ని అష్ట గ్రహ కూటమిగా పిలవాల్సి ఉంటుంది..అవి: బుదుడు, శుక్రుడు, భూమి, అంగారకుడు కుజుడు, బృహస్పతి గురుడు, శని, యురేనస్, నెప్ట్యూన్. సరికొత్త ఖగోళ పరిశోధనలు చెప్పిన వివరాల ప్రకారం మన సూర్య కుటుంబం నుండి ఒక గ్రహాన్ని తీసివేసి లెక్కేసుకోవాలి. అలా కాదు గ్రహాలను తగ్గించడానికి వీల్లేదు అనుకుంటే మరో మూడు గోళాలను కూడుకుని 12 గ్రహాలుగా పిలవాల్సి వచ్చేది. ప్రాగ్ సమావేశంలో శాస్త్రవేత్తలు తీసివేత లెక్క చెప్పారు కాబట్టి ఫరవాలేదు గాని కూడికలయ్యుంటే మాత్రం లెక్క ఇంతటితో ఆగకపోయి ఉండేను. రానున్న రెండేళ్ళలో మరో పన్నెండు గోళాలు వచ్చి చేరి సూర్యుని చుట్టూ మొత్తం 24 గ్రహాలు ఉన్నాయి అని చదువుకోవలసి వచ్చేది.. తెలంగాణ చేనేత ఐక్యవేదిక స్టేట్ సెక్రటరీ డాక్టర్ వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.. అసలు సమస్యంతా 'ప్లూటో'తో వచ్చింది. 1930లో ప్లూటో గ్రహాన్ని కనుగొనక ముందు అంతర్జాతీయ ఖగోళ సంఘం సూర్య కుటుంబంలో ఎనిమిది గ్రహాలు మాత్రమే ఉన్నాయని గుర్తించింది. ప్లూటో వచ్చి చేరడంతో మొత్తం తొమ్మిది గ్రహాలైనాయి. అంతకు ముందు 1801వ సంవత్సరంలో ఖగోళ శాస్త్రవేత్తలు అంగారక, గురు గ్రహాల మధ్య 'సెరెస్' అనే మరో గ్రహాన్ని కనిపెట్టారు. అయితే తరువాతి కాలంలో ఇది గ్రహం. ప్లానెట్, కాదని గ్రహశకలం ఆస్టరాయిడ్, మాత్రమేనని తెలుసుకున్నారు. అంగారక, గురు గ్రహాల మధ్య అనేక వేల సంఖ్యలో ఆస్టరాయిడ్లు ఉన్నాయి. అందుకే ఈ ప్రాంతాన్ని 'ఆస్టరాయిడ్ బెల్ట్' అంటారు. ఆస్టరాయిడ్లలో చిన్నవి పెద్దవి లక్షల సంఖ్యలో ఉన్నాయి. ఇవన్నీ గ్రహాల మాదిరిగానే సూర్యుని చూట్టూ పరిభ్రమిస్తున్నాయి. వాటిలో గ్రహం ఏదో, కానిదేదో తెలుసుకోవడం ఎలా? అసలింతకీ గ్రహం అని దేన్ని అనాలి, గ్రహ శకలం అని దేన్ని అనాలి? ఈ సందేహాలన్నీ శాస్త్రవేత్తలకు వచ్చాయి. ఖగోళంలో 700 కిలోమీటర్ల వ్యాసం కలిగిన పదార్థపు ముద్దలన్నీ తమలోని గురుత్వాకర్షణ శక్తివల్ల గుండ్రంగా మారుతాయి.. అంతకన్నా తక్కువ వ్యాసం గలవి గుండ్రంగా మారవు. కనుక అవి సాధారణంగా బంగాళ దుంప ఆకారంలో ఉంటాయి. అంగారకుని చుట్టూ ఇతర గ్రహాల చుట్టూ తిరిగే చిన్న చిన్న ఉపగ్రహాలు పరిమాణంలో తక్కువగా ఉన్నందున బంగాళదుంప ఆకారంలో ఉంటాయి. కాని మన భూమి చుట్టూ తిరిగే చంద్రుడి వ్యాసం 700 కిలోమీటర్ల కన్నా ఎక్కువ ఉంటుంది కనుక అది గుండ్రంగా ఉంటుంది. అందువల్ల ఒక నిర్దిష్ట పరిమాణం కన్నా పెద్దదిగా ఉండి, సూర్యుని చుట్టూ తిరిగే గోళాలను గ్రహాలూ అనీ, మిగిలిన వాటిని గ్రహశకలాలు అనీ అన్నారు.. తెలంగాణ చేనేతైక వేదిక స్టేట్ సెక్రటరీ డాక్టర్ వడ్డేపల్లి హనుమంతు తెలిపారు. ఈ లెక్కన చూస్తే సెరెస్ గ్రహం కాదని ఒక పెద్ద గ్రహ శకలం మాత్రమేనని తేల్చి దాన్ని సూర్య కుటుంబంలోని గ్రహాల జాబితా నుండి తొలగించారు. ఇక 1930లో ప్లూటోను కనుగొనడం జరిగింది. దాన్ని నేరుగా గమనించలేదు. నెప్ట్యూన్ గ్రహానికి దగ్గర్లోనుండి టెలిస్కోపులకు అందుతున్న సంకేతాలను బట్టి అక్కడ ఒక గ్రహం ఉండాలని కనిపెట్టారు. దాని పరిమాణం, కక్ష్య మొదలైన వాటిని కూడా లెక్కకట్టారు. ఆ విధంగా లెక్కల ద్వారా కనుగొనబడిన గ్రహానికి ప్లూటో అని పేరు పెట్టారు. తరువాత ఖగోళ పరిశోధనల్లో ప్లూటో దూరదర్శిని కంటికి కనిపించింది. అయితే దీని పరిమాణం చాలా చిన్నది. మన చంద్రుని కన్నా చాలా చిన్నది. దాని వ్యాసం 2,300 కిలోమీటర్లు మాత్రమే. చంద్రుని వ్యాసం 3,476 కిలో మీటర్లు. ప్లూటో చంద్రుని కన్నా చిన్నదిగా ఉన్నప్పటికీ చంద్రుని మాదిరిగా మరో గ్రహం చుట్టూ తిరగడం లేదు కాబట్టీ, భూమి మాదిరిగా సూర్యుని చుట్టూ తిరుగుతోంది కాబట్టీ దాన్ని గ్రహంగా పరిగణించారు. అయితే ప్లూటోను కనుగొన్న కొద్దికాలం తరువాతే నెప్ట్యూన్కు ఆవల సూర్య కుటుంబంలో ప్లూటోతో బాటు మరిన్ని గోళాలున్నాయని వాటిలో ప్లూటో పరిమాణంతో సమానమైనవీ, ఇంకా పెద్దవీ, చిన్నవీ చాలా ఉన్నాయని శాస్త్ర వేత్తలు కనుగొన్నారు.100 కిలోమీటర్ల కన్నా ఎక్కువ వ్యాసం గల గోళాలు ఇక్కడ ఒక లక్షకు పైనే ఉన్నాయని అంచనా. ఇంకా చిన్న చిన్న గోళాలు లక్షల సంఖ్యలో ఉన్నాయి. సూర్యునికి చాలా దూరంలో ఉన్నాయి గనుక ఈ గోళాలన్నీ మంచుతో గడ్డకట్టుకుని ఉంటాయి. నెప్ట్యూన్కు బయట ఇటువంటి గోళాల సముదాయం ఉన్న ప్రాంతాన్ని 'క్యూపెర్ బెల్ట్' అని అంటున్నారు. అంగారకుడు-గురుగ్రహాల మధ్య 'ఆస్టరాయిడ్ బెల్ట్' మాదిరిగానే నెప్ట్యూన్ వెలుపల ఈ 'క్యూపెర్ బెల్ట్' ఉన్నది. ప్లూటో ఈ క్యూపెర్ బెల్ట్ ఒక పెద్ద గోళమేనని అటువంటి సైజు గోళాలు అక్కడ ఇంకా చాలా వున్నాయని తరువాత కనుగొన్నారు. అంతే కాదు కొన్ని లక్షణాల దృష్ట్యా చూసినప్పుడు కూడా ఇతర ఎనిమిది గ్రహాలకూ ప్లూటోకూ మధ్య చాలా తేడాలున్నాయి. ప్లూటో వంటివే చాలా గ్రహాలు తరువాత కనుగొనబడ్డాయి. వాటిలో ఇటీవల కనుగొన బడిన 'దశమ గ్రహం' గీనా, ఒకటి. అందువల్ల ప్లూటో గ్రహం కాదనీ, ప్లూటో మాదిరి ఇతర గోళాలు కూడా గ్రహాలు అంతకన్నా కావని శాస్త్రవేత్తలు చెబుతూ వచ్చారు. అందువల్ల ప్లూటోను గ్రహాల జాబితాలోంచి తీసేసి ఎనిమిది గ్రహాలుగా ప్రకటించాలని కొందరు నిపుణులు డిమాండ్ చేశారు. అయితే ప్లూటో గ్రహం కాదన్న మాట వాస్తవమేగాని దాన్ని గ్రహాల జాబితా లోంచి తొలగించడం సాధ్యం కాదని, ఎందుకంటే ఇప్పటికే ప్రజల్లోనూ, విద్యార్థుల్లోనూ, చారిత్రకంగా పుస్తకాల్లోనూ నవగ్రహాలు అనేది అలవాటైపోయిందని వారు చెప్పారు. చివరికి ఈ చర్చను ముగించడం కోసం కాలిఫోర్నియా విశ్వవిద్యాలయానికి చెందిన గిబోర్ బస్రి అనే శాస్త్రవేత్త అంతర్జాతీయ ఖగోళశాస్త్ర సంఘంలో ఒక ప్రతిపాదన ప్రవేశపెట్టాడు. దాని ప్రకారం "800 కిలోమీటర్ల కన్నా ఎక్కువ వ్యాసం కలిగి, భూమి ఘనపరిమాణంలో సుమారు 12,000వ వంతు కలిగి ఉండి, గుండ్రంగా ఉండి, సూర్యుని చుట్టూ తిరిగే గోళమే గ్రహం. గుండ్రంగా ఉండడం అనేది కీలకమని, గుండ్రంగా ఉండడమంటే అంతటి గురుత్వాకర్షణ శక్తి కలిగి ఉన్నట్లని నిపుణుల చెబుతున్నారు. బస్రి నిర్వచనం ప్రకారం అయితే ప్లూటో గ్రహం కిందకే వస్తుంది. కాని చంద్రుడు మాత్రం గ్రహం కిందకు రాడు. ఎందుకంటే చంద్రుడు భూమి చుట్టూ తిరుగుతాడు గనుక. అయితే ఈ నిర్వచనం ప్రకారం ఏనాడో 1801లో శాస్త్రవేత్తలు కనుగొని, గ్రహంగా పరిగణంచి, తరువాత మళ్లీ గ్రహం కాదని తేల్చేసిన 'సెరెస్' కూడా 'గ్రహం' కిందకు వచ్చేస్తుంది. అంతే కాకుండా క్యూపెర్ బెల్ట్ ఇటీవల కనుగొన్న చరన్, గ్జీనా 2003 యుబి 313,లు కూడా గ్రహాల కోవలోకి వచ్చేస్తాయి. '2003 యుబి 313' గ్రహానికి టివి సీరియల్లో యోధురాలైన గ్జీనా పేరు పెట్టారు. ఈ మూడు కొత్త గ్రహాలను కలుపుకుంటే మనం సూర్య కుటుంబంలో గ్రహాల వరుసను ఇలా చదువుకోవలసి వచ్చేది: బుదుడు, శుక్రుడు, భూమి, అంగారకుడు కుజుడు, సెరెస్, బృహస్పతి గురుడు, శని, నెప్ట్యూన్, ప్లూటో, చరన్, గ్జీనా. బాగుంది కదూ వరస! అయితే ఈ ప్రతి పాదన చేసిన శాస్త్ర వేత్తలు సూర్య కుటుంబాన్ని రెండు ఉప కుటుంబాలుగా విభజించారు. బుధ గ్రహం నుండి వరుసగా నెప్ట్యూన్ వరకు తొమ్మిదింటిని గ్రహాలు గానూ, ప్లూటో దాని తరువాత ఉన్న మరో రెండు గ్రహాలను కలుపుకుని మొత్తం మూడింటిని 'ప్లూటాన్లు' అనీ పిలిచారు. ప్లూటాన్లన్నీ 'క్యూపెర్ బెల్ట్'లో ఉంటాయి.. తెలంగాణ చేనేత వేదిక స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు తెలిపారు. వీటికి ఇతర గ్రహాలతో పోలిస్తే కొన్ని ప్రత్యేక లక్షణాలుంటాయి: అంతర్జాతీయ ఖగోళశాస్త్ర సంఘం ఈ నిర్వచనాన్ని ఆమోదించి ఉంటే గ్రహాల సంఖ్య ఇంతటితో ఆగిపోయేది కాదు. త్వరలోనే మరో 12 గ్రహాలు దీనికి చేరి గ్రహాల జాబితా మొత్తం 24గా తేలేది. అప్పుడు నవగ్రహాలను 24 గ్రహాలను గుర్తుపెట్టుకో వలసి వచ్చేది. ప్రేగ్ సమావేశంలో శాస్త్రవేత్తలు ఒక అంతరిక్ష వస్తువుకి గ్రహంఅనే హోదా ఇవ్వాలంటే అది తప్పనిసరిగా సూర్యుని చుట్టూ ప్రదక్షిణ చేయాలి, దాదాపు గుండ్రంగా గోళాకారంగా, ఉండాలి ఇంకా దాని కక్ష్య చుట్టూ ఉన్న, ప్రాంతాన్ని శుభ్రం చేయాలి. అంటే తన గురుత్వాకర్షణ శక్తితో తన చుట్టూ వున్నా చిన్న చిన్న గ్రహశకలాల్ని తనలో కలిపేసుకునెంత శక్తివంతమయినది అయి ఉండాలి అని నిర్ణయించారు. సరిగ్గా ఈ మూడో లక్షణమే ప్లుటోకి లోపించింది. అది నెప్ట్యూన్ గ్రహం ఆవల వున్న చాలా గోళాల్లో అది ఒకటి మాత్రమే అయింది. సౌరకుటుంబంలో ఎనిమిది మాత్రమే గ్రహాలుగా మిగిలాయి..తెలంగాణ చేనేత ఐక్యవేదిక స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.

# మావోయిజం పిడివాదం కాదు : విభిన్న పరిష్కార మార్గాలు



మావోయిజం అనేది కేవలం అడవుల్లో పట్టుబడుతున్న తుపాకీ సమస్య మాత్రమేనా? లేక అది భారత రాజ్యాంగం అందించే పౌరహక్కులు, ప్రాతినిధ్యం, అభివృద్ధి వంటి విస్తృత పరిధిలో వెతుక్కోవాల్సిన సిద్ధాంత పరిణామ సమస్యా? ఈ ప్రశ్నకు సమాధానమే ఈ విశ్లేషణ యొక్క మూలస్తంభం. భారత ప్రభుత్వం 2026 మార్చి నాటికి మావోయిస్ట్ ఉద్యమాన్ని పూర్తిగా రూపుమాపాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న వేళ , ఈ ప్రశ్న మరింత సముచితంగా మారింది. గణాంకాలు ఒక్కటే చూస్తే, కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సాధించిన విజయం ఆకట్టుకునేలా ఉంది. 2010లో 223 జిల్లాల్లో విస్తరించి ఉన్న ఈ ఉద్యమ ప్రభావం నేడు కేవలం 6 జిల్లాలకు పరిమితమైంది . 2014 నుంచి 2024 మధ్య హింసాత్మక ఘటనల్లో 53 శాతం తగ్గుదల, భద్రతా బలగాల ప్రాణనష్టంలో 73 శాతం క్షీణత నమోదైంది . ఈ విజయం, సమగ్రమైన వ్యూహం ఫలితమేనని, ఇది కేవలం సాయుధ చర్య ద్వారా మాత్రమే కాక, సమాంతరంగా చేపట్టిన అభివృద్ధి, పాలనా సంస్కరణల వల్లనే సాధ్యమైందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు . మరి ఈ సందర్భంలో ఒక సిద్ధాంతంగా మావోయిజం యొక్క భవిష్యత్తు ఏమిటి? ప్రస్తుతం గమనిస్తున్న పతనం కేవలం సాయుధ పోరాట యంత్రాంగం కూలిపోవడమేనా, లేక దాని వెనుక ఉన్న ఆలోచనా ప్రపంచం కూడా మార్పు చెందుతోందా? ఇక్కడే మనం ఆంధ్రప్రదేశ్ మోడల్ నుంచి పాఠాలు నేర్చుకోవాలి. ఒకప్పుడు మావోయిస్ట్ కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్న ఈ రాష్ట్రం, "గ్రేహౌండ్స్" వంటి ప్రత్యేక బలగాలతో పాటు, మారుమూల ప్రాంతాల అభివృద్ధి, మొబైల్ మెడికల్ క్యాంపులు, లొంగిపోయిన వారి పునరావాసం వంటి సంక్షేమ కార్యక్రమాలను సమన్వయం చేస్తూ ఒక సమగ్ర వ్యూహాన్ని రూపొందించింది . ఈ వ్యూహం, ప్రజల హృదయాలు మెచ్చుకోవడం వల్లనే తుపాకీలు నిలిచిపోతాయనే వాస్తవాన్ని నిరూపించింది. నేటికీ కొనసాగుతున్న ఈ విధానమే, హిడ్మా వంటి టాప్ మావోయిస్టు నేతలు ఎన్కౌంటర్లో మట్టుబడినా, సామాన్య కేడర్ లొంగిపోయి రావడానికి కారణమవుతోంది . కానీ, భారత రాజ్యాంగం అందించే ప్రత్యామ్నాయ మార్గం ఏమిటి? డా. బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ సభలో స్పష్టం చేసినట్లుగా, రాజ్యాంగం అనేది ఒక నిర్దిష్ట వర్గాన్ని అధికారంలో నిలబెట్టే యంత్రాంగం కాదు. అది సామాజిక, ఆర్థిక నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛను ప్రజలకు కల్పించే యంత్రాంగం . అంబేద్కర్ ప్రతిపాదించిన భూ జాతీయీకరణ వంటి సామ్యవాద లక్ష్యాలు రాజ్యాంగంలో చోటు చేసుకోకపోయినా, "సామ్యవాదం" అనే పదాన్ని 1976లో ప్రవేశపెట్టినప్పుడు, దానిని పశ్చిమ దేశాల కోణంలో కాక, భారతీయ సందర్భంలో సమానత్వం, న్యాయం అనే విలువలతో ముడిపెట్టి అర్థం చేసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది . కేవలం రాజ్యాంగంలో పదాలు చేర్చడం వల్ల సామాజిక న్యాయం సాధించలేమనేది వాస్తవం. ఇటీవలి పరిశోధనల ప్రకారం, పంచాయతీల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించినా, నిర్ణయం తీసుకోవడంలో వారి భాగస్వామ్యం ఇంకా చాలా వెనుకబడి ఉంది . అంటే ప్రాతినిధ్యం మాత్రమే సరిపోదు; నిజమైన అధికార భాగస్వామ్యం కోసం మరింత లోతైన పోరాటం అవసరం. ఇక్కడే మావోయిజం ప్రతిపాదించే తీవ్ర మార్గానికి, రాజ్యాంగ బద్ధ ప్రజాస్వామ్యం మధ్య ఉన్న ప్రాథమిక వైరుధ్యం స్పష్టమవుతుంది. అధికారాన్ని చేజిక్కించుకోవడానికి సాయుధ పోరాటమే ఏకైక మార్గమనే మావోయిస్టు వాదన, "ఒక వ్యక్తి - ఒక ఓటు - ఒక విలువ" అనే ప్రజాస్వామ్య సూత్రానికి వ్యతిరేకం. ఎన్నికల ప్రక్రియలో ఓటమి అంటే మరణం కాదని, మళ్ళీ పోటీ చేసి గెలవొచ్చనే స్పృహ కలిగించే సమాజంలో, తుపాకీ బలం మీద ఆధారపడటం మధ్యయుగ ఆలోచనా విధానమే అవుతుంది. ఉదాహరణకు, 2026 తర్వాత నియోజకవర్గాల పునర్విభజన తప్పనిసరి అవుతుంది. ప్రస్తుతం ఉత్తరాది రాష్ట్రాల్లో ఒక ఎంపీకి 25 లక్షల మంది ఓటర్లు ఉంటే, దక్షిణాదిలో 18 లక్షల మంది మాత్రమే ఉన్నారు . ఈ అసమానతను ప్రజాస్వామ్యబద్ధంగా, చర్చల ద్వారా పరిష్కరించుకోవడమే రాజ్యాంగ మార్గం. ఇలాంటి సంక్లిష్ట సమస్యలకు తుపాకీ సమాధానం కాదు. భూమి, వనరుల సమస్యను పరిష్కరించడంలో కూడా ప్రభుత్వం కొత్త దారులు వెతుకుతోంది. డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్స్ మోడర్నైజేషన్ ప్రోగ్రామ్ (డీ.ఐ.ఎల్.ఆర్.ఎం.పీ.) ద్వారా 97 శాతానికి పైగా గ్రామాల్లో భూ రికార్డులు కంప్యూటరీకరించబడ్డాయి . 36 కోట్లకు పైగా భూములకు "భూ ఆధార్" (యూ.ఎల్.పీ.ఐ.ఎన్.) జారీ చేయడం వల్ల అక్రమ లావాదేవీలు, భూ తగాదాలను అరికట్టే ప్రయత్నం జరుగుతోంది . భూమి కోసం పోరాటం చేస్తున్నామని చెప్పుకునే మావోయిస్టులు, ఈ సంస్కరణలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలమయ్యారు. భూమి పత్రాల పంపిణీ, ఆన్లైన్ మ్యుటేషన్లు, ఫిర్యాదుల పరిష్కారం వంటి పారదర్శక పాలనా విధానాలు ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతున్నాయి . తుపాకీకి బదులుగా ఈ నమ్మకమే ఇప్పుడు ఆయుధంగా మారుతోంది. ఏ విప్లవమూ శాశ్వతం కాదు. చరిత్ర సాక్ష్యంగా, ఒకప్పుడు నెహ్రూ యుగంలో సోవియట్ యూనియన్, తర్వాత మావో జెడాంగ్ చైనా, నేడు స్వదేశంలోనే పరిమితమైన మావోయిజం - ఇవన్నీ ఆలోచనా ప్రవాహాలుగా మిగిలిపోయాయి. కానీ భారతదేశంలో వాటి పాత్ర, రాజ్యాంగం ప్రతిపాదించిన ప్రజాస్వామ్య సామ్యవాదం ముందు నిలవలేకపోయింది. ఇప్పుడు సవాలు ఏమిటంటే, ఛత్తీస్గఢ్ బస్తర్ వంటి ప్రాంతాల్లో ఆదివాసీలు ఎదుర్కొంటున్న అభివృద్ధి, గుర్తింపు సమస్యలను పరిష్కరించడం . ఒకవైపు మావోయిస్టు నేతల తొలగింపు, మరోవైపు వాటర్షెడ్ యాత్రల ద్వారా జల, భూ సంరక్షణపై ప్రజల భాగస్వామ్యం పెంచడం - ఇదే భవిష్యత్తు మార్గం. చివరగా, మావోయిజం పతనం అనేది ఒక సిద్ధాంతం యొక్క పతనం మాత్రమే కాదు, సాయుధ పోరాటం కంటే రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్యం గొప్పదనడానికి నిదర్శనం. తుపాకీలు పట్టుకున్న వాళ్ళు లొంగిపోవచ్చు, కానీ సమానత్వం, న్యాయం కోసం ప్రజల ఆకాంక్ష లొంగిపోదు. దాన్ని సాధించే మార్గం మాత్రం తుపాకీ గొట్టం గుండా కాదు, బ్యాలెట్ బాక్సు గుండానే సాధ్యమని ఈ దశాబ్దాల చరిత్ర నిరూపించింది. డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్. 9849328496.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని ఆర్టీసీ డ్రైవర్ మృతి



**విజేత, ఇబ్రహీంపట్నం:-** ఇబ్రహీంపట్నం నాగన్ పల్లి రోడ్డులో గుర్తు తెలియని వాహనం ఢీ కొని బైక్ పై వెళుతున్న భర్తకి శోభన్ బాబు (52) అనే ఆర్టీసీ డ్రైవర్ తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని నాగన్ పల్లి రోడ్డులో శనివారం రాత్రి 7 గంటల ప్రాంతంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి చెందిన భర్తకి శోభన్ బాబు నాగంపల్లి సమీపంలో గల తన ప్లాటును చూసి తిరిగి వచ్చు సమయంలో ఆక్టోపస్ సమీపంలో గుర్తుతెలియని వాహనం లేకుండా తీవ్ర గాయాలైన శోభన్ బాబు అక్కడక్కడే మరణించినట్లు ఇబ్రహీంపట్నం పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి మృతదేహం ఇబ్రహీంపట్నం మార్చురికి తరలించినట్లు ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి తెలిపారు.

# కేటిఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు తలారి శ్రీనివాస్



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా ధారూర్ మండల పరిధిలోని కేరెల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు తలారి శ్రీనివాస్ నంది నగర్ లో కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. సిరిసిల్ల ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు తలారి శ్రీనివాస్ పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకుడు తలారి శ్రీనివాస్ విజేత ప్రతినిధితో మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తండ్రికి దగ్గ తనయుడని కొనియాడారు. గతంలో ఐటీ మంత్రిగా ఉండి రాష్ట్రానికి ఎనలేని సేవ చేశాడని అన్నారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో కుటుంబ సమేతంగా మొక్కులు చెల్లించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**విజేత,సిద్దిపేట ప్రతినిధి:** మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కొమురవెల్లి మల్లన్న అంటే ఒక విశ్వాసం ఉగాది వరకు జరుపుకునే కొమురవెల్లి మల్లన్న ఉత్సవాల్లో ఈరోజు మా కుటుంబ సమేతంగా మల్లన్న బోనాలు సమర్పించుకోవడం జరిగింది. మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులతో రాష్ట్రమంతా సమృద్ధి వర్షాలతో పాడి పంటలతో ప్రజలంతా ఆయు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు , అభివృద్ధి కార్యక్రమాలు అవరోధాలు లేకుండా చూడాలని స్వామివారిని వేడుకున్న. ప్రజాపాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవాదాయ శాఖ మంత్రి మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో కొమురవెల్లి ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నాం. భక్తులకు ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం ప్రారంభానికి సిద్ధంగా 50 గదులు ఉన్నాయి క్యూ కాంప్లెక్స్ నిర్మాణం జరుగుతుంది, తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది, రవాణా సదుపాయాలు ఉన్నాయి.. కొమురవెల్లి లో యాదాద్రి మాదిరి స్థల సేకరణ చేస్తే ధాతల సహకారంతో రూంలు నిర్మించే అవకాశం కల్పిస్తుంది. కొమురవెల్లి మల్లన్న అంటే బడుగు బలహీన వర్గాలకు అండగా భక్తులకు ఆశీర్వాదం ఇచ్చే దేవుడిగా ప్రసిద్ధి ప్రభుత్వ తరుపున అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నాం. భారత దేశ భవిష్యత్ నిర్మాణంలో తెలంగాణ నిర్మాణం ఉంటుంది విద్య విషయంలో రాజకీయం చేయవద్దని కోరుతున్న. రాజకీయ పార్టీగా మీరు విద్యా కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ లో ఏమైనా పొరపాటు ఉంటే సవరిస్తూ సూచనలు చేయండి. గత ప్రభుత్వం లో మీరు ఏదైనా కార్యక్రమం చేసినట్టయితే తెలంగాణ విద్య విధానం





బాగుపడింది అంటే మీ అంశాలు స్వీకరిస్తాం. ఎవరికైనా ఇబ్బందులు ఉంటే ఆ అంశాన్ని ప్రభుత్వం అమలు చేయదు,కానీ దురుద్దేశపూర్వకంగా అన్ని అంశాలకు విమర్శిస్తే అంటే పొరపాటు. విద్యా కమిషన్ రిపోర్ట్ లో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని చెప్పడాని నేను స్వాగతిస్తున్న ఒక వేళ విద్యార్థి సంఘ ఎన్నికలు లేకపోతే పొన్నం ప్రభాకర్ మొదటి జనరేషన్ లో రాజకీయాల్లోకి వచ్చేదే కాదు. నాలాంటి అనేక మంది రాజకీయాల్లోకి రావాలనుకునే విద్యార్థులకు వేదిక లేక విద్యార్థి సంఘాల ఎన్నికలు లేక విద్యావంతులు రాజకీయాలు లేక ఇబ్బందులు వస్తున్నాయి. విద్యా కమిషన్ సూచనలు రాబోయే క్యాబినెట్ లో ముఖ్యమంత్రి గారికి ఇతర మంత్రులకు వివరించి విద్యార్థి సంఘ నాయకుడిగా యూనివర్సిటీ మాదిరిగా ఎన్నికలు నిర్వహించండి. నేను ఎస్ఆర్ఆర్ కాలేజీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఎన్నికలు జరిగాయి గతంలో విద్యార్థి సంఘాల దర్శన వల్ల ఎన్టీఆర్ హయాంలో విద్యార్థి సంఘాల ఎన్నికలు రద్దు అయ్యాయి దానిని బూచిగా చూపెట్టి విద్యార్థి సంఘాల ఎన్నికలను రద్దు చేశారు. విద్యాలయాల సమస్యలు విద్యార్థి ఎన్నికలు జరిగినట్లయితే ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి సమస్య పరిష్కారం చేయడానికి బాగుంటుంది. విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని గతంలో అనేక సార్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయా వచ్చే విద్యా సంవత్సరం నుండి ఎన్నికలు జరిగే విధంగా వచ్చే క్యాబినెట్ లో నిర్ణయం తీసుకునేలా చర్యలు తీసుకుంటాం. తెలంగాణ రాష్ట్రంలో విద్య వంతులు అయిన నూతన నాయకత్వం వస్తుంది నేను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు 40 శాతం మంది కేబినెట్ మంత్రులు విద్యార్థి సంఘాల నుండి వచ్చిన వారే ఉన్నారు. విద్యావంతులు రాజకీయాల్లోకి వస్తే వారికి విశేషమైన అనుభవం ఉంటుంది ఆలోచన విధానం ఉంటుంది విద్యార్థి సంఘాల ఎన్నికల నిర్వహించాలనే అంశాన్ని బలపరుస్తున్న.

# వేట్లపాలెం బాణసంచా ప్రమాదం - వ్యవస్థీకృత లోపాలు మరియు నివారణా మార్గాలు

(సి.హెచ్.ప్రతాప్)

2026 ఫిబ్రవరి 28వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లోని వేట్లపాలెం గ్రామంలో జరిగిన బాణసంచా తయారీ కేంద్రం పేలుడు ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘోర ప్రమాదంలో 20 మంది ప్రాణాలు కోల్పోగా, మరెందరో తీవ్ర గాయాలపాలై ఆసుపత్రుల పాలయ్యారు. ఈ ఘటన జరిగిన వెంటనే ప్రభుత్వ యంత్రాంగం స్పందించి విచారణకు ఆదేశించినప్పటికీ, ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కావడం వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతోంది. ప్రాథమిక నివేదికల ప్రకారం, ఈ విపత్తుకు ప్రధాన కారణాలు అక్రమంగా కార్యకలాపాలను విస్తరించడం, అనుమతించిన దానికంటే ఎక్కువ పరిమాణంలో పేలుడు పదార్థాలను నిల్వ చేయడం మరియు భద్రతా ప్రమాణాలను గాలికి వదిలేయడం. నిబంధనలను అతిక్రమించి ఉత్పత్తిని కొనసాగించడం వల్ల పని ఒత్తిడి పెరిగి ఇటువంటి అనర్థాలు జరుగుతున్నాయి. కార్యకలాపాల అక్రమ విస్తరణ, అనుమతులకు విరుద్ధంగా నిల్వ చేయబడిన రసాయనాలు, మరియు నిర్వహణ వైఫల్యాలు ప్రాథమికంగా ఈ విపత్తుకు దారితీశాయి. స్థానిక ప్రజలు భారీ శబ్దంతో జరిగిన ఈ పేలుడు వల్ల భయాందోళనలకు గురయ్యారు. బాణసంచా పరిశ్రమకు నిలయమైన తమిళనాడులోని శివకాశి వంటి ప్రాంతాలలో కూడా ఇటువంటి సరళ శైలిలోనే ప్రమాదాలు సంభవిస్తున్నాయి. నివాస ప్రాంతాలకు సమీపంలోనే ప్రమాదకరమైన రసాయనాలను నిల్వ చేయడం, కార్మికులకు సరైన శిక్షణ లేకపోవడం మరియు రక్షణ పరికరాల కొరత వంటివి ప్రధాన లోపాలుగా కనిపిస్తున్నాయి. అనుమతులు పొందిన దానికంటే అదనపు ఉత్పత్తిని చేపట్టడం వల్ల ఒత్తిడి పెరిగి ఇటువంటి పేలుళ్లకు దారితీస్తోంది. గత సంవత్సరాల్లో శివకాశి పరిసరాల్లో నమోదైన చిన్నపాటి పేలుళ్లు మరియు ప్రమాదాలు జనసాంద్రత కలిగిన ప్రాంతాలకు తీవ్ర ముప్పును కలిగించాయి. పరిశ్రమల నిర్వహణలో నియంత్రణ వ్యవస్థల వైఫల్యం మరియు క్రమబద్ధమైన తనిఖీలు లేకపోవడం వల్ల సామాన్య ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఉత్పత్తి పెంచుకోవాలనే తాపత్రయమే తప్ప, అక్కడ పని చేసే మనుషుల ప్రాణాలకు రక్షణ కరువవుతోంది. చిన్న పెద్ద కర్మాగారాలలో భద్రతా ప్రమాణాల లోపం, సరైన శిక్షణ లేకపోవడం, నిర్లక్ష్యపు నిల్వ విధానాలు ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. నిబంధనల అతిక్రమణ అనేది ఒక అలవాటుగా మారడం ఆందోళన కలిగించే విషయం. ఈ ప్రమాదాలను అరికట్టడానికి ప్రభుత్వం తక్షణ మరియు దీర్ఘకాలిక వ్యూహాలను అమలు చేయాలి. తక్షణ చర్యల కింద బాధితులకు త్వరితగతిన ఆర్థిక సహాయం అందించడం, గాయపడిన వారికి అత్యుత్తమ వైద్య సేవలు కల్పించడం మరియు ఫోరెన్సిక్ విచారణ ద్వారా దోషులను కఠినంగా శిక్షించడం అవసరం. యజమాని చేసిన నిబంధనల ఉల్లంఘనలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. అయితే, శాశ్వత పరిష్కారం కోసం బాణసంచా పరిశ్రమను నివాస ప్రాంతాల నుండి పూర్తిగా వేరు చేసి, ప్రత్యేక పారిశ్రామిక మండలాలకు తరలించాలి. ప్రతి యూనిట్ వద్ద ఉండే నిల్వ పరిమాణాలను డిజిటల్ పద్ధతిలో రియల్-టైమ్ ట్రాకింగ్ చేయడం ద్వారా అక్రమ నిల్వలను అరికట్టవచ్చు. మున్సిపల్ మరియు ఇతర పాలక సంస్థల సమన్వయంతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు పాటించని యూనిట్లను తక్షణమే మూసివేయాలి. కార్మికులకు తప్పనిసరిగా రక్షణ పరికరాలను అందించడంతో పాటు, ప్రమాద సమయంలో వ్యవహరించాల్సిన తీరుపై క్రమబద్ధమైన శిక్షణ ఇవ్వాలి. భద్రతా నిబంధనల అమలులో ఎటువంటి రాజీ పడకూడదు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి బాణసంచా నిల్వలపై పర్యవేక్షణ పెంచడం అత్యంత అవసరం. సెన్సార్ల ద్వారా ఉష్ణోగ్రతను, రసాయన మార్పులను గమనించే ఆధునిక వ్యవస్థలను ఏర్పాటు చేయడం వల్ల ప్రమాద తీవ్రతను ముందే గుర్తించవచ్చు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఆధారిత నిల్వ పర్యవేక్షణ పరిష్కారాలు ప్రమాద అవకాశాన్ని చాలా వరకు తగ్గించగలవు. అలాగే, ప్రతి కార్మికుడికి బీమా సౌకర్యం కల్పించడం వల్ల వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత లభిస్తుంది. స్థానిక సంస్థలు మరియు అగ్నిమాపక విభాగాల మధ్య సమన్వయం పెరగాలి. అనుమతుల జారీలో పారదర్శకత ఉండాలి మరియు నిబంధనలు ఉల్లంఘించే యూనిట్ల లైసెన్సులను తక్షణమే రద్దు చేయాలి. పట్టణ ప్రణాళికలో ప్రమాదకర పదార్థాల నిల్వపై ప్రత్యేక నియమాలు రూపొందించాలి. ప్రజలలో కూడా ఈ ప్రమాదాల పట్ల అవగాహన పెంచే కార్యక్రమాలు చేపట్టాలి. వేట్లపాలెం వంటి దుర్ఘటనలు కేవలం యాదృచ్ఛికంగా జరిగినవి కావు; ఇవి నియంత్రణ వ్యవస్థల వైఫల్యానికి నిదర్శనాలు. కేవలం లాభాపేక్షతో మానవ ప్రాణాలను పణంగా పెట్టే సంస్కృతి మారాలి. పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ యంత్రాంగం మరియు సమాజం సామూహిక బాధ్యతతో వ్యవహరించినప్పుడే ఇటువంటి విపత్తులను నివారించగలం. అగ్నిప్రమాదాల నివారణకు సంబంధించిన నమూనా ప్రదర్శనలు క్రమం తప్పకుండా నిర్వహించడం వల్ల కార్మికుల్లో అప్రమత్తత పెరుగుతుంది. స్థానిక ప్రజలకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పిస్తూ కుటీర పరిశ్రమల నుండి సురక్షితమైన పారిశ్రామిక పద్ధతులకు మార్పును ప్రోత్సహించాలి. లేనిపక్షంలో, అజాగ్రత్త వల్ల జరిగే ఇటువంటి పేలుళ్లు మరెందరో అమాయకుల జీవితాలను బుగ్గిపాలు చేస్తూనే ఉంటాయి. సురక్షితమైన పని వాతావరణం కల్పించడం మరియు నిబంధనలను కఠినంగా అమలు చేయడం ద్వారా మాత్రమే మృతుల కుటుంబాలకు నిజమైన న్యాయం చేకూరుతుంది. బాధితుల బాధలు తగ్గించడానికి మరియు భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా ఉండటానికి వ్యవస్థాత్మక మార్పులు అనివార్యం. పరిశ్రమలు మరియు ప్రభుత్వాలు కలిసి పని చేస్తేనే సురక్షిత సమాజం సాధ్యమవుతుంది. సామాజిక బాధ్యతతో కూడిన పారిశ్రామికీకరణ నేటి అవసరం. భవిష్యత్తులో ఇటువంటి రక్తపాతం జరగకుండా ఉండాలంటే కఠినమైన చర్యలే ఏకైక మార్గం

# అమరవీరులకు మరణం లేదు

## జగతి ఉన్నంత కాలం సజీవంగా సజీవంగానే అమరవీరులు

## పి ఆనంద్ మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు

**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** అమరవీరులకు మరణం లేదని జగతి ఉన్నంతవరకు సజీవంగానే ఉంటారని మహాజన సోషలిస్ట్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ మాదిగ అన్నారు.మార్చి1 మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా స్థానిక వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మాదిగ అమర వీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాజన సోషలిస్ట్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ మాదిగ మాట్లాడుతూ, మాదిగ అమర వీరులారా జాతి త్యాగ ధనులారా, మీ త్యాగాలను జాతి ఎన్నటికీ మరువదనీ కొనియాడారు. ప్రాణత్యాగం కంటే మించిన త్యాగం ఈ విశ్వం లో మరొకటి లేదు మీరు చిందించిన నెత్తుటి చుక్కల సాక్షిగా ఎస్సి వర్గీకరణను సాధించామని అన్నారు. సంపూర్ణంగా ఉండేలా జాతి కోసం, సమాజ హితం కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సారథ్యంలో మీ యాదిలో ఆశయాల దారిలో శ్రమిస్తామని అన్నారు.భవిష్యత్తు తరాలకు మీ త్యాగాలను చరిత్రగా అందిస్తామని తెలిపారు.

**అమరవీరులకు జోహార్లు**
**తెలబండ్ల రవి మాదిగ**
**సిర్రా నాగేశ్వరరావు మాదిగ**



**మీరా సాహెబ్ మాదిగ**
**గింజారపు ప్రభాకర్ మాదిగ**
**పొన్నాల సురేందర్ మాదిగ**
**నడిమిండ్ల దామోదర్ మాదిగ**
**ములుగు మహేష్ మాదిగ**
**దర్శనాల భారతి మాదిగ**
**పెద్దాడ ప్రకాష్ రావు మాదిగ**
**రాజ ఎల్లన్న మాదిగ**

యుద్ధం చేస్తూ అమరత్వం పొందిన వాళ్ళు వీరైతే, ఎందరో పోరాట వీరులు ఉద్యమిస్తూ అనారోగ్య కారణాల రీత్యా అసువులు బాశారు. వారందరికీ నివాళులు అర్పిస్తున్నాం. 30 ఏండ్లు, ఒక తరం ఈ ఉద్యమంలో భాగమై మందకృష్ణ పిలుపు మేరకు శ్రమించారు వారందరికీ ఉద్యమ జేజేలు పలుకుతున్నామని



అన్నారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా మహిళా నాయకురాలు పుష్ప రాణి,సునీత కేశపల్లి వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు శ్యాంప్రసాద్, రాజు వెంకటయ్య, ఎం ఆర్ పి ఎస్ వికారాబాద్ మండల ఇన్చార్జి శ్రీనివాస్, ధరూర్ మండల ఇన్చార్జి పి. నందు, సీనియర్ నాయకులు అనంతయ్య ఎం ఈ ఎఫ్ నాయకులు మెతుకు నర్సిములు, ఆర్టీసీ కార్మిక నాయకులు బోడ అనంతయ్య, శ్రీకాంత్ మహిళా నాయకులు మంజుల తదితరులు పాల్గొన్నారు.

# ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

## గ్రేటర్ వరంగల్ ను ఆరోగ్య నగరంగా మార్చాలి.

## టిఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి..

**విజేత హన్మకొండ జిల్లా బ్యూరో ఛీఫ్ :** ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రణతి పాలిక్లినిక్ వారి సహకారంలో హన్మకొండలోని రెడ్డి కాలనీ, గ్రేటర్ వరంగల్ 4 వ డివిజన్ లో మెగా వైద్య శిభిరం నిర్వహించడం జరిగింది.ఉచిత వైద్య శిబిరంలో బీపీ, షుగర్, డెంటల్, సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఇండస్ ఫౌండేషన్ సభ్యులు, మెడికల్ క్యాంప్ నిర్వాహకులు క్యాతం సందీప్ కుమార్, కంజుల నితిన్ అధ్యర్యంలో నిర్వహించిన ఈ క్యాంప్ లో 450 మందికి బీపీ, షుగర్ టెస్ట్ లు చేసి ఉచిత మందులు అందజేశారు. 150 మంది డెంటల్, సాధారణ వైద్య పరీక్షలు చేసుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు, ఇండస్ ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేష్ రెడ్డి హాజరవ్వడం జరిగింది.




**ఈ సందర్భంగా మాట్లాడుతూ...**

గ్రేటర్ వరంగల్ స్మార్ట్ సిటీగా పేరుగాంచినప్పటికీ, ఇందులో 70% నిరుపేద ప్రజలు మురికి వాడల్లో నివాసం ఉంటారు. ఎక్కువ దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రజలే నివాసం ఉంటారు. పెరుగుతున్న నగర జనాభాకు అనుగుణంగా ప్రభుత్వ హాస్పిటల్ సౌకర్యాలు లేకపోవడం, ప్రయివేటు వైద్యం చేసుకునే స్థోమత లేకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.ఈ సమస్యను దూరం చేయడానికి, పేద ప్రజలకు మెరుగైన వైద్యం




అందించడమే లక్ష్యంగా ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రణతి పాలిక్లినిక్, డాకర్ అలియాస్ డెంటల్ క్లినిక్ వారి సహకారంలో హన్మకొండలోని రెడ్డి కాలనీలో మెగా వైద్య శిభిరం నిర్వహించడం జరిగింది.ఇదే స్పూర్తితో నగరంలోని అన్ని ప్రాంతాల్లో వీలైనంతగా మెగా వైద్య శిబిరాలు పెట్టి ప్రజలకు సేవ చేయాలని ఇండస్ ఫౌండేషన్ ప్రణాళిక చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండస్ ఫౌండేషన్ కార్యదర్శి పురుషోత్తం యాదవ్, ఇండస్ ఫౌండేషన్ సభ్యులు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, నారాయణగిరి రాజు, పేశెట్టి యాదగిరి, చింతం శ్రీను, లక్ష్మణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఇక పైద "ప్రజావాణి" తరహాలో "ధర్మవాణి"

## సీఎం రేవంత్ రెడ్డి



**విజేత, హైదరాబాద్ ప్రతినిధి:** ధర్మవాణి పేరిట దేవాదాయ శాఖలో ప్రతి సోమవారం ప్రజావాణి తరహా కార్యక్రమం. తెలంగాణ దేవాదాయ శాఖ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన హనుమంత రావు. ధర్మవాణి పేరుతో ప్రత్యేక వారాంత గ్రీవెన్స్ రెడ్రెసల్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇది ప్రజావాణి తరహాలో ప్రతి వారం నిర్వహించబడుతుంది ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి డైరెక్టర్ ఆఫ్ ఎండోమెంట్స్ కార్యాలయం ఎవరు హాజరు కావచ్చు.. దేవాదాయ శాఖ ఉద్యోగులు, అర్చకులు, ఈఓలు, డీసీలు, ఏసీలు స్థాయి సిబ్బంది, ఇతర సంబంధిత స్టేక్‌హోల్డర్లు పరిష్కార విధానం. నిజమైన సమస్యలు తక్షణం లేదా వారం రోజుల్లో పరిష్కారం హెడ్ ఆఫీస్, డిసి, ఏసి, ఈఓ స్థాయిలో పెండింగ్ ఉన్న అంశాలు క్లియర్.. పరిష్కారం అనంతరం దరఖాస్తుదారులకు సమాచారం పరిష్కరించలేని పరిస్థితిలో కారణాలను స్పష్టంగా తెలియజేస్తారు. దేవాదాయ శాఖలో పారదర్శకత పెంచడం, సమస్యల వేగవంత పరిష్కారం, అర్చకులు మరియు ఉద్యోగుల నమ్మకం పెంపొందించడం.

# పట్లోళ్ల కార్తీక్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కొండగళ్ల శేఖర్





**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల పరిధిలోని ఎల్లకొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కొండగళ్ల శేఖర్ ఆదివారం బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు అయిన పట్లోళ్ల కార్తీక్ రెడ్డికి హైదరాబాదులోని వారి నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొండగళ్ల శేఖర్ మీడియాతో మాట్లాడుతూ, భవిష్యత్తులో పట్లోళ్ల కార్తిక రెడ్డి ఆయురారోగ్యాలతో జీవించాలని, రాజకీయంగా ఉన్నత స్థానంలో ఉండాలని అన్నారు.

# అనుమాదాస్పద స్థితిలో ఉపాధ్యాయుడు మృతి

**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నంలో సతీష్ (47) అనే ఉపాధ్యాయుడు అనుమాదాస్పద స్థితిలో బాత్రూంలో పడి మృతి చెందాడు. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల మోడల్ స్కూల్ లో గణిత శాస్త్ర ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. స్వస్థలం హైదరాబాద్ చిలుక నగర్ వాసి కాగా గత కొద్ది రోజులుగా కుటుంబానికి దూరంగా ఇబ్రహీంపట్నంలో అద్దె ఇంట్లో ఉంటున్నాడు. ఆదివారం ఉదయం ఆయన అద్దె ఇంటి బాత్రూంలో పడి చనిపోయాడు. స్థానికుల సమాచారంతో ఇబ్రహీంపట్నం పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఇబ్రహీంపట్నం చేరుకొని ఆయన మృతిపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.



# ఇరాన్ పైన ఇజ్రాయిల్ అమెరికా దాడులను ఖండించండి

## సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అంజాద్ పాషా పిలుపు.



**విజేత ములుగు ప్రతినిధి:** ములుగు మండల కేంద్రంలోని స్థానిక భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలోని భారత కమ్యూనిస్టు పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కార్యదర్శి ముత్యాల రాజు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ పార్టీ ములుగు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అంజాద్ పాషా, హాజరై మాట్లాడుతూ... ప్రపంచంలోని చమురు ఉత్పత్తి చేసే దేశాలు అయినా పశ్చిమాసియా దేశాల పైన చమురుపైన గుత్తాధిపత్యం కోసం. అమెరికా ఇజ్రాయిల్ దేశాలు దాడులు చేస్తూ ఆయా దేశ అధ్యక్షులను బంధించడం లేదా చంపడం దుర్మార్గం అన్నారు. ఇప్పటికే వెనిజులా దేశ అధ్యక్షుడిని అతను భార్యను బంధించి చమురు ఉత్పత్తి చేసే దేశాలైన ఇరాన్ పైన దాడులు చేస్తూ ఆ దేశ సహజ వనరులను తక్కించుకోవడం కోసం సకల ప్రయత్నాలు చేస్తూ భయంకర వాతావరణాన్ని సృష్టిస్తూ నరమేధం సృష్టిస్తున్నారన్నారు. అమెరికా ఇజ్రాయిల్ సామ్రాజ్యవాద పోకడలకు వ్యతిరేకంగా భారత ప్రధాని ఖండించాలని ఈ సమావేశంలో పిలుపునివ్వడం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి బోడ రమేష్ గుడుమే సదయ్య మామిడి నటరాజ్ మంకిడి కృష్ణయ్య భూక్యాపురం సింగ్ మహేందర్ వాసం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోట గుళ్ళ లో పరకాల సివిల్ జడ్జి సాయి శరత్ దంపతుల పూజలు





**విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో హనుమకొండ జిల్లా పరకాల జూనియర్ సివిల్ జడ్జ్ గాండ్ల శాంభవి, సాయి శరత్ దంపతులు ఆదివారం తమ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ విశిష్టతను జడ్జ్ దంపతులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని గోశాలను సందర్శించి గోమాతలకు పండ్లను, దాన బస్తాలను అందజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు నాగరాజు వారిని కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

# శ్రీ విశ్వనాథ శాస్త్రి శతజయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన సంఘ సేవకులు!

### తాజా మాజీ జెడ్పీటీసి పబ్బ మహేష్ గుప్తా!!






**విజేత, శివంపేట :** ప్రముఖ వేద పండితులు శాస్త్రుల విశ్వనాథ శాస్త్రి శతజయంతి ఉత్సవాలు ఆదివారం ఘనంగా బగలాముఖి శక్తిపీఠం దేవాలయం ప్రాంగణంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి శివంపేట మండల ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా హాజరైనారు. అనంతరం శాస్త్రుల శ్రీ విశ్వనాథ శాస్త్రి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో శాస్త్రుల దేవదత్త శర్మ, శాస్త్రుల వెంకటేశ్వర శర్మ, శాస్తుల వామన శర్మ, స్థానిక సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్, గ్రామ తెరాస అధ్యక్షులు ముద్దగల లక్ష్మీ నరసయ్య, పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు బాసంపల్లి రామా గౌడ్,బాసంపల్లి పోచ గౌడ్, వంజరి కొండలు, దొడ్లి అశోక్, డ్రైవర్ సాయి, కొత్తపేట శ్రీనివాస్ గౌడ్, ముద్ద గళ్ళ రాజు, కాముని నాగేష్, రాజిపేట నర్సింహులు, పుల్లయ్య గారి రాజు, గొట్టిముక్కల వెంకటేశం, శతజయంతి ఉత్సవాలలో భాగంగా నివాళులు అర్పించారు.

# అమరవీరులకు ఘన నివాళులు

### ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షులు మొండి రమేష్ మాదిగ



**విజేత గజ్వేల్ :** ఎస్సీ వర్గీకరణ లక్ష్యసాధన కోసం ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మూడు దశాబ్దాల పాటు కొనసాగిన సామాజిక ఉద్యమంలో జాతి కోసం తృణప్రాయంగా ప్రాణాలు అర్పించిన దండోరా ముద్దుబిడ్డలను మాదిగ అమర వీరులను స్మరించుకుంటు ఆదివారం సిద్దిపేట జిల్లా మార్కుక్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షులు మొండి రమేష్ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా మొండి రమేష్ మాట్లాడుతూ మార్చి 1న మాదిగ అమరవీరుల సంస్మరణ రోజు.అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల మండల ప్రధానకార్యదర్శి బక్కల శరత్ బాబు మాదిగ అధికార ప్రతినిధి ఎల్కంటి శేఖర్ మాదిగ, ఉపాధ్యక్షులు బొమ్మని బాలకృష్ణ మాదిగ, సీనియర్ నాయకులు కిష్టయ్య మాదిగ కార్యవర్గసభ్యులు నరేష్ మాదిగ ,

# ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్ (బి), ఖమ్మం లో పేరెంట్స్ కమిటీ సమావేశం





**విజేత ఖమ్మం ప్రతినిధి :** ఖమ్మం నగరంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్ (బి), లో ఈరోజు పేరెంట్స్ కమిటీ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. వసతి గృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విద్యార్థుల సమగ్ర అభివృద్ధిపై విస్తృతంగా చర్చించారు. సమావేశంలో విద్యార్థుల హాజరు శాతం, క్రమశిక్షణ, విద్యా పురోగతి, ఇటీవల నిర్వహించిన పరీక్షల ఫలితాలు, ఆరోగ్య పరిస్థితులు, హాస్టల్ పరిశుభ్రత, పోషకాహారం నాణ్యత మరియు భద్రతా ఏర్పాట్లపై తల్లిదండ్రులకు వివరించారు. తక్కువ మార్కులు సాధించిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అదనపు బోధన, మార్గదర్శకత్వం అందిస్తామని తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తల్లిదండ్రుల పాత్ర కీలకమని పేర్కొంటూ, ప్రతి నెల కనీసం ఒకసారి హాస్టల్‌ను సందర్శించి పిల్లల చదువు, ప్రవర్తనపై పర్యవేక్షణ చేయాలని విజ్ఞప్తి చేశారు. హాస్టల్ సిబ్బంది మరియు తల్లిదండ్రుల సమన్వయంతోనే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించగలరని అభిప్రాయపడ్డారు. విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహార మెనూ, వసతి సదుపాయాలు మరియు ఇతర సంక్షేమ కార్యక్రమాలపై కూడా చర్చ జరిగింది. సమావేశానికి హాజరైన తల్లిదండ్రులకు భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో నాలుగో తరగతి సిబ్బంది నరేష్, తిరుపతిరావు, వెంకన్న, శంకర్ తదితరులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో తల్లిదండ్రులు మరియు విద్యార్థులు హాజరైనారు.

# నేను మాట నిలబెట్టుకున్నా కాంగ్రెస్ ను నిలదీయండి.?

### కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



**విజేత,కరీంనగర్ ప్రతినిధి :** గన్నేరువరంలో ఏకగ్రీవమైన పీచుపల్లి గ్రామానికి రూ.10 లక్షల ప్రోత్సహకం అందజేసిన కేంద్ర మంత్రి బీజేపీ బలపర్చిన సర్పంచు అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకునే గ్రామ పంచాయతీలకు రూ.10 లక్షల ప్రోత్సహకాన్ని అందజేస్తానంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గత పంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ అభ్యర్థులను సర్పంచులుగా ఎన్నుకున్న గన్నేరువరం మండలంలోని పీచుపల్లి, కోహెడ మండంలోని విజయనగర్ కాలనీ గ్రామ పంచాయతీలకు తన ఎంపీ లాడ్స్ నిధుల నుండి రూ.10 లక్షల చొప్పున ప్రోత్సహక నిధులు విడుదల చేశారు. ఆయా గ్రామ పంచాయతీలకు విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ గ్రామస్థుల సమక్షంలో ఆయా నిధుల సర్క్యులర్ కాపీలను గ్రామ సర్పంచులకు అందజేశారు. ఈ సందర్భంగా విజయనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి సంజయ్ మాట్లాడుతూ. భవిష్యత్తులో గ్రామాల అభివృద్ధి కోసం కేంద్రం నుండి మరిన్ని నిధులు తీసుకొస్తా. అభివృద్ధి చేస్తా అయినా కొందరు బండి సంజయ్ ఏం తెచ్చారంటూ విమర్శలు చేస్తున్నారు. వాటిని నేను పట్టించుకోను. ఎందుకంటే నా లక్ష్యం గ్రామాలను అభివృద్ధి చేయడమే. ఎందుకంటే గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం. వీటితోపాటు ప్రజల కోసం అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తా.’అని పునరుద్ఘాటించారు. అనంతరం పీచుపల్లికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ సామ రాజిరెడ్డి, బీజేపీ స్థానిక నేతలకు తన ఎంపీ లాడ్స్ నుండి రూ.10 లక్షల ప్రోత్సాహక నిధుల సర్క్యులర్ కాపీని అందజేయడంతోపాటు మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. బీజేపీ బలపర్చిన సర్పంచు అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకునే గ్రామ పంచాయతీలకు రూ.10 లక్షల ప్రోత్సహకాన్ని అందజేస్తానని గత పంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన మాటను నేను నిలబెట్టుకున్నా. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీలకు రూ.10 లక్షల చొప్పున ప్రోత్సాహక నగదు అందజేస్తానని ప్రకటించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 1203 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. ఒక్కో పంచాయతీకి 10 లక్షల చొప్పున మొత్తం 120 కోట్ల 30 లక్షల రూపాయలు ఇవ్వాలి. కానీ ఇంతవరకు నయాపైసా ఇయ్యలే.”అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. హామీలిచ్చి మోసం చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ సర్కార్ ను మించిపోయారు. కేసీఆర్ సైతం ఆనాడు ఏకగ్రీవమైన గ్రామ పంచాయతీకి 5 నుండి 10 లక్షలదాకా ప్రోత్సాహక నగదు అందిస్తామని హామీ ఇస్తే..దాదాపు 2 వేలకుపైగటా గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు లేకుండా ఏకగ్రీవమయ్యాయి కానీ చిల్లిగవ్వ ఇయ్యలే. ఈ రెండు పార్టీలు దొందూ దొందే. ప్రోత్సాహక నిధులు ఎందుకు ఇవ్వడం లేదనే అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని ప్రజలను కోరుతున్నా. అని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధికి చిల్లిగవ్వ ఇవ్వడంలేదు. మాజీ సర్పంచులు చేసిన పనులకు బిల్లులివ్వాలని తిరిగి తిరిగి ఆత్మహత్యలు చేసుకున్నా గత ప్రభుత్వం పట్టించుకోలే. ఈ ప్రభుత్వం అదే బాటలో నడుస్తోంది. బీజేపీ పోరాటాలకు, మాజీ సర్పంచుల ఆందోళనలకు తలొగ్గి వాయిదాల పద్దతిలో పైసలిచ్చేందుకు ముందుకొచ్చింది. మాజీ సర్పంచుల బిల్లులు సరే గ్రామ పంచాయతీల అభివృద్ధికి పైసలేవి? కేంద్రం ఇప్పటి వరకు పంచాయతీల అభివృద్ధి కోసం దశల వారీగా దాదాపు వెయ్యి కోట్లకుపైగా నిధులు మంజూరు చేసింది. ఆ నిధులతో అంతో ఇంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదు. వీళ్లా గ్రామ స్వరాజ్యం గాంధీ ఆశయాల గురించి మాట్లాడేది అని ఆ ప్రకటనలో విమర్శించారు.

# రైతుబంధుకు మంగళం పాడినట్టేనా... ?

### కుమ్మేర బాధితులకు తక్షణమే న్యాయం చేయాలి!!

### బిఆర్ఎస్ ఎల్కతుర్తి మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్



**విజేత ఎల్కతుర్తి /హన్మకొండ బ్యూరో ఛీఫ్ :** ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లా కుమ్మేర గ్రామంలో ఇటీవల జరిగిన కుల అహంకార దాడిని ఖండిస్తున్నట్టు తెలిపారు బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని బాధ్యుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం వరి నాట్ల మీద రైతులకు రైతు భరోసా 5000 ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం వరి నాట్లు వేసి వరి కోతలకు వచ్చే సమయం వరకు కూడా రైతు భరోసా వేసే పరిస్థితులు లేకపోవడంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు మా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపిస్తే 15000 భరోసా ఇస్తామని హామీల వరకే పరిమితమై రైతుల ఆశలకు నీళ్లు వదులుతూ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనపై దృష్టి పెట్టి ఇచ్చిన హామీల పైన దృష్టి పెట్టాలన్నారు ఆరు గ్యారెంటీల అమలుతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాము అని మాయ మాటలు చెప్పి కల్యాణ లక్ష్మి పథకంతో పాటు తులం బంగారం ఇస్తాం పెన్షన్ వృద్ధులకు 4000 వికలాంగులకు 6000 మహిళలకు 2500 ఇంకా అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలు 100 రోజుల్లో అమలు చేస్తామని మాయ మాటలు చెప్పి రెండు సంవత్సరాలు దాటిన ఇప్పటికీ అమలు చేయకపోవడం మీ నిరంకుశ పాలనకు నిదర్శనం ఖమ్మం జిల్లాలో .వెలుగుమాట్ల గ్రామం లో కష్టం చేసి సంపాదించుకున్న డబ్బుతో ఇండ్లు కట్టుకున్న నిరుపేదలు వారికి భూమి రిజిస్ట్రేషన్ పత్రాలు ఉన్న ఇండ్లు కూల్చేయడం ఇటీవల హైదరాబాదులో హైడ్రా పేరుతో ఇండ్లు కూల్చివేసి రాక్షస ఆనందంతో ప్రజల ఆగ్రహానికి గురవుతున్నారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మా బ్రతుకులు మారుతాయి అని ఆశపడ్డ ప్రజలకు నిరాశే ఎదురైందని అన్నారు రైతులకు యూరియా బస్తాలు సరిపడా ఇవ్వకపోగా యాప్ లో బుక్ చేసుకుంటే ఎకరాకు ఒక బస్తా ఇస్తే మరి సరిపోతుందా? సైట్ ఓపెన్ కాగానే వందల మంది బుక్ చేస్తుంటే నెట్వర్క్ బిజీ తో తెలిసి తెలియక కొందరికి ఎలా బుక్ చేయాలో తెలియక మరికొందరి రైతులకు వారు పడే మనోవేదన ఎంత తీవ్రంగా ఉంటుందో వారి ఆగ్రహానికి గురికాక తప్పదు మీరు అని హెచ్చరించారు తక్షణమే రైతులకు కావాల్సినంత యూరియా అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# మంచినీటి శుద్ధి కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని






**విజేత హన్మకొండ జిల్లా బ్యూరో ఛీఫ్ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన మంచినీటి శుద్ధి కేంద్రాలను శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. నాయిని విశాల్ ట్రస్ట్,టవంత్ టెక్నాలజీస్ బాల వికాస్ సంయుక్త ఆధ్వర్యంలో 54వ డివిజన్ పోచమ్మకుంట, 4వ డివిజన్ జ్యోతిబసు నగర్ ప్రాంతాల్లో ఈ కేంద్రాలు ఏర్పాటు చేసిన ప్లాంట్ లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల మౌలిక అవసరాల్లో తాగునీరు అత్యంత ముఖ్యమని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో స్వచ్ఛమైన నీటి కొరత ఉన్నదని గుర్తించి, ప్రైవేట్ సంస్థల సహకారంతో ఈ శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజారోగ్యం పరిరక్షణలో ఇలాంటి కార్యక్రమాలు కీలకమని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు తక్కువ ఖర్చుతో నాణ్యమైన తాగునీరు పొందేలా ఈ ప్లాంట్లు ఉపయోగపడతాయని చెప్పారు. ప్రజలు ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, పరిశుభ్రతను పాటించాలని పిలుపునిచ్చారు,అడిగిన వెంటనే స్పందించి సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చిన టవంత్ టెక్నాలజీస్ బాల వికాస్ సభ్యులకు నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ప్రజల అవసరాలను గుర్తించి, ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం తమ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే నాయిని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని మరిన్ని ప్రాంతాల్లో కూడా ఇలాంటి మంచినీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో టవంత్ సంస్థ చైర్మన్ దేవన శేషా రెడ్డి,బాల వికాస్ సంస్థ డైరెక్టర్ షౌరెడ్డి,యువ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి,ఆయా డివిజన్ ల ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడులను ఖండించండి

### అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తున్న అమెరికా ఇజ్రాయిల్ దేశాలు

### ఖిలా వరంగల్ చమన్ సెంటర్లో ట్రంప్ నేత న్యాహు దిష్టిబొమ్మ దగ్ధం




**విజేత హన్మకొండ జిల్లా బ్యూరో ఛీఫ్ :** ఇరాన్ దేశంపై అమెరికా ఇజ్రాయిల్ దేశాల దాడులను నిరసిస్తూ ఆదివారం రోజున ఖిలా వరంగల్ పడమరకోట చమన్ సెంటర్లో ఆ దేశాధినేతల దిష్టిబొమ్మను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కార్యకర్తలు దగ్ధం చేశారు.అమెరికా ఇజ్రాయిల్ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. న్యూ డెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కార్యదర్శి రాచర్ల బాలరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అధికార ప్రతినిధి గంగుల దయాకర్ నాయకులు బండి కోటేశ్వరరావు లు మాట్లాడుతూ గతంలో కూడా ఇజ్రాయిల్ అమెరికా ప్రభుత్వాలు ఇరాన్ పై దాడి చేశాయని మళ్లీ తిరిగి గత రెండు రోజులుగా ఇరాన్ దేశంపై వైమానిక దాడులు చేస్తున్నాయని ఇది అంతర్జాతీయ న్యాయ సూత్రాలు విరుద్ధమని అన్నారు.ఒక దేశ అంతర్జా అంతర్గత విషయాలలో జోక్యం చేసుకునే అధికారం మరొక దేశానికి ఉండదని ఏ సమస్య అయినా ఉద్భవిస్తే ఆ దేశ ప్రజలే పోరాడి పరిష్కరించుకోవాలి కానీ అంతర్జాతీయ న్యాయ సూత్రాలను ధిక్కరించి అమెరికా సామ్రాజ్యవాద దేశం జినోసైడ్ ఇజ్రాయిల్ హంతక ప్రభుత్వాలు కలిసి , ఇరాన్ ప్రజలపై దాడులు చేస్తున్నాయి.ఇరాన్ అన్వాయుధాలు తయారుచేసుకుంటున్నదని ప్రపంచ మానవాళికి ముప్పని చెప్పి ప్రపంచ ప్రజలను నమ్మించి ఈ దాడులకు పాల్పడుతున్నాయి. చాలా ఏళ్ల క్రితమే అమెరికా ఇజ్రాయిల్ దేశాలు అన్వాయిదాలను కలిగి ఉన్నాయనేది జగమెరిగిన సత్యం.సామ్రాజ్యవాద దేశాలకు తలోగ్గని దేశాలపై అసంబద్ధ ఆరోపణలు చేసి ఆ దేశాల ఆక్రమణకు పూనుకోవడం అక్కడి ప్రభుత్వాలను కూల్చివేయడం హత్యాకాండ కొనసాగించడం అమెరికాకు వెన్నతో పెట్టిన విద్య . పశ్చిమ ఆసియా ప్రాంతంలో చమురు నిల్వల పై ఆధిపత్యం కోసమే అమెరికా ఈ దాడులను చేస్తునాదన్నారు అమెరికా ట్రంప్ ప్రభుత్వం నిన్న వెనిజులా నేడు ఇరాన్ రేపు మరొక దేశంపై దాడి చేసే దురాక్రమణ విధానాలు అనుసరిస్తు ఆదేశాల సార్వభౌమాధికారాన్ని హరిస్తున్నది .ప్రపంచ పోలీస్ అమెరికా , దాని దుష్ట కూటమి మూడవ ప్రపంచ దేశాలపై జరుపుతున్న ఈ దాడులకు వ్యతిరేకంగా పోరాడే ప్రజలకు మద్దతు తెలపాలని ప్రజలు ప్రజాసామికవాదులను వారు కోరారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కానుగుల రంజిత్ ఉపాధ్యక్షులు గంద్రతి హరిబాబు పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ బండి వెంకటేశ్వర్లు ఎండి అక్బర్ కుమారస్వామి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యఖురాన్ సర్వమానవాళికి మార్గదర్శకం




### జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాదిక్ అహ్మద్.



**విజేత ఖమ్మం ప్రతినిధి :-** సర్వమానవాళి మార్గదర్శకత్వం కోసం దివ్యగ్రంథమైన దివ్యఖురాన్ రంజాన్‌నెలలో అవతరించిందని జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాదిక్ అహ్మద్ అన్నారు. స్థానిక కార్యలయంలో నగర అధ్యక్షులు జైనుల్ పాషా అధ్యక్షుతన జరిగిన కార్యకర్తల సమావేశంలో సాదిక్ అహ్మద్ మాట్లాడుతు దివ్యఖుర్ఆన్ కేవలం ముస్లీం కోసమే అవతరించిన గ్రంథం కాదని సర్వమానవాళికి రూజుమార్గం చూపి సత్యా సత్యా లను వేరుపరిచి చెప్పటానికి దైవం తన చిట్ట చివరి ప్రవక్త ముహమ్మద్(స) పై అవతరింప చేశాడని తెలియచేసారు.ఈ దివ్యఖురాన్‌అవతరణ రమజాన్‌మాసంలోనే జరిగిందనీ ఇందుకోసమే ఈ మాసంలో ముస్లీములు దైవానికి కృతజతలు తెలుపడానికి ఉపవాసాలు పాటిస్తారని తెలిపారు. ఇస్లాం మౌలిక భోధనలైన ఏకేశ్వరోపాసన, దైవదౌత్యం, పరలోకం యొక్క బోధనలలో పాటు సమసమాజ స్థాపన, శాంతి,న్యాయం,పేమ, సౌభ్రాత్వత్వాల ఆధారంలో నిర్మితమయ్యే సమాజానికి పునాదులు వేస్తుందని తెలిపారు. దివ్యఖురాన్ మనిషి పరిపూర్ణ జీవన విధానానికి దిక్సూచి వంటిదని అన్నారు. అనంతరం కోత్తగూడెం జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్ ఖాన్ మాట్లాడుతూ ప్రతి సంపన్న ముస్లిం విధిగా తన సంపదలో నుంచి దానం (జకాత్) చేస్తే ఆర్థిక అసమానతులను నిర్మించవచ్చని అన్నారు ఎవరి వద్ద ఏడున్నర తులాల బంగారము 52 తులాల వెండి ఉంటే దానికి సమానమైన సంపద ఉంటే వారు తప్పనిసరిగా రెండున్నర శాతం జకాత్ పేదలకు చెల్లించాలన్నారు జకాత్ వ్యక్తి సంపదను శుద్ధి చేస్తుందని అన్నారు .ఈ కార్యాక్రమములో జమాఅతె ఇస్లామి హింద్ సెంట్రల్ అధ్యక్షులు ఇంతియాజ్,సౌత్ అధ్యక్షులు సయ్యద్ నిజాముద్దీన్, నార్త్ అధ్యక్షులు మొహమ్మద్ యూసుఫ్ షరీఫ్, వెస్ట్ అధ్యక్షులు అబ్దుస్ సుబుర్ స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ పట్టణ అధ్యక్షులు అబ్దుల్ మతిన్ జమాఅతె ఇస్లామి హింద్ సభ్యులు ఖలీల్ అహ్మద్ ఖాన్, అబ్దుల్ ముజీబ్, అబ్దుల్ మలిక్, అబ్దుల్ సమి, ఫయాజ్ ,అబ్దుల్ రజాక్ , లతీఫ్, ఇలియాస్, అబ్దుల్ రహీం, హాది, గౌస్,మొయినుద్దీన్, ఇబ్రహీం షరీఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖమ్మంలో అటల్ బిహారీ వాజ్ పేయి శతజయం తిపుస్తకా విష్కరణ సభ

**అణు పరీక్షల ధీశాలి వాజ్‌పేయి,ఖమ్మం సభలో వెంకయ్య నాయుడు సంచలన వ్యాఖ్యలు**

**కులం కంటే గుణమే మిన్న, విలువల్లేని రాజకీయాలపై మాజీ ఉపరాష్ట్రపతి ఆవేదన**

**అమ్మను పరభాషలో పిలిస్తే శవంతో సమానం,మాతృభాష ప్రాధాన్యతపై ఉద్ఘాటన**

**తక్షణ ఆహారంతో నిరంతర రోగాలు.. పాశ్చాత్య సంస్కృతిపై యువతకు దిశానిర్దేశం**

**క్రమశిక్షణే అత్యున్నత పదవులకు సోపానం, తన రాజకీయ ప్రస్థానాన్ని ద నెమరువేసుకున్న వెంకయ్య నాయుడు.**





**విజేత ఖమ్మం ప్రతినిధి :** మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని అద్భుతమైన వక్త, రచయిత, కవి, ప్రజాస్వామ్యవాది, గొప్ప దేశభక్తుడు అని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు కొనియాడారు. ఆదివారం ఖమ్మంలో జరిగిన వాజ్‌పేయి శతజయంతి పుస్తకావిష్కరణ సభలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవుల కోసం పీఠాల కోసం వాజ్‌పేయి ఎప్పుడూ రాజీపడలేదని, ఓటమిని సైతం అత్యంత హుందాగా స్వీకరించిన గొప్ప వ్యక్తిత్వం ఆయన సొంతం అని స్పష్టం చేశారు. స్వచ్ఛమైన మనసుతో దేశ సేవ చేయాలని ఆకాంక్షించిన గొప్ప నాయకుడు ఆయన అని ప్రశంసించారు. వాజ్‌పేయి హయాంలోనే దేశవ్యాప్తంగా స్వర్ణ చతుర్భుజి రహదారుల నిర్మాణం, గ్రామీణ రహదారుల అనుసంధానం, సమాచార ప్రసార రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని గుర్తుచేశారు. ప్రపంచ దేశాల ఆంక్షలను ఏమాత్రం లెక్కచేయకుండా రాజీలేని ధోరణితో పోఖ్రాన్ అణు పరీక్షలు నిర్వహించిన ధీశాలి వాజ్‌పేయి అని ఉద్ఘాటించారు. దేశంలో ఒకే విధానం ఉండాలనే శ్యామప్రసాద్ ముఖర్జీ ఆశయాలకు అనుగుణంగా కాశ్మీర్‌లో కల్పిస్తున్న ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేయడం ఒక గొప్ప చారిత్రక ఘట్టం అని అభివర్ణించారు. వాజ్‌పేయి పాలనా దక్షత, నిస్వార్థ సేవ నేటి తరానికి ఆదర్శం కావాలని ఆకాంక్షించారు. గతంలో జనసంఘ్, కమ్యూనిస్ట్, కాంగ్రెస్, స్వతంత్ర పార్టీ వంటి రాజకీయ పక్షాలకు ఒక నిర్దిష్టమైన సిద్ధాంతం ఉండేదని, నేటి రాజకీయాల్లో ఆ సిద్ధాంతాలు పూర్తిగా లోపించాయని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు కేవలం అవకాశవాదంతో పక్షాలు మారుతున్నారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. కులము కన్నా గుణము మిన్న అని స్పష్టం చేస్తూ రాజకీయాల్లో కులం, ధనం, మతం, నేరచరిత్ర ఆధారంగా కాకుండా నాయకుడి వ్యక్తిత్వం, సామర్థ్యం, యోగ్యత, ప్రవర్తన చూసి ప్రజలు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ప్రలోభాలకు లొంగకుండా సరైన నాయకులను ఎన్నుకున్నప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని సూచించారు. ప్రస్తుత ప్రసార మాధ్యమాలు కేవలం వివాదాలకు ఇస్తున్న ప్రాధాన్యత సమాజానికి మేలు చేసే మంచి విషయాలకు ఇవ్వడం లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. సమాజంలో మంచిని ప్రోత్సహించే బాధ్యత పత్రికలదే అని హితవు పలికారు. విలువలతో కూడిన రాజకీయాలు మాత్రమే దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించగలవని ఆయన విశ్లేషించారు. ప్రతి ఇంట్లో పిల్లలు తప్పనిసరిగా మాతృభాషలోనే మాట్లాడాలని స్పష్టం చేశారు. పరభాషా పదమైన అమ్మను సూచించే ఆంగ్ల పదం వాడితే వస్తుప్రదర్శనశాలలో పెట్టే శవం అని అర్థం వస్తుందని, అమ్మ, నాన్న అని పిలవడంలో ఉన్న కమ్మదనం ఆంగ్ల పదాల్లో ఏమాత్రం లేదని చురకలంటించారు. ఇతర భాషలు నేర్చుకోవద్దు అనడం లేదని, ప్రాధాన్యత మాత్రం కచ్చితంగా ముందు మాతృభాషకే ఇవ్వాలని సూచించారు. మాతృభాష కళ్లు లాంటిదని, పరభాష కళ్లద్దాలు లాంటిదని విశ్లేషించారు. హిందుత్వం అంటే ఒక ఇరుకైన మతం కాదని, ఎవరినీ ద్వేషించని ఒక గొప్ప జీవన విధానం, అత్యంత విశాలమైన సంస్కృతి అని ఆయన వివరించారు. భారతదేశం ఒకప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అత్యధిక వాటాను కలిగి ఉండి విశ్వగురువుగా వెలుగొందిందని, మన దేశం సుదీర్ఘ చరిత్రలో ఎప్పుడూ ఇతర దేశాలపై దండెత్తలేదని గుర్తు చేశారు. భారతీయ సనాతన ధర్మం సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని కోరుకుంటుందని ఉద్ఘాటించారు. తాత్కాలిక రుచుల కోసం పాశ్చాత్య ఆహారపు అలవాట్లకు బానిసలైతే భవిష్యత్తులో నిరంతరం దీర్ఘకాలిక రోగాల బారిన పడక తప్పదని యువతను హెచ్చరించారు. తక్షణమే తయారయ్యే ఆహారం తింటే నిరంతర రోగాలు వస్తాయని, సహజసిద్ధమైన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. నిత్యం యోగా, సూర్య నమస్కారాలు చేయడం ద్వారా శారీరక ధారుడ్యాన్ని పెంచుకోవాలని కోరారు. ఆధునిక సాంకేతికత ఎంత పెరిగినా కృత్రిమ మేధస్సుకు మానవ మేధస్సు, భావోద్వేగాలు ఉండవని, దాని పరిమితులు తెలుసుకొని వాడుకోవాలని తెలిపారు. సమాచార సాంకేతికతను మానవళి అభివృద్ధి కోసం వాడుకోవాలి తప్ప వినాశనానికి కాదని స్పష్టం చేశారు. పిల్లలు దూరదర్శిని, చరవాణులు విపరీతంగా చూడటం వల్ల అనేక అనర్థాలు వస్తాయని, వాటి వాడకాన్ని కచ్చితంగా నియంత్రించాలని తల్లిదండ్రులకు సూచించారు. శారీరక శ్రమ లేకపోవడం వల్లే అనేక రుగ్మతలు దరిచేరుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తన జీవితం ఒక సాధారణ రైతు కుటుంబం నుండి ప్రారంభమైందని, చిన్న వయసులో ఆటలు ఆడటానికి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శాఖకు వెళ్ళడం ద్వారా తనలో క్రమశిక్షణ, దేశభక్తి మొలకెత్తాయని ఆయన తన గతాన్ని నెమరువేసుకున్నారు. వాజ్‌పేయి, అద్వానీ లాంటి గొప్ప నాయకుల మార్గదర్శకత్వంలో పనిచేశానని తెలిపారు. సాధారణ రాజకీయ కార్యకర్త స్థాయి నుండి మంత్రిగా, జాతీయ అధ్యక్షుడిగా, అత్యున్నతమైన భారత ఉపరాష్ట్రపతి పదవిని అధిరోహించానంటే దానికి ప్రధాన కారణం కేవలం క్రమశిక్షణ, వ్యవస్థ అందించిన ప్రోత్సాహమే అని వినయంగా తెలియజేశారు. నిరంతరం నేర్చుకునే తపన ఉంటే ఎంతటి ఎత్తైనా ఎదగవచ్చని, యువత కూడా అదే బాటలో నడవాలని ఆయన దిశానిర్దేశం చేశారు. పత్రికా విలేకరులు కూడా సమాజ హితం కోరే వార్తలు రాయాలని కోరారు. ఇటువంటి అద్భుతమైన కార్యక్రమాన్ని ఖమ్మం పట్టణంలో ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారపు రాజు రామచంద్రరావు మాట్లాడుతూ నేటి రాజకీయ వాతావరణంపై ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయిని అన్ని రాజకీయ పక్షాల నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. వాజ్‌పేయి మాటలు, ప్రసంగాల స్ఫూర్తితో ఎంతో మంది యువత రాజకీయాల్లోకి, సాహిత్యంలోకి వచ్చారని తెలిపారు. నాడు దూరదర్శన్‌లో వాజ్‌పేయి ప్రసంగాలను ప్రజలు ఎంతో ఆసక్తిగా చూసేవారని గుర్తుచేశారు. ఒక ప్రతిపక్ష నాయకుడిగా, చట్టసభల సభ్యుడిగా, ప్రధానమంత్రిగా ఎలా ఉండాలో వాజ్‌పేయి దేశానికి చూపించారని రామచంద్రరావు కొనియాడారు. తాను శాసనమండలి సభ్యుడిగా ఎన్నికైనప్పుడు సభలో అసభ్య పదజాలం వాడకూడదని, సభా వేదిక వద్దకు వెళ్లకూడదని వెంకయ్య నాయుడు, వి. రామారావు తనకు సూచించారని తెలిపారు. నేటి రాజకీయాల్లో ఆరోగ్యకరమైన విమర్శలకు బదులు బూతులు మాట్లాడుతున్నారని విమర్శించారు. శాసనసభలలో వస్తువులు పగులగొట్టడం, బట్టలు చించుకోవడం లాంటివి చేస్తున్నారని, తెలంగాణలో ఈ బూతుల సంస్కృతి పోవాలని హితవు పలికారు. వాజ్‌పేయి ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో అప్పటి ప్రధాని పి.వి. నరసింహారావు కాశ్మీర్ సమస్యపై మాట్లాడేందుకు ఆయనను ఐక్యరాజ్యసమితికి పంపడం మన దేశ ప్రజాస్వామ్య గొప్పతనానికి నిదర్శనం అని ప్రశంసించారు. వాజ్‌పేయి ఒక గొప్ప కవి అని, ఆయన రాసిన గీతాలను ప్రముఖ గాయకుడు జగ్జీత్ సింగ్ పాడారని గుర్తుచేశారు. కవితా సంకలనాన్ని తీసుకువచ్చిన ఖమ్మం వాసి వెంకటేశ్వరరావును ప్రత్యేకంగా అభినందించారు. వాజ్పేయి శతజయంతి ఉత్సవ కమిటీ జిల్లా అధ్యక్షులు దుద్దుకూరి వెంకటేశ్వరరావు, మందడపు ప్రభాకర్ రెడ్డి, లతోపాటు కార్యక్రమంలో సామాజిక సమరసత జాతీయ కళా విభాగం కన్వీనర్, రిటైర్డ్ ప్రొఫెసర్ అప్పల ప్రసాద్ జి, ప్రొఫెసర్ కసిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ మంత్రి , కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ , భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకి భాస్కరరావు జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల వనదుర్గాదేవిని దర్శించుకున్న రిజిస్ట్రార్ ఆఫ్ కో ఆపరేటివ్ సొసైటీస్ కమీషనర్ రాహుల్ రాజ్

**మహిమాణిత్వం ఏడుపాయల క్షేత్రం**

**దుర్గమ్మ ఆశీస్సులతో ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలి**

**ఆకాంక్షించిన రాహుల్ రాజ్**

**విజేత,పాపన్నపేట :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఏడుపాయల వనదుర్గాభవానీ మాతను తెలంగాణ రాష్ట్ర రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ కమీషనర్ రాహుల్ రాజ్ కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి వీరేశం, అర్చకులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. వనదుర్గాదేవి ఆలయ గర్భాలయంలో అమ్మవారిని దర్శించుకుని కుంకుమార్చన, విశేష పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అమ్మవారి అనుగ్రహాన్ని అందజేశారు. ఆలయ మర్యాదలతో రిజిస్ట్రార్, కమీషనర్ రాహుల్ రాజ్ దంపతులను ఆలయ ఈఓ వీరేశం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ కోఆపరేటివ్ సొసైటీ కమిషనర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గ భవాని అమ్మవారి ఆలయం ఎంతో చారిత్రాత్మక ఆలయంగా ప్రసిద్ధికెక్కిందని, భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి దర్శనానికి విచ్చేస్తారని పేర్కొన్నారు. భక్తుల కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతుందని, అత్యంత మహిమాన్విత క్షేత్రం ఏడు పాయల అన్నారు. వనదుర్గా భవాని అమ్మవారి ఆశీస్సులతో జిల్లాలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కమిషనర్ రాహుల్ రాజ్ ఆకాంక్షించారు. మహాశివరాత్రి సందర్భంగా జరిగిన ఏడు పాయల జాతరను ప్రశాంతంగా పూర్తిస్థాయిలో విజయవంతం చేశామన్నారు. లక్షలాది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా



జాతర విజయవంతానికి సమిష్టి కృషి, సమన్వయంతో అత్యంత చురుకుగా పనిచేసిన జిల్లాలోని వివిధ శాఖల అధికారులకు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కు రాహుల్ రాజ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# వైభవంగా "అక్షరాల తోవ "సాహితీ సంస్థ ఎనిమిదవ వార్షికోత్సవ వేడుకలు

**సమాజ చైతన్యానికి సాహిత్యం దోహదం,ప్రముఖ సాహితీవేత్త మువ్వా శ్రీనివాసరావు**

**కథ, కవిత, వక్తృత్వ పోటీల విజేతలకు పురస్కారాల ప్రదానం.**







**విజేత ఖమ్మంప్రతినిధి :** సమాజ చైతన్యానికి సాహిత్యం దోహదం చేస్తుందని ప్రముఖ సాహితీవేత్త మువ్వా శ్రీనివాసరావు పేర్కొన్నారు. 'అక్షరాలతోవ' సాహితీ సంస్థ ఎనిమిదవ వార్షికోత్సవం ఖమ్మం లోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆదివారం 'అక్షరాలతోవ' నిర్వాహకులు నామా పురుషోత్తం అధ్యక్షతన జరిగింది. తొలుత కథలు, కవితలతో ప్రచురించిన పుస్తకాన్ని, జూలూరుపాడు మండలం పాపకొల్లు ఉన్నత పాఠశాల విద్యార్థి గార్లపాటి కృష్ణ మనోహర్ రచించిన 'ప్రకృతి సాయం' కథల పుస్తకాన్ని మువ్వా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,ఎనిమిది ఏండ్లుగా అక్షరాలతోవ సాహితీసేవ చేయడం అభినందనీయమన్నారు. ఏటేటా పోటీలు నిర్వహిస్తూ కవులను, రచయితలను ప్రోత్సహిస్తున్న అక్షరాలతోవను అభినందిస్తున్నానన్నారు. విద్యార్థులలో సాహితీ బీజాలు నాటడం, వారిలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు పోటీలు నిర్వహించడం, బాల సాహిత్యం పట్ల అక్షరాలతోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమల్ల ఉపేందర్‌కున్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. పోటీలు నిర్వహించడమే కాదు, విజేతలైన కవుల, రచయితల రచనలను ఏటేటా పుస్తకంగా వెలువరించడం గొప్ప విషయంగా భావిస్తున్నానన్నారు. సమాజ వికాసానికి అక్షరాలతోవ చేస్తున్న సాహితీ సేవకు సాహితీవేత్తలందరూ ప్రోత్సాహం అందించాలన్నారు. అనంతరం ప్రముఖ రచయిత్రి వురిమళ్ల సునంద మాట్లాడుతూ... కవిత్రయం చేస్తున్న సాహితీ సేవను అభినంస్తున్నానని, వారికి ప్రోత్సాహంగా తానెప్పుడూ ఉంటానని పేర్కొన్నారు. పరిశ సీతారత్నం ట్రస్టు వ్యవస్థాపకులు పరిశ పుల్లయ్య మాట్లాడుతూ.. ఎలాంటి లాభాపేక్ష లేకుండా సాహితీ సేవ చేస్తున్న నిర్వాహకులను అభినందిస్తున్నానన్నారు. మునుముందు కూడా వారికి తన ప్రోత్సాహం ఉంటుందన్నారు. ప్రముఖ కథా రచయిత మంత్రిప్రగడ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. అక్షరాలతోవ ద్వారా ఎంతోమంది కవులు గుర్తింపు పొందారని, వారిలో తానొకరినని పేర్కొన్నారు. ప్రముఖ రచయిత్రి తాళ్లూరి లక్ష్మి, బాల సాహితీవేత్త సయ్యద్ షఫీ, పొత్తూరి సీతారామారావు, నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ ప్రసంగించారు. అనంతరం అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన కథల పోటీల విజేతలైన ఎనుగంటి వేణుగోపాల్, పొత్తూరు సీతారామరాజు, డాక్టర్ జడ సుబ్బారావు, మంత్రిప్రగడ శ్రీనివాసరావు లకు అక్షరాలతోవ నగదు పురస్కారాన్ని అందించారు. ఆదివారం అక్షరాభిషేకం పేరుతో వారం వారం నిర్వహించిన కవితా పోటీల విజేతలను ఘనంగా సన్మానించారు. వార్షికోత్సవం సందర్భంగా. పలు పాఠశాలల్లో నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు మెమొంటో, సర్టిఫికెట్ అందజేసి సన్మానించారు. జిల్లాలో కళా రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న కళాకారులు, గాయకులు మూసా, పాగి వెంకన్న, మొగిలి గుణకర్, కెవి చారి, నాగసాయి, మోదుగు గోవింద్, సదానందం, స్వప్నలకు మెమోంటో అందజేసి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో అక్షరాలతోవ నిర్వాహకులు దాసరోజు శ్రీనివాస్, రాచమల్ల ఉపేందర్, ప్రముఖ కవులు దిలావర్, పోతగాని సత్యనారాయణ, కన్నెగంటి వెంకటయ్య, గద్దపాటి శ్రీనివాస్, ఐనాల సైదులు, ధరణికోట రమేష్, ఎం.వి రమణ, దేవయ్య, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, కోంద్రు బ్రహ్మం, రేళ్ళ శ్రీనివాస్, పెద్దోజు నరేష్, ఇబ్రహీం నిర్గుణ్, పలువురు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధి రంగాలపై దృష్టి సారించాలి



**గ్రేహౌండ్స్ ఎస్పీ వెంకటేశ్వర్లు**

**విజేత చేవెళ్ల :** యువత ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురుచూడకుండా స్వయం ఉపాధి రంగాలపై దృష్టి సారించి ఆర్థికంగా ఎదగాలని గ్రేహౌండ్స్ ఎస్పీ వెంకటేశ్వర్లు సూచించారు. చేవెళ్లలో యువకులు మల్లేష్ యాదవ్, రమేష్ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీరామ కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్స్ స్టోర్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో యువత వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెరుగుతున్న నేపథ్యంలో కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్స్ వంటి సహజ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉందని పేర్కొన్నారు. నాణ్యమైన ఉత్పత్తులు అందిస్తూ వినియోగదారుల విశ్వాసాన్ని సంపాదిస్తే వ్యాపారంలో విజయాన్ని సాధించవచ్చని తెలిపారు. స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరిగే విధంగా యువ పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో భాజపా చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అతెల్లి అనంతరెడ్డి, చన్ వెల్లి సర్పంచి ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శివానంద తదితరులు పాల్గొన్నారు.

# గణపురం నుండి హైదరాబాద్ బస్సు సర్వీసును సద్వినియోగించుకోవాలి



**విజేత,గణపురం :** గణపురం మండల కేంద్రం నుండి హైదరాబాద్ వెళ్ళుటకు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు చొరవతో పరకాల డిపో మేనేజర్ గణపురం నుండి హైదరాబాదుకు బస్సు సర్వీసును ప్రారంభించడం జరిగింది.ఈ బస్సు సర్వీసును ప్రతిరోజు ఉదయం 5:00 గంటలకు గణపురం బస్టాండు నుండి వయా గాంధీ నగర్ క్రాస్ నుండి హైదరాబాదుకు వెళ్తుందని మరల సాయంత్రం 7: 30 నిమిషాలకు హనుమకొండ నుండి గణపురం వస్తుంది.ఈ బస్సు సర్వీస్ 02-03-2026 సోమవారం నుంచి నడుస్తుంది కావున పరిసర ప్రజలు అందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని మహాలక్ష్మి పథకం కూడా వర్తిస్తుందని గణపురం గ్రామ సర్పంచ్ కటుకూరి రాధిక శ్రీనివాస్ లు మండల ప్రజలకు తెలియజేశారు.

# మార్చి 7 ఛలో హైదరాబాద్ ను విజయవంతం చేయండి

**కేంద్ర ప్రభుత్వ మెమో 57, రాష్ట్ర హై కోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలి**

**ఉద్యోగ ఉపాధ్యాయ పాత పెన్షన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్**



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రభుత్వం పాత పెన్షన్ అమలు చేయాలని ఈనెల 7 న ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించి ఇందిరా పార్కు దగ్గర మహా విజ్ఞాపన సభ ను నిర్వహిస్తున్నామని, దీనికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల 2003 ఉద్యోగ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఉద్యోగ ఉపాధ్యాయ పాత పెన్షన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ కోరారు. ఆదివారం కేర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2003 ఉద్యోగ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ మెమో 57 ఆధారంగా ఇటీవల రాష్ట్ర హై కోర్టు తీర్పును అమలు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలన్నారు. ఇప్పటికే దేశంలోని దాదాపు సగం రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వ మెమో ను అనుసరిస్తూ పాత పెన్షన్ విధానాన్ని తమ ఉద్యోగులకు వర్తింపజేశాని, ప్రక్క రాష్ట్రం ఒకే నోటిఫికేషన్ ద్వారా నియామకమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో కూడా పాత పెన్షన్ కు సంబంధించిన ప్రక్రియ కొనసాగుతుందని, మన రాష్ట్రంలో కూడా ప్రభుత్వం పాత పెన్షన్ అమలు చేయాలని పిలుపునిచ్చారు. మార్చి 7న జరిగే కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు, ఉద్యోగ జేఏసి నాయకులు, ప్రొఫెసర్ కోదండరామ్ పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో 2003 ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం నాయకులు కనకపురం రవిందర్, పరమేశ్వర్, శ్రీహరి, రాజ్ కుమార్, ప్రవీణ్ రెడ్డి, మాణిక్యం, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని యూవకుడు ఆత్మహత్య



**విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమరం భీం జిల్లా రెబ్బెన మండలం రాజారాం గ్రామానికి చెందిన పూదరి కిరణ్ వయసు (32) శనివారం రాత్రి తన ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు. బాధితుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# సెంట్రల్ లైటింగ్ తారు రోడ్డు పనులు పూర్తి చేయండి "సారూ"

**చొప్పదండి లో దుమ్ము, ధూళితో అనారోగ్య బారిన పడుతున్న ప్రజలు**

**నాలుగేళ్లయినా ఏళ్లయిన పూర్తికాని వైనం..**



**విజేత చొప్పదండి :** చొప్పదండి పట్టణంలోని సెంట్రల్ లైటింగ్ తో పాటు రోడ్డు వెడల్పు పనులుపూర్తికాకుండా మధ్యలోనే అర్థరాంతంగా ఆగిపోయయి. దీంతో ప్రజలు దుమ్ము, ధూళితో అనారోగ్య బారిన పడుతున్నారు. నియోజకవర్గంలోనీ పలు గ్రామం లకు చెందిన ప్రజలు రైతులు నిత్యం చొప్పదండి కి పలు పనుల నిమిత్తశీ వాహనాలపై వస్తుంటారు. కరీంనగర్ మంచిర్యాల రహదారిపై ప్రతిరోజూ వందలాది వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. దీంతో రోడ్డుపై దుమ్ము, ధూళి ఎక్కువై రోడ్డు పక్కనగల షాపుల వ్యాపారవేత్తలు, పాఠశాల విద్యార్థులు, ప్రజలు, ప్రయాణికులు అనారోగ్య బారిన పడుతున్నారు, వస్త్ర వ్యాపారం హోటల్లు బేకరీ లు నడిపెంచే షాప్ ల యజమానులు సైతం దుమ్ము తో నిండే వస్తువులను, ప్రజలు తినే తినుబండరాలను,తమ ఆరోగ్యం లను కాపాడు కోలేక పోతున్నామని వాపోతున్నారు . ఈ రహదారిపై ప్రయాణించాలంటే సాహసం చేయాల్సిందే. ఎవరు అనారోగ్యం బారిన పడక ముందే సెంట్రల్ లైటింగ్ తారు రోడ్డు పనులు పూర్తి చేయాలని గ్రామస్తులు , పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## నేతకాని సంస్కృతి - చరిత్ర డాక్యుమెంటేషన్ కమిటీ కో కన్వీనర్ గా గోగు సాయి ప్రకాష్ నేతకాని



**విజేత, పినపాక :** మన నేతకాని (పద్మపులిందులు) జాతి ఘనమైన చరిత్రను, సంస్కృతిని భావితరాలకు అందించే లక్ష్యంతో తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఏజెన్సీ నేతకాని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాడి ఈశ్వర్ నేతకాని లక్ష్యానికి అనుబంధంగా ' నేతకాని (పద్మపులిందులు) సంస్కృతి – చరిత్ర డాక్యుమెంటేషన్ కమిటీ' ని ఏర్పాటు చేయడం జరిగింది." ఇట్టి కమిటీ కో కన్వీనర్ గా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం తాటిగూడెం గ్రామానికి చెందిన గోగు సాయి ప్రకాష్ నేతకాని ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు . ఈ సందర్భంగా గోగు సాయి ప్రకాష్ నేతకాని మాట్లాడుతూ నేతకాని (పద్మపులిందులు, కొండ జాతి వీరులు, అడవి బిడ్డల) చరిత్రను వెలికితీసి డాక్యుమెంటరీ తయారుచేసి నా కులస్తులకు, ప్రభుత్వానికి సమర్పించే మహోన్నతమైన అవకాశం కల్పించిన జాడి ఈశ్వర్ నేతకాని కి , నేతకాని సంఘం టీమ్ సభ్యులకు మరియు నేతకాని ప్రజలకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాము. నాకు ఇచ్చినటువంటి బాధ్యతను కులం పై బాధ్యతతో పూర్తి చేస్తానని, జాడి ఈశ్వర్ నేతకాని గారి అడుగుజాడల్లో నడుస్తూ, కుల పెద్దల సహకారంతో డాక్యుమెంటేషన్ పూర్తి చేస్తానని, కుల సంఘాలకతీతంగా అందరిని కలుపుకుని ముందుకు నడుస్తానని హామీ ఇస్తున్నానని కులస్తులకు, సంఘం నాయకులకు ఈ సందర్భంగా తెలిపారు.

## గొడిశాల రామనాథం జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం






**విజేత, పినపాక :** పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం జన్మదిన వేడుకలు ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు రామనాథం కి శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన ఆరోగ్యంగా, దీర్ఘాయుష్షుతో ప్రజాసేవలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏడూళ్ళ బయ్యారం సర్పంచ్ వాగబోయిన చంద్రావు , ఉప్పాక సర్పంచ్ మట్ట బాబురావు , ఉప్పాక ఉప సర్పంచ్ రామ్మోహన్ రావు పోతిరెడ్డి పాలెం సర్పంచ్ వాగబోయిన నాగ కుమారి, సీతారాంపురం సర్పంచ్ సనప అనిత , భూపాలపట్నం సర్పంచ్ తోలెం స్వప్న , గుట్టయ్య , పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ యువజన సంగం అధ్వర్యంలో వైస్ చైర్మన్ కు ఘన సన్మానం



**విజేత చొప్పదండి :** చొప్పదండి మునిసిపాలిటీలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో 14వ వార్డు నుండి కౌన్సిలర్గా ఘన విజయం సాధించి వైస్ చైర్మన్ గా కూడా ఎన్నికైన గౌడ జాతి ఆణిముత్యం పేరుమాండ్ల మానస గంగయ్య గౌడ్ ను చొప్పదండి గౌడ సంఘం భవనంలో గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో శాలువాలు కప్పి మేమెంటోను అందించి ఘనంగా సన్మానించారు ఈ సన్మాన కార్యక్రమంలో గౌడ యువజన సంఘం యువకులు పాల్గొన్నారు


## భద్రాచల రామయ్యకు గొటితో కొట్టి తలంబ్రాలు



**విజేత, గణపురం :** గణపురం మండలం ధర్మారావుపేట గ్రామంలో భద్రాచల రామయ్యకు భక్తితో గోటితో కోటి తలంబ్రాల కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శ్రీ రామదాసు సేవ సమితి ఆధ్వర్యంలో మొదలైన ఈ కార్యక్రమానికి 21 రోజులు పూర్తయ్యాయని జిల్లా బాద్యులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు. గత సంవత్సరాల నుంచి భద్రాచలం సీతారాముల కల్యాణానికి గోటితో కోటి తలంబ్రాలు పంపిస్తున్నారు. ఈ సంవత్సరం భుపాలపల్లి జిల్లాతో పాటు హన్మకొండ, ములుగు జిల్లాల నుంచి కూడా భారీగా చేపట్టారు. ప్రతిరోజూ భక్తులు సమిష్టిగా భక్తిభావంతో తలంబ్రాలు సాగిస్తున్నారు. శ్రీ రామదాసు సేవ సమితి, శ్రీ రామదాసు భజన మండలి సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమం భక్తులలో ఆనందాన్ని మేల్కొందింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆరెందాల లలిత శంకరయ్య, సేవ సమితి అధ్యక్షులు బెనికి రాజేందర్, ఉపాధ్యక్షులు పనికెలా శివకృష్ణ, భజన మండలి అధ్యక్షులు ఆకుల దామోదర్, ఉపాధ్యక్షులు దూలం శంకర్, మహిళా సేవ సమితి అధ్యక్షులు పనికేలా వసంత, ఉపాధ్యక్షులు జీడీ స్వర్ణలత, సమితి సభ్యులు గందే శ్రీనివాస్, సింగం రాజవిరు, పాలకుర్తి సాంబయ్య, దూలం రమేష్, నారగని రమ, కరుణ, కడారి సూరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్ళ లో భూపాలపల్లి ఎస్ఐ దంపతుల పూజలు





**విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో భూపాలపల్లి ఎస్ ఐ మచ్చ సాంబమూర్తి సుచరిత దంపతులు తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు నాగరాజు ఎస్ఐ దంపతులను కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

## జాతీయ సేవా రత్న అవార్డుకు ఎంపిక




### చిన్న వయసు లోనే సేవా కార్యక్రమాలు చేస్తున్న యువకుడు క్రిష్ణ మోహన్

### జాతీయ కార్యాలయంలో అవార్డు ఎంపిక పత్రాన్ని పామెన వార్డు నాయకులు శ్రేయోభిలాషుల మధ్య అందుకున్న క్రిష్ణ మోహన్

**విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన వార్డుకు చెందిన క్రిష్ణ మోహన్ ముదిరాజ్ చిన్న వయసు నుంచే పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. ఆయన చేపట్టిన సేవా కార్యక్రమాలను గుర్తించి బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతిష్ఠాత్మక 'జాతీయ సేవా రత్న' అవార్డుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా అవార్డు ఎంపిక పత్రాన్ని హైదరాబాద్‌లోని జాతీయ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో క్రిష్ణ మోహన్ ముదిరాజ్ అందుకున్నారు. ఈ సందర్భంగా నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ, సమాజంలో వివిధ రంగాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మట్టిలో మాణిక్యాలను వెలికితీసి, వారి సేవలను గుర్తించి అవార్డులతో ప్రోత్సహించడం అకాడమీ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఇలాంటి గుర్తింపులు మరింత యువతను సమాజ సేవ వైపు ప్రేరేపిస్తాయని అన్నారు. కాగా, మార్చి 15న తిరుపతిలో నిర్వహించనున్న అల్ ఇండియా బహుజన రైటర్స్ కాన్ఫరెన్స్ లో అందించనున్న అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో క్రిష్ణ మోహన్ ముదిరాజ్‌కు జాతీయ సేవా రత్న అవార్డును ఘనంగా ప్రదానం చేయనున్నట్లు నల్లా రాధాకృష్ణ వెల్లడించారు. సామాజిక సేవ చేయాలనే సంకల్పంతో సేవలు అందిస్తున్న వారిని బహుజన సాహిత్య అకాడమీ గుర్తిస్తూ ప్రతీ ఏటా ప్రత్యేక అవార్డుల కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికీ 22 దేశాల్లో కూడా బహుజన సాహిత్య అకాడమీ విస్తరించిందని ఇది హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. అవార్డు ఎంపిక పత్రాన్ని అందుకునే కార్యక్రమంలో చేవెళ్ళ మున్సిపల్ 8 వార్డు కౌన్సిలర్ దావలగారి గోపాల్ రెడ్డి అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర గోపాల్ లు వేదికపై జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ తో పాటుగా వేదిక పై పాల్గొన్నారు. క్రిష్ణ మోహన్ సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమని కౌన్సిలర్ గోపాల్ రెడ్డి కొనియాడారు.

## బీసీ సదస్సుకు హాజరైన ప్రొఫెసర్ కోదండరాం

**విజేత ఖమ్మం ప్రతినిధి :** తెలంగాణ జన సమితి పార్టీ ఖమ్మం కమిటీ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఖమ్మం నగరంలోని స్థానిక టీటీడీసీ భవన్లో జరిగిన బీసీ సదస్సుకు తెలంగాణ జన సమితి పార్టీ అధినేత ప్రొఫెసర్ కోదండరాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు వారితోపాటు రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి నిజ్జన రమేష్ హాజరయ్యారు, ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం గారు మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్ అనేది న్యాయమైన డిమాండ్ అని ఎక్కువ జనాభా కలిగి వెనుకబడినటువంటి బీసీ వర్గాలకు రిజర్వేషన్ కల్పించడం ద్వారా వారు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా,అభివృద్ధి చెందటానికి బీసీ రిజర్వేషన్ అనేది దోహదపడుతుందని భారత రాజ్యాంగం ప్రతిపాదించినటువంటి ప్రజాస్వామ్యం ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం కానీ మెజారిటీగా ఉన్న వర్గాలు సామాజిక ఆర్థిక రంగాలలో పేర్కొని పోయిన అసమానతల కారణంగా ఇప్పటికీ చట్టసభల్లో పాలనలో న్యాయ సమ్మతమైన ప్రాతినిధ్యాన్ని పొందలేకపోయారని ఈ అన్యాయాన్ని సరిదిద్దే బాధ్యతను రాజ్యాంగం పాలకులకు ఇచ్చిందని గుర్తు చేశారు,కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ను 9వ షెడ్యూల్లో చేర్చి పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు, సమావేశ అనంతరం భూదాన్ భూమిని పరిశీలించటం జరిగింది, భూదాన్ బాధితులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు,సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం ప్రతి వ్యక్తికి సొంత ఇల్లు అనేది స్వేచ్ఛ హక్కు అని ఆ హక్కును హరించే అధికారం ఎవరికి లేదని ప్రభుత్వ అధికారులు భూదాన్ బాధితులను సమాచారం లేకుండా అకస్మాత్తుగా ఖాళీ చేయించడం అనేది సరైనది కాదని భూదాన్ బాధితుల సమస్యలపై త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి చర్చిస్తానని భూదాన్ బాధితులకు హామీ ఇచ్చారు, భూధాన్ సమస్యపై కలసి వచ్చే శక్తులను




మరియు బాధితులను కలుపుకొని జిల్లా పార్టీ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసి ఆ కమిటీ భూధాన్ సమస్యపై విధి విధానాలను సేకరించిన తర్వాత అందరూ కలిసి ముఖ్యమంత్రి కి కలిసి మెమొరండం ఇద్దామని ఆ కమిటీ బాధ్యతలను జిల్లా పార్టీ అధ్యక్షులు షేక్ సర్దార్ హుస్సేన్,మరియు ప్రధాన కార్యదర్శి జంగిపల్లి రవి, ముందుండి ఈ సమస్యపై పోరాడి భూదాన్ బాధితులకు అండగా ఉండాలని సూచించారు, ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా మాజీ అధ్యక్షులు కూరపాటి రంగరాజు,తెలంగాణ జన సమితి చిర్ర రవి,పార్టీ సీనియర్ నాయకులు నూనె భాస్కరరావు, ఫీట్ల స్వర్ణకుమార్,షేక్ మహబూబ్ పాషా, కళాకారులు మరియు గాయకులు షేక్ ఫకృద్దీన్,పమ్మి రవి, అడ్వకేట్ నజీమా,లోడంగి సత్యనారాయణ, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు జగదీష్, దేవల్ల నాగేశ్వరరావు, బీసీ ఫెడరేషన్ కులాల రాష్ట్ర అధ్యక్షులు షేక్ బాషా, సంతోష్, ముల్లంగి పద్మ, లక్ష్మణాచారి, జానీ బేగం, పోలూరి రాము, మరియు బీసీ సంఘాల నాయకులు మరియు వివిధ పార్టీల బీసీ నాయకులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి ఇతరులకి ప్రాణదాతగా ఉండండి శంభీపూర్ క్రిష్ణ

**విజేత, దుండిగల్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సామాజిక సేవా కార్యక్రమాలు మరింత వేగం పొందుతున్నాయి. దుండిగల్ సర్కిల్ పరిధిలోని బౌరంపేట్ 295 డివిజన్‌లో సింధు పార్సల్ సర్వీస్ ఆధ్వర్యంలో, డా నిఖిల్ నూతక్కి మెమోరియల్ ట్రస్ట్ మరియు కిమ్స్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య మరియు రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రక్తదానం అనేది కేవలం దానం మాత్రమే కాదు, అది ప్రాణాలను కాపాడే అత్యంత విలువైన సేవ. పది నిమిషాల సమయం కేటాయించడం ద్వారా ముగ్గురు ప్రాణాలను రక్షించవచ్చు. ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, ప్రసూతి సమస్యలు మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి రక్తం అత్యవసరం అవుతుంది" అని పేర్కొన్నారు. అలాగే రక్తదానం పూర్తిగా సురక్షితమైనదని, వైద్యుల పర్యవేక్షణలో నిర్వహించబడే ఈ ప్రక్రియ



ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో సేవాభావం పెంపొందించేందుకు ఇటువంటి శిబిరాలు ఎంతో అవసరమని అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో పలువురు ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించగా, అనేకమంది యువత రక్తదానం చేసి తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్,



మాజీ కౌన్సిలర్లు బెంబడి బుచ్చిరెడ్డి, పల్పనూరి విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు పల్పనూరి పద్మారెడ్డి, చింతా వెంకటేష్, భూపాల్ ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్, బాలకృష్ణ తదితరులు పాల్గొని శిబిరానికి మద్దతు తెలిపారు.

## పోలీస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, పోలీస్ గృహ భవనాలను ప్రారంభించిన రాష్ట్ర డిజిపి







### నివారణాత్మక పోలీసింగ్‌పై దృష్టి: తెలంగాణ రాష్ట్ర డీజిపి శివధర్ రెడ్డి.

### సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, మాదకద్రవ్యాల మూలాలపై దృష్టి, సరిహద్దు రాష్ట్రాల నుంచి ఇసుక అక్రమ రవాణా పూర్తిస్థాయిలో కట్టడి.

**విజేత ఖమ్మం ప్రతినిధి :** నివారణాత్మక పోలీసింగ్‌పై దృష్టి సారించాలని తెలంగాణ రాష్ట్ర డీజిపి బి. శివధర్ రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లాలో పర్యటన సందర్భంగా ఆదివారం పోలీస్ హెడ్ క్వార్టర్స్ కు చేరుకున్న రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి ముందుగా సాయిధ పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. మల్టీ జోన్ ఐజిపీ చంద్రశేఖర్ రెడ్డి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతంపలికారు. పోలీస్ హెడ్ క్వాటర్స్ లో నిర్మించిన పోలీస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అదేవిదంగా అత్యాధునిక సదుపాయాలతో నిర్మించిన పోలీస్ గృహ భవనాలను మల్టీ జోన్ ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి తో కలసి డిజిపి ప్రారంభించారు. పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా నిర్మించిన పోలీస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, పోలీస్ ఫ్యామిలీ గృహ భవనాలను పరిశీలించారు. టెన్నిస్, పికిల్ బాల్, షటిల్ కోర్ట్, నిర్మిస్తున్న ఈ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ద్వారా పోలీస్ సిబ్బంది, పోలీస్ పిల్లలను ఉత్తమ క్రీడాకారులను చేయడం లక్ష్యంగా నిర్మితమైతుందని అన్నారు. అదేవిదంగా నిత్యం విధినిర్వహణలో ఉండే తెలంగాణ పోలీస్ సిబ్బంది కుటుంబాలకు మెరుగైన వసతి కల్పించడం ద్వారా పోలీస్ సిబ్బంది పనితీరును మరింత మెరుగుపరచే ఉద్దేశంతో జిల్లా కేంద్రంలో అత్యాధునిక సదుపాయాలతో నిర్మించిన పోలీస్ గృహ భవనాలను నిర్మించామని డిజిపి తెలిపారు. అనంతరం పోలీస్ శిక్షణ కేంద్రంలో పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశంలో పాల్గొని జిల్లా వ్యాప్తంగా నేర గణాంకాలు, ముఖ్య కేసుల దర్యాప్తు పురోగతి, శాంతి భద్రతా చర్యలు, మహిళలు, శిశువుల భద్రత, సైబర్ నేరాల, రోడ్డు ప్రమాదాలు, మాదకద్రవ్యాల నియంత్రణ, ఇసుక అక్రమ రవాణా పై చేపడుతున్న చర్యలు, పలు అంశాలపై విస్తృత సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా డీజిపి మాట్లాడుతూ.తెలంగాణ పోలీసుశాఖకు దేశంలోనే మంచి పేరుందని, ఇతర రాష్ట్రాలతో పోల్చితే నేరాల నియంత్రణలోనూ. సాంకేతిక పరిజ్ఞానం వినియోగంలోనూ ముందువరుసలో ఉన్నామని తెలిపారు. సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల మరణాలు, మాదకద్రవ్యాలు. ఇప్పుడు తెలంగాణ సమాజం ముందున్న పెనుసవాళ్లని వీటి నియంత్రణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంస్థలు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్బీ), ఈగల్ దేశంలోనే అత్యున్నతంగా పనిచేస్తున్నాయని అన్నారు. డ్రగ్స్ ముఠాలు తెలంగాణ నుండి వెళ్లిపోయేలా చేయడంలో కీలకంగా వ్యవహరించిందన్నారు. "పదేళు ్లగా సైబర్ నేరాలు గణనీయంగా పెరుగుతున్నాయని, ఇది సాధారణ సమస్య కాదని పేర్కొన్నారు. స్వీయ అవగాహనతోనే సైబర్ మోసాలకు కళ్లెం వేసేందుకు ఇంటి గుమ్మం వద్దకు ప్రచారాన్ని తీసుకెళ్లాలనే లక్ష్యంతో హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ రూపొందించిన 'సైబర్ సింబా' కార్యక్రమం జిల్లాలో అమలు చేయడం ద్వారా సైబర్ నేరాల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాలు తీవ్ర సమస్యగా మారుతోందని, రోడ్డు ప్రమాదాల విషయంలో దారుణమైన రికార్డులు నమోదు అవుతున్నాయని, ప్రతి సంవత్సరం వేలాది మంది యువత మరణిస్తున్నారని, ఇది తీవ్ర ఆందోళనకరమైన సమస్య అని అన్నారు. ఇంటి నుండి బయటకు వెళ్లిన వ్యక్తులు సురక్షితంగా ఇంటికి చేరాలని లక్ష్యంతో చేపట్టిన అరైవ్ అలైన్ కార్యక్రమాన్ని ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ఇప్పటికే రోడ్డు ప్రమాదాలపై సీరియస్ దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని కూడ అన్ని శాఖల సమన్వయంతో ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సంకల్పంతో మార్చి 25 నుండి 31 వరకు అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహిస్తునట్లు తెలిపారు. మాదకద్రవ్యాల రవాణాను ఏమాత్రం సహించబోమని, గంజాయి వంటి మాదకద్రవ్యాలపై తనిఖీలు, నిఘా పెరగటంతో ముఠాలు ప్రత్యామ్నాయ మార్గాలలో వెళ్లేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, కట్టడి చేసేందుకు ప్రత్యేక బృందాలు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. బేసిక్ పోలీసింగ్, చట్టాలపై లోతైన అవగాహన కోసం దృష్టి పెట్టాలని, పోలీస్ స్టేషన్ రికార్డు నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని, దర్యాప్తు నాణ్యతను మరింత మెరుగుపరచాలని, ప్రజలకు వేగంగా న్యాయం అందించేలా పోలీసు యంత్రాంగం మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్ జిల్లా నేర ధోరణులు, పెండింగ్ కేసుల స్థితి, ముఖ్య విచారణల పురోగతి, నేర నియంత్రణకు అమలు చేస్తున్న ప్రత్యేక చర్యల వివరాలు డీజీపీకి వివరించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు ప్రసాద్ రావు, రామానుజం, కుమారస్వామి, విజయబాబు ఏసీపీ రమణమూర్తి, తిరుపతి రెడ్డి,సారంగపాణి, శ్రీనివాసులు, మహేష్, సర్వర్, సత్యనారాయణ, ఫణిందర్, సుశీల్ సింగ్, నర్సయ్య ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గన్ రెడ్డి తిరుపతిరెడ్డి స్మారకార్థం భూపాలపల్లి స్థాయి బాల్ బ్యాట్మెంటన్



**విజేత, గణపురం :** గణపురం మండలం గన్ రెడ్డి తిరుపతిరెడ్డి స్మారకార్థం వారి కుమారులు భూపాలపల్లి జిల్లా స్థాయి బాల్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ రేగొండ రామాలయం ఆవరణలోనిర్వహించడం జరిగింది. ఈ బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో సీనియర్ క్రీడాకారులు 10 టీములుగా క్రీడల్లో పాల్గొనడం జరగగా ఈ టోర్నమెంట్ లో గణపురం మొదటి స్థానం,రేగొండ రెండవ స్థానం , మూడవ స్థానం లో వెలిశాల రామకృష్ణాపురం టీములుగెలుపొందడం జరిగింది గెలుపొందిన టీములకు షీల్డ్ లను బహుమతులుగా అందజేశారు. బాల్ బ్యాడ్మింటన్ క్రీడలో పాల్గొన్న క్రీడాకారులకు రేగొండ వార్డు సభ్యులు భోజనాలను ఏర్పాటు చేయడం జరిగిందని క్రీడాకారులు తెలిపారు. ఈ సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడలను నిర్వహించినందుకు నిర్వాహకులకు క్రీడాకారులు కృతజ్ఞతలు తెలియజేశారు.



# జర్నలిస్ట్ కప్ 2026 విజేతగా బిటిపీఎస్ జట్టు

**రన్నర్స్ గా నిలిచిన ఏడూళ్ల బయ్యారం పోలీస్.**

**విజేతలకు బహుమతులు అందజేసిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కీసర సుధాకర్ రెడ్డి**





**విజేత, పినపాక :** పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా ఎల్చిరెడ్డిపల్లి క్రికెట్ మైదానంలో నిర్వహించిన జర్నలిస్ట్ కప్ 2026 క్రికెట్ టోర్నమెంట్ ఉత్కంఠభరితంగా ముగిసింది. ఫైనల్ మ్యాచ్‌లో బిటిపీఎస్ జట్టు అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలిచింది. ప్రతిష్టాత్మక పోటీలో పోలీస్ జట్టు చివరి వరకు ధైర్యంగా పోరాడినప్పటికీ తృటిలో ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. మొదట బ్యాటింగ్ చేసిన బిటిపీఎస్ జట్టు నిర్ణీత 8 ఓవర్ల లో 82 పరుగుల భారీ స్కోరు చేసింది. మొదట బ్యాటింగ్ చేసిన బిటిపీఎస్ జట్టులో వెంకట్ 46 పరుగులు చేయగా, ఓపెనర్ గట్ల నవీన్ 26 పరుగులు చేయడంతో భారీ స్కోర్ చేసింది. లక్ష్య చేధనకు దిగిన పోలీస్ జట్టు ఆరంభంలోనే వికెట్లు కోల్పోయినా, మధ్యవరుస బ్యాట్స్‌మెన్లు పోరాటపటిమ చూపించారు. అయితే చివరి ఓవర్లలో ఒత్తిడిని తట్టుకోలేక మ్యాచ్‌ను కోల్పోయారు. టోర్నమెంట్ ముగింపు సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కీసర సుధాకర్ రెడ్డి అతిదులతో కలిసి విజేతలకు బిటిపీఎస్ జట్టుకు ట్రోఫీ అందజేశారు. రన్నరప్‌గా నిలిచిన పోలీస్ జట్టుకి రన్నరప్ ట్రోఫిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గత పన్నెండు సంవత్సరాలు గా క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ టోర్నమెంట్ కి సహాయ సహకారాలు అందించిన ప్రజాప్రతినిధులు,అధికారులు, జర్నలిస్టులందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రీడాపోటీల ద్వారా స్నేహభావాన్ని పెంపొందించడమే తమ ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. జర్నలిస్టులు, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి ఈ టోర్నమెంట్ లో పాల్గొనడం టోర్నమెంట్ ప్రత్యేకత అని తెలిపారు. ఈ టోర్నమెంట్ లో ప్రధమ బహుమతిని మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పోస్ట్ వెంకటరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు పగడాల సతీష్ రెడ్డి స్పాన్సర్ చేయగా, ద్వితీయ బహుమతిని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు బూరా శంకర్, బిల్లా నాగేందర్, ముక్కు మహేష్ రెడ్డి, సనపా భరత్, కొంపెల్లి సంతోష్, బుయ్యవరపు భాస్కర్ గంగిరెడ్డి సతీష్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# తెలంగాణ నాల్గవ తరగతి మహిళా ఉద్యోగుల జిల్లా స్థాయి క్రీడలు







**మహిళా దినోత్సవ సందర్భంగా నాలుగవ తరగతి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులకు ఉద్యోగులకు ఆటల పోటీలు.**

**విజేత ఖమ్మం ప్రతినిధి :-** తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల ఖమ్మం జిల్లా కమిటీ మహిళా దినోత్సవ సందర్భంగా స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో ఆదివారం నాడు అత్యంత ఉత్సాహంగా మహిళా ఉద్యోగులకు గే మ్స్ ను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని ఆటల పోటీలను టెన్నికాయిట్ ఆడి ప్రారంభించారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ అందరూ మంచిగా ఉద్యోగం చేసి భవిష్యత్తులో ప్రమోషన్లు పొంది మంచి ఉన్నత స్థాయిలో ఉండాలని ఉద్యోగులను ఈ సందర్భంగా కోరినారు అదే విధంగా ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కు ఉన్న సమస్యలన్నీ ప్రభుత్వంతో మాట్లాడి త్వరలో అన్ని పరిష్కరిస్తానని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమానికి టీఎన్జీవో సధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, బుల్లెట్ శ్రీను, మోదుగు వేలాద్రి, కారుమంచి శ్రీనివాసరావు, రుక్మారావు ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి.బిక్కు సహాయ అధ్యక్షులు ఆర్ ఓదేలు,కోశాధికారి ఎం అజ్మీర్బేగ్ కాంపాటి వెంకటరమణ, జిల్లా కోశాధికారి వి కనకారావు ఎస్ కే జానీ మియా జి రాంబాబు ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ ని సన్మానించడం జరిగింది.


# తెలంగాణ నాల్గవ తరగతి మహిళా ఉద్యోగుల జిల్లా స్థాయి క్రీడలు

**మహిళా దినోత్సవ సందర్భంగా నాలుగవ తరగతి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులకు ఉద్యోగులకు ఆటల పోటీలు.**







**విజేత ఖమ్మం ప్రతినిధి :** తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల ఖమ్మం జిల్లా కమిటీ మహిళా దినోత్సవ సందర్భంగా స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో ఆదివారం నాడు అత్యంత ఉత్సాహంగా మహిళా ఉద్యోగులకు గే మ్స్ ను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని ఆటల పోటీలను టెన్నికాయిట్ ఆడి ప్రారంభించారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ అందరూ మంచిగా ఉద్యోగం చేసి భవిష్యత్తులో ప్రమోషన్లు పొంది మంచి ఉన్నత స్థాయిలో ఉండాలని ఉద్యోగులను ఈ సందర్భంగా కోరినారు అదే విధంగా ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కు ఉన్న సమస్యలన్నీ ప్రభుత్వంతో మాట్లాడి త్వరలో అన్ని పరిష్కరిస్తానని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమానికి టీఎన్జీవో సధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, బుల్లెట్ శ్రీను, మోదుగు వేలాద్రి, కారుమంచి శ్రీనివాసరావు, రుక్మారావు ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి.బిక్కు సహాయ అధ్యక్షులు ఆర్ ఓదేలు,కోశాధికారి ఎం అజ్మీర్బేగ్ కాంపాటి వెంకటరమణ, జిల్లా కోశాధికారి వి కనకారావు ఎస్ కే జానీ మియా జి రాంబాబు ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ ని సన్మానించడం జరిగింది.


# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు ఎస్పీ

**ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగ కార్యక్రమాలు, సభలు జిల్లాలో నిషేధం**




**విజేత కృష్ణ :** శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ మార్చ్ 31వ తేది వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు వంటి కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునీ అనుమతులు తీసుకోవాలని ఎస్పి కోరారు.


# కెసిఆర్ కు వివాహ ఆహ్వాన పత్రిక అందజేత



**విజేత గజ్వేల్ :** మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కు నాచారం గుట్ట మాజీ చైర్మన్ హరిపంతులు మర్కూక్ మండల మాజీ ఎంపీపీ పాండు గౌడ్ లు ఆదివారం ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో మర్యాదపూర్వకంగా కలిసి హరిపంతులు కుమార్తె వివాహ వేడుకకు ఆహ్వానం అందజేయడానికి వారు ప్రత్యేకంగా వెళ్లి కేసీఆర్ ని కలుసుకుని ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా వివాహానికి హాజరై ఆశీర్వదించాలని కోరారు.స్థానిక నాయకత్వంతో పాటు ప్రజా ప్రతినిధులు కూడా ఈ శుభకార్యానికి ఆహ్వానాలు అందజేస్తూ,వేడుకను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు కొనసాగుతున్నాయి.ఈ శుభ సందర్భంలో మాజీ సీఎం కేసీఆర్ ని ఆహ్వానించడం హరిపంతులు కుటుంబానికి గౌరవకరమైన విషయంగా భావిస్తున్నామని మాజీ ఎంపీపీ పాండు గౌడ్ తెలిపారు.

# పుష్పావతి దశదినకర్మలో జుక్కల్ఎమ్మెల్యే తోట

**బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం నివాళి**





**విజేత పిట్లం :** కామారెడ్డి జిల్లా పిట్లం మండలం చిన్న కొడప్గల్ గ్రామంలో మాజీ ఎమ్మెల్సీ ఆర్. వెంకట్ రామ్ రెడ్డి సతీమణి పుష్పావతి దశదినకర్మ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు బాన్సువాడ ఎమ్మెల్యే ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి హాజరై పుష్పావతి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పుష్పావతి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి ఈ విషాద సమయంలో ధైర్యం, స్థైర్యం కలగాలని ఆకాంక్షించారు. తర్వాత పిట్లం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్ రెడ్డి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రముఖులు, పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు



**విజేత మరిపెడ:** శ్రీ సంత్ సేవాలాల్ జయంతి వేడుకల సందర్భంగా ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ నేతృత్వంలో డోర్నకల్ నియోజకవర్గం, మరిపెడ మండల కేంద్రంలో ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ సంత్ సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సేవాలాల్ బంజారా సమాజానికి మహనీయుడని, ఆయన జీవితం సేవ, త్యాగం, ఐక్యతకు ప్రతీకగా నిలిచిందని తెలిపారు. ఆయన బోధనలు నేటి యువతకు మార్గదర్శకమని కొనియాడారు.బంజారా సమాజ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని, డోర్నకల్ నియోజకవర్గంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంజారా సంఘ నాయకులు, యువకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# ఏడుపాయల వనదుర్గకు జనహారతి

**వేలాది భక్తులతో కిటకిటలాడిన ఆలయం**

**అమ్మవారిని దర్శించుకున్న కో అపరేటివ్ రిజిస్ట్రార్-కమీషనర్ రాహుల్ రాజ్**





**విజేత,పాపన్నపేట :** ఏడుపాయల వనదుర్గాదేవి అమ్మవారి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. హైదరాబాద్, వివిధ ప్రాంతాల నుండి విశేషముగా తరలివచ్చిన వేలాది భక్తులు అమ్మవారికి ప్రత్యేకంగా బోనాలు, కుంకుమార్చన విశేశాలంకరణ పూజలు నిర్వహించారు. భక్తులు దుర్గాదేవి అమ్మవారిని భక్తి శ్రద్ధలతో దర్శించుకోన్నారు. దుర్గాదేవి అమ్మవారిని ఆలయ అర్చకులు ఆర్. శంకర్ శర్మ, పార్థీవ శర్మ ల ఆధ్వర్యంలో అర్చకులు వివిధ రకాల పూలతో అత్యంత సుందరంగా అలంకరించారు. ఆలయ గర్భాలయంలో ఉదయం అమ్మవారికి ఆలయ అర్చకులు పంచామృతంతో అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారు కోటి సూర్యప్రభ కాంతులతో దీపాల మధ్య బంగారు వర్ణంలో దుర్గాదేవి అమ్మవారు దగదగలాడుతూ భక్త జనావళికి దర్శనమిచ్చారు. తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ రిజిస్ట్రార్, కమీషనర్ రాహుల్ రాజ్ కుటుంబసభ్యులతో కలసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తు లు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శిం చుకొని ఒడిబియ్యం, కొబ్బరికాయలు సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. హైదరాబాద్, మహారాష్ట్ర, కర్ణాటక, తదితర ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. కొంతమంది భక్తులు సంతాన ప్రాప్తి కలగాలని మహిళలు అమ్మవారి సన్నిదిలోని సంతాన గుండంలో భక్తిప్రవత్తులతో పుణ్యస్నానాలు ను ఆచరించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈఓ వీరేశం ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది తమ తమ సేవలు అందించారు.

# కష్టపడికదు,ఇష్టపడి చదవాలి







**విజేత, బాల్కొండ :** మానసికంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇష్టపడి చదవాలి అప్పుడే పరీక్షలలో మంచిపలీ తాలువస్తాయని కృష్ణవేణి ఉన్నత పాఠశాల డైరెక్టర్ విగ్నేశ్వర్,ఆకుల లక్ష్మణ్, సురేష్,రవిలు అన్నారు. ఆదివారం బాల్కొండ మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల లో పదో తరగతి చదివిన విద్యార్థిని, విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్నిపాండురంగ ఫంక్షన్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పబ్లిక్ పరీక్ష ల కోసం విద్యార్థులు సిద్ధంగా ఉండాలని,మంచి ఫలితాలను అందించాలని వారు సూచించారు. విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ విజయకర్తన్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.ద

# బాల్కొండ ఖాజీ గా ఫైజ్ మోయుద్దిన్ నియామకం



**విజేత, బాల్కొండ :** బాల్కొండ ఖాజీ ( వివాహ పురోహితుడు) గా ఫైజ్ మహియుద్దీన్ అన్సారి నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బాల్కొండ మండల కేంద్రంలోని ఆయన కార్యాలయంలో ఆదివారం ఆయన వివరాలు వెల్లడించారు. బాల్కొండ, ఆర్మూర్, మోర్తాడ్, కమ్మరపల్లి, జక్రాన్ పెల్లి, ఆలూరు, నందిపేట్, డొంకేశ్వర్, ముప్కాల్, మెండోరా, ఎర్గట్ల, వేల్పూర్ మండలాల పరిధిలో తనకు పెళ్లిళ్లు చేసే అధికారం ఉత్తర్వుల్లో ఉందని ఆయన పేర్కొన్నారు. తన తండ్రి సుమారు 80 సంవత్సరాల పాటు ఈ ప్రాంతంలో ఖాజీ గా విశేష సేవలు అందించాలని ఫైస్ మోయుద్దిన్ తెలిపారు. ఈ సందర్భంగా బాల్కొండ నూతన ఖాజీ ని బాల్కొండ మర్కస్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ మజారుద్దీన్, మాజీ కోఆప్షన్ సభ్యుడు షాహిద్, మైనార్టీ నాయకులు షేక్ వహాబ్, యునుస్, సయ్యద్ రియాజ్, ఇమ్రాన్, సయ్యద్ సంసుద్దీన్ తదితరులు అభినందించారు.ద

# ఘనంగా మేడ్చల్ జిల్లా పెరిక పురగిరి క్షత్రియ కుల సంఘం సర్వసభ్య సమావేశం



**విజేత, హైదరాబాద్ బ్యూరో:** మేడ్చల్ జిల్లా పెరిక (పురగిరి క్షత్రియ) కుల సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం మెరిడియన్ స్కూల్ కమ్యూనిటీ హాల్లో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు సోమసాని రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గటిక విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి దొంగరి మనోహర్, అసోసియేట్ అధ్యక్షులు సుంకరి ఆనంద్, ఆర్థిక కార్యదర్శి లింగం, మాజీ అధ్యక్షులు దాసరి మల్లేశం, శ్రీరాం దయానంద్ హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు డాక్టర్ బొలిశెట్టి సతీష్ వర్మ, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు దాసరి జయప్రకాష్, గౌరవ సలహాదారులు మాడిశెట్టి శ్రీధర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు (ఆర్వీ), యాదాద్రి జిల్లా అధ్యక్షులు పరమేష్, మల్కాజిగిరి నియోజకవర్గ జిల్లా అధ్యక్షులు దిడ్డి రాజు, ఎల్బీనగర్ అసోసియేట్ అధ్యక్షులు దాచేపల్లి రవి, రంగారెడ్డి జిల్లా ప్రచార కార్యదర్శి మేకల మహేష్ తదితరులు పాల్గొన్నారు. తదనంతరం ఎన్నికల కార్యక్రమం నిర్వహించగా, నూతన అధ్యక్షులుగా చింతం రాజేశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ మెంబర్ సభ్యులు, వివిధ జిల్లాల నాయకులు మరియు సంఘ నేతలు ఆయనను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## మాజీ సర్పంచ్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన వినయ్ కుమార్ రెడ్డి దంపతులు





**విజేత, ఆర్మూర్ :** ఆర్మూర్ మాజీ సర్పంచ్ రామచంద్ర హండే దంపతుల పెళ్లిరోజు కార్యక్రమంలో పాల్గొని వారికి 45వ సంవత్సర పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపి అభినందించిన వినయ్ కుమార్ రెడ్డి దంపతులు హండే దంపతులు ఇలాంటి పెళ్లి రోజులు ఇంకా ఎన్నో చేసుకోవాలని ఆకాంక్షించిన వినయ్ కుమార్ రెడ్డి వారితో పాటు పాల్గొన్న ఆర్మూరు కాంగ్రెస్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు ఏఎంసీ చైర్మన్ సాయిబాబా గౌడ్,కౌన్సిలర్ శాల ప్రసాద్ నాయకులు కొంతం మురళి,జిమ్మీ రవి తదితరలు,కార్యకర్తలు, అనుచరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం



**విజేత ఇల్లంతకుంట :** మండలంలోని అనంతారం గ్రామంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పాలకవర్గం సహకారంతో కరీంనగర్ అపెక్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్,ఆద్య చిల్డ్రన్స్ హాస్పిటల్ వైద్యుల నేతృత్వంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈ శిబిరం జరిగింది.ఈ శిబిరంలో డాక్టర్లు ఎండి అల్మాస్ తాలిబ్,ఎండి భరత్ వైద్య సేవలు అందించారు.ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగిన శిబిరంలో సుమారు 300 మందికి ఈసీజీ,జీఆర్బీఎస్,షుగర్,బీపీ తదితర పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచిత మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యం తమకు అత్యంత ప్రాధాన్యమని తెలిపారు.ప్రతి ఒక్కరు తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించి నివారించుకోవచ్చన్నారు.అవసరమైనప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించడం ద్వారా ఆరోగ్య సమస్యలను నియంత్రించుకోవచ్చని సూచించారు.శిబిరం ఏర్పాటు చేసిన వైద్య బృందానికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కదం జయంత్, వార్డ్ మెంబర్లు గ్రామ ప్రజలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లిపాయలను నేరుగా తినడం ఇష్టం లేదా..? అయితే వాటితో టీ ఇలా తయారు చేసి తాగండి.. ఎన్నో లాభాలు కలుగుతాయి..!



ఉల్లిపాయలను మనం రోజువారి ఆహారంలో భాగంగా తింటూనే ఉంటాం. ఉల్లిపాయలను మనం రోజూ కూరల్లో లేదా వివిధ రకాల వంటల్లో వేస్తుంటాం. దీని వల్ల వంటలకు చక్కని రుచి వస్తుంది. ఉల్లిపాయలను కొందరు రోజూ పచ్చిగానే తింటుంటారు. అయితే ఉల్లిపాయలు ఘాటుగా ఉంటాయి కనుక కొందరు పచ్చిగా తినేందుకు ఇష్టపడరు. పైగా ఉల్లిపాయలను తింటే నోరు వాసన వస్తుంది. కనుక ఉల్లిపాయలను తినేందుకు కొందరు ఇష్టపడరు. అయితే ఉల్లిపాయలతో టీ తయారు చేసి తాగవచ్చు. దీంతో అనేక లాభాలు కలుగుతాయి. ఉల్లిపాయలను పచ్చిగా తింటే ఎలాంటి లాభాలు కలుగుతాయో, దీంతో టీ తయారు చేసి తాగినా కూడా అలాంటి లాభాలే కలుగుతాయి. పైగా ఘాటుదనం కాస్త తగ్గుతుంది. నోరు కూడా వాసన రాదు. కనుక ఉల్లిపాయల టీని ఎవరైనా సరే తాగవచ్చు. దీంతో అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

### సీజనల్ వ్యాధులకు చెక్..

ఉల్లిపాయల టీని పలు సంప్రదాయ వైద్య విధానాల్లో ఔషధంగా కూడా ఉపయోగిస్తారు. ఇది గొంతు సమస్యలను తగ్గిస్తుంది. దగ్గు నుంచి ఉపశమనం లభించేలా చేస్తుంది. ఉల్లిపాయల్లో క్వర్సెటిన్, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి కనుక ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ వైరల్ గుణాలను కలిగి ఉంటాయి. ఇవి ఇన్ ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తాయి. దీంతో సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉల్లిపాయల్లో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. దీని వల్ల శరీరం ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. దీంతో రోగాల నుంచి త్వరగా బయట పడవచ్చు.

### జీర్ణ వ్యవస్థకు..

ఉల్లిపాయల్లో ఉండే క్వర్సెటిన్ యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది కనుక శరీరంలోని తీవ్రమైన వాపులు సైతం తగ్గిపోతాయి. ముఖ్యంగా కీళ్ల నొప్పులు, ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. కీళ్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉల్లిపాయల టీ సహజసిద్ధమైన ఎక్స్ పెక్టోరెంట్ గా పనిచేస్తుంది. ఇది గొంతు, ఊపిరితిత్తులలో ఉండే కఫాన్ని తొలగిస్తుంది. దీని వల్ల ఛాతి పట్టేయడం, ముక్కు దిబ్బడ వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. బ్రాంకైటిస్ తగ్గుతుంది. ఉల్లిపాయల టీ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. అజీర్తిని తగ్గిస్తుంది. ఈ టీ ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తుంది. దీని వల్ల జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణ సమస్యలు రాకుండా చేస్తుంది.

### ఎలా తయారు చేయాలి..?

బీపీ ఉన్నవారికి ఉల్లిపాయల టీ ఎంతో మేలు చేస్తుంది. ఉల్లిపాయల్లో ఉండే క్వర్సెటిన్, సల్ఫర్ సమ్మేళనాలు రక్త నాళాలను ప్రశాంతంగా మారుస్తాయి. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. ఇక ఉల్లిపాయల టీని ఎలా తయారు చేయాలో చూద్దాం. ఇందుకు గాను 1 మీడియం సైజ్ ఉల్లిపాయ, 2 నుంచి 3 కప్పుల నీళ్లు, కొన్ని అల్లం ముక్కలు, 2 టీస్పూన్ల తేనె, కొద్దిగా నిమ్మరసం తీసుకోవాలి. ఉల్లిపాయను చిన్న ముక్కలుగా కట్ చేయాలి. పాత్రలో నీటిని పోసి అందులో ఉల్లిపాయ, అల్లం ముక్కలు వేసి నీటిని బాగా మరిగించాలి. స్టవ్‌ను సిమ్‌లో పెట్టి నీళ్లను 10 నుంచి 15 నిమిషాల పాటు మరిగించిన తరువాత ఆ నీళ్లను వడకట్టి అందులో తేనె, నిమ్మరసం కలపాలి. దీంతో ఉల్లిపాయల టీ రెడీ అవుతుంది. దీన్ని గోరు వెచ్చగా ఉన్నప్పుడు తాగేయాలి. ఈ టీని రోజూ ఒక కప్పు మోతాదులో తాగుతున్నా చాలు, అనేక లాభాలు కలుగుతాయి.

## వి6 రిపోర్టర్ నటరాజ్ గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మెదక్ జిల్లా ఎంపీ!!

**విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రానికి చెందిన వి6 రిపోర్టర్ పెద్దగోని నటరాజ్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా మెదక్ పార్లమెంటు సభ్యులు శ్రీ మాధవినేని రఘునందన్ రావు శివంపేట లోని బ్రహ్మశ్రీ శాస్త్రుల విశ్వనాథ శర్మ శతజయంతి ఉత్సవ వేడుకలకు విచ్చేసిన సందర్భంగా వి6 రిపోర్టర్ నటరాజ్ గౌడ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. అలాగే జిల్లా బిజెపి అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్,శివంపేట తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంతి చంద్ర గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకాంచి సుదర్శన్ గౌడ్ ,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజా రమణా గౌడ్, బిజెపి రాష్ట్ర కౌన్సిలర్ నెంబర్ వెంకన్న గారి కొండల్ రావు,మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు మామిడి నర్సారెడ్డి,శివంపేట గ్రామ సర్పంచ్ రాజపేట వెంకటేశ్వర్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దగాల లక్ష్మీ నరసయ్య, దొడ్ల అశోక్,మరియు పాత్రికేయ బృందం బొడ్డు రవి,అబ్దుల్ అజీజ్,వజ్జరాజు, బాసంపల్లి పోచ గౌడ్, బాలేష్,సానే ఆనంద్, మరియు చిన్ననాటి స్నేహితులు వజ్జ నాగేష్, బాసంపల్లి నరసింహులు గౌడ్, గొల్ల ఆంజనేయులు, నీరుడి కృష్ణ, సుధాకర్ గౌడ్, ఆంజనేయులు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.





## నేడు సమీకృత కలెక్టరేట్‌లో యధావిధిగా ప్రజావాణి

### ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### కలెక్టర్ ప్రతిమా సింగ్

**విజేత మెదక్ :** మెదక్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నేడు యధావిధిగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం కల్పించేందుకు జిల్లా పరిపాలన ప్రజావాణిని సమర్థవంతంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలు, వినతిపత్రాలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి ద్వారా అందుతున్న వినతులు జిల్లా అభివృద్ధికి సూచికలుగా నిలుస్తున్నాయని తెలిపారు. ప్రతి వినతిని గౌరవంగా స్వీకరించి, సంబంధిత శాఖలకు తక్షణమే పంపి, నిర్దిష్ట గడువులో పరిష్కారం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పెండింగ్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొన్నారు. అధికారులంతా సమయానికి హాజరై ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యల స్వరూపం తెలుసుకుని చట్టపరిమితులలో పరిష్కారం చూపాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు. రెవెన్యూ, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, విద్య, వైద్యం, సామాజిక సంక్షేమం తదితర శాఖలకు సంబంధించిన సమస్యలను స్వీకరించనున్నట్లు అధికారులు తెలిపారు. భూమి సమస్యలు, పెన్షన్లు, రేషన్ కార్డులు, ఉపాధి హామీ, విద్యుత్, నీటి సరఫరా, ఆరోగ్య సేవలపై వచ్చిన వినతులకు ప్రాధాన్యతనిస్తూ పరిష్కారం అందించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు అవసరమైన ఆధారపత్రాలతో పాటు తమ వినతిపత్రాలను సమర్పించాలని జిల్లా యంత్రాంగం సూచించింది. సమస్యల పరిష్కార ప్రక్రియ వేగవంతం చేయడం లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపింది. పాలనను పారదర్శకంగా మార్చడం, ప్రజలతో మమేకమవడం ప్రజావాణి ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజల అభిప్రాయాలు, సూచనలు స్వాగతించబోతున్నామని, వారి భాగస్వామ్యంతో సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. మార్చి 2న జరగనున్న ప్రజావాణికి ప్రజలు పెద్దఎత్తున హాజరై తమ సమస్యలను వినిపించాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ కోరారు.



# వణుకు పుట్టిస్తున్న 'ఎస్టీ' అస్త్రం..

ఖమ్మం అధికారుల మెడపై జాతీయ కమిషన్ కత్తి!
"వారం రోజుల్లో రిపోర్ట్ ఇవ్వకపోతే ఢిల్లీకి ఈడ్చుకెళ్తాం"..
అధికారుల గుండెల్లో రైళ్లు ద
పరిగెత్తిస్తున్న హుస్సేన్ నాయక్ వార్నింగ్.
కుర్చీలు కదులుతాయి.. జైలు ఊచలు లెక్కపెడతారు!
రెవెన్యూ యంత్రాంగంపై జాతీయ ఎస్టీ కమిషన్ సింహగర్జన.
కమిషన్ వస్తే ముఖం చాటేస్తారా?
బరితెగించిన అధికారుల భరతం పట్టనున్న కేంద్ర ప్యానెల్.
సస్పెన్షన్లు ఖాయం.. అట్రాసిటీ కేసులు తథ్యం!
బిక్కుబిక్కుమంటున్న అధికార యంత్రాంగం.

**( గడల నరసింహారావు, సీనియర్ జర్నలిస్ట్, ఖమ్మం) :** ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన బాధితుల కన్నీటి ఉప్పెన ఎట్టకేలకు ఢిల్లీ పీఠాన్ని తాకింది. దశాబ్దాలుగా సొంత జాగల కోసం పోరాడుతున్న పేదల ఆర్తనాదాలు విన్న జాతీయ ఎస్టీ కమిషన్.. ఖమ్మం అధికార యంత్రాంగంపై ఉరుముల్లేని పిడుగులా విరుచుకుపడింది. బాధితుల కడగండ్లు స్వయంగా తెలుసుకునేందుకు వచ్చిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ రాకతో.. స్థానిక అధికారుల బండారం బట్టబయలైంది. రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవిలో ఉన్న జాతీయ స్థాయి బాధ్యుడు వస్తే, కనీస సమాచారం ఇవ్వకుండా, అందుబాటులో లేకుండా పోయిన రెవెన్యూ అధికారుల తీరుపై ఎస్టీ కమిషన్ నిప్పులు చెరిగింది. బరితెగించిన అధికారుల వెన్నులో వణుకు పుట్టేలా, కుర్చీలు కదిలిపోయేలా హుస్సేన్ నాయక్ చేసిన సింహగర్జన ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది.

**దాక్కుంటే వదిలేస్తామా?.. అధికారులపై కన్నెర్రజేసిన కమిషన్**

ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన రెవెన్యూ యంత్రాంగం కళ్లు నెత్తికెక్కి ప్రవర్తిస్తున్న తీరును జాతీయ ఎస్టీ కమిషన్ తీవ్రంగా పరిగణించింది. చంటి పిల్లలకు పాలు కూడా దొరకని దీనస్థితిలో బాధితులు విలవిలలాడుతుంటే, కనీస మానవత్వం లేకుండా వ్యవహరించిన అధికారుల తీరుపై హుస్సేన్ నాయక్ ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ప్రజల పన్నుల మీద జీతాలు తీసుకుంటూ వారికి కష్టం వస్తే ముఖం చాటేస్తారా అని, కమిషన్ వస్తే దాక్కుంటారా అని ఆయన తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పేదల ఉసురు పోసుకుంటున్న ఏ ఒక్క అధికారినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. వెలుగుమట్లలో జరిగిన అక్రమాలు, బాధితులకు జరిగిన అన్యాయంపై వారం రోజుల్లోగా సమగ్రమైన, వాస్తవిక నివేదికను తమ టేబుల్ మీద ఉంచాలని అల్టిమేటం జారీ చేశారు. ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా, తప్పుడు నివేదికలు ఇచ్చి బుకాయించాలని చూసినా కఠిన చర్యలు తప్పవని ఖబడ్దార్ అంటూ గట్టిగా హెచ్చరించారు.

**ఢిల్లీకి లాక్కెళ్లి భరతం పడతాం.. వణికిపోతున్న యంత్రాంగం**

ఈ వ్యవహారం ఇక్కడితో ముగిసిపోలేదని, వారం రోజుల్లో కచ్చితమైన సమాధానం రాకపోతే అధికారులను ఢిల్లీకి ఈడ్చుకెళ్తామని హుస్సేన్ నాయక్ చేసిన హెచ్చరికలతో అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. అక్కడ బోనులో నిలబెట్టి అధికారుల బండారం బయటపెడతామని స్పష్టం చేయడంతో బి తహసీల్దార్ల నుంచి మొదలుపెట్టి.. కలెక్టరేట్ లోని ఉన్నతాధికారుల వరకు ఇప్పుడు నిద్రలేని రాత్రులు గడపటం ఖాయం అవుతుంది. దశాబ్దాలుగా సాగుతున్న భూదాన భూముల బాగోతంలో ఎవరెవరి పాత్ర ఉందో అన్నీ బయటకు లాగుతామని కమిషన్ తేల్చి చెప్పడంతో, భూదాన బోర్డు, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులకు తీవ్ర భయం పట్టుకుంది. నిన్నటి దాకా రాజాలా వ్యవహరించిన అధికారులు ఇప్పుడు తమ ఉద్యోగాలు ఎక్కడ ఊడుతాయో అని బిక్కుబిక్కుమంటున్నారు.

**ఎస్టీ కమిషన్ కొరడా ఝుళిపిస్తే పరిణామాలు ఇలాగే ఉంటాయి!**

జాతీయ ఎస్టీ కమిషన్ హెచ్చరికలను ఎందుకు లైట్ తీసుకోకూడదు, అసలు కమిషన్ రంగంలోకి దిగితే అధికారుల పరిస్థితి ఎంత దారుణంగా మారుతుందనేది ఇప్పుడు జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 338ఎ ప్రకారం జాతీయ ఎస్టీ కమిషన్‌కు సివిల్ కోర్టుకు ఉండే సర్వాధికారాలు ఉంటాయి. ఈ అధికారాలను ఉపయోగించి ఏ అధికారినైనా, దేశంలోని ఏ మూల నుంచైనా ఢిల్లీకి పిలిపించి విచారించే అత్యున్నత అధికారం, సమన్లు జారీ చేసే సత్తా కమిషన్‌కు ఉంది. హుస్సేన్ నాయక్ విధించిన వారం రోజుల గడువులోగా అధికారుల నివేదిక రాకపోయినా, లేదా వారు ఇచ్చిన వివరణ ఏమాత్రం సంతృప్తికరంగా లేకపోయినా తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదు. బాధితుల పట్ల పక్షపాతంగా, నిర్లక్ష్యంగా వ్యవహరించారని రుజువైతే.. తక్షణమే సంబంధిత అధికారులపై 'ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం' కింద నాన్-బెయిలబుల్ క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కమిషన్ నేరుగా పోలీసులను ఆదేశిస్తుంది. అంతేకాకుండా, విధి నిర్వహణలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన అధికారులపై తక్షణ సస్పెన్షన్ వేటు వేయాలని, శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర డీవోపీటీ కి కమిషన్ గట్టిగా సిఫార్సు చేస్తుంది. కమిషన్ చేసిన ఇలాంటి సిఫార్సులను బుట్టదాఖలు చేసే సాహసం ఏ రాష్ట్ర ప్రభుత్వమూ చేయదు. ఒకవేళ కమిషన్ సీరియస్ అయ్యి సదరు అధికారులను ఢిల్లీలో విచారణకు పిలిపిస్తే, ఆ వ్యవహారం వారి సర్వీస్ రికార్డుల్లో తీవ్రమైన మాయని మచ్చగా మిగిలిపోతుంది. దీని వల్ల వారికి భవిష్యత్తులో రావాల్సిన ప్రమోషన్లు ఆగిపోవడమే కాకుండా, పదవీ విరమణ తర్వాత వచ్చే పెన్షన్ ప్రయోజనాలపై కూడా ఊహించని స్థాయిలో ప్రతికూల ప్రభావం పడుతుంది. అవసరమైతే కటకటాల వెనక్కి నెట్టి జైలు పాలు చేసేంత భయంకరమైన పరిణామాలు అధికారులను వెంటాడుతాయి.

**కంటిమీద కునుకులేని ఖమ్మం అధికారులు**

ఎస్టీ కమిషన్ తదుపరి తీసుకోబోయే యాక్షన్ తో ఖమ్మం అధికార యంత్రాంగంలో మునుపెన్నడూ చూడని ప్రక్షాళన జరగడం ఖాయంగా కనిపిస్తోంది. వారం రోజుల గడువులో ఏ క్షణాన ఢిల్లీ నుంచి పిలుపు వస్తుందో, ఏ క్షణాన తమపై సస్పెన్షన్ వేటు పడుతుందోనని అధికారులు తీవ్ర ఆందోళనలో కూరుకుపోవడం తప్పదు. ఇప్పటివరకు ఫైళ్లను తొక్కిపెట్టి, పేదలను అరిగోస పెట్టిన వారంతా ఇప్పుడు తమ ఉద్యోగాలను ఎలా కాపాడుకోవాలో తెలియక న్యాయ నిపుణులను, పైస్థాయి అధికారులను ఆశ్రయించక తప్పదు. ఏది ఏమైనా, వెలుగుమట్ల బాధితుల కన్నీటికి జాతీయ ఎస్టీ కమిషన్ రూపంలో న్యాయం జరిగే సమయం ఆసన్నమైందని, తప్పు చేసిన అధికారుల కుర్చీలు కదలడం ఖాయమని సర్వత్రా విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి.

# విశ్వ బంధువే.. కానీ ఒంటరి!



మార్చి 10 నాటి బీజేపీకి సంబంధించిన ఒక సోషల్ మీడియా పోస్టులో ఇలా ఉంది. భారత ఇమేజ్‌ను ప్రధాని మోదీ ప్రపంచ స్థాయికి తీసుకెళ్తున్నారని, అనన్యసామాన్యమైన గ్లోబల్ గుర్తింపుతో భారతదేశాన్ని ఆయన నడిపిస్తున్నారని, మోదీకి 20కి పైగా ప్రతిష్టాత్మక అంతర్జాతీయ పురస్కారాలు లభించడం ఆయన నాయకత్వానికే కాదు, ప్రపంచ వేదికపై 140 కోట్ల మంది భారతీయులకు దక్కిన గౌరవమని ఆ పోస్టులో బీజేపీ రాసుకొచ్చింది. సంక్షిప్తంగా చెప్పాలంటే.. మోదీ ప్రపంచవ్యాప్తంగా మిత్రులను, పురస్కారాలను, ప్రశంసలను సంపాదించి, వివిధ దేశాల ప్రభుత్వాధినేతలతో సమావేశమవడం, ఫొటోలు దిగడం ద్వారా 140 కోట్ల మంది భారతీయులు గర్వపడే పనిచేశారని, తద్వారా ప్రపంచ యవనికపై ప్రతి భారతీయుడి గౌరవం ఇనుమడించిందని, మోదీ విదేశీ పర్యటనలు, అక్కడ ఆయన చేసే కార్యక్రమాల పట్ల భారతీయులు గర్వపడాలన్నది ఆ పోస్ట్ సారాంశం. సరిగ్గా రెండు నెలల తర్వాత మే 10న 55 ఏండ్ల కిందటి ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. విదేశీ శక్తులతో భారత ప్రధాని ఎలా వ్యవహరించాలో హిందూ జాతీయవాదులకు తెలియజేయడమే ఈ వీడియో ప్రధాన ఉద్దేశం. 'మూణ్నాలుగు వేల మైళ్ల దూరంలో ఉన్న ఏ దేశమైనా సరే వర్ణాధిపత్యం ఆధారంగా భారతీయులకు ఆదేశాలిచ్చే కాలం చెల్లింది' అని 1971లో అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్‌కు నాటి ప్రధాని ఇందిరాగాంధీ చెప్పిన సందేశం ఆ వీడియోలో ఉంది. అమెరికా, చైనా హెచ్చరికలను సైతం ధిక్కరించి పాకిస్థాన్ విభజనకు కారణమైన యుద్ధాన్ని ఇందిరాగాంధీ ఎలా కొనసాగించారన్న విషయాన్ని మోదీ విమర్శకులు ఈ వీడియోలో ప్రముఖంగా చూపించారు.

మే 10న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ప్రధాని మోదీకి అత్యంత ఇబ్బందికరమైన పరిణామాల్లో ఒకదాన్ని సృష్టించారు. భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణను భారత్ కంటే ముందు ప్రకటించడమే కాదు, కాల్పుల విరమణ ఘనత తనదేనని కూడా ట్రంప్ చెప్పారు. అది కూడా వాణిజ్యం నిలిపివేస్తాననే బెదిరింపుల ద్వారా ఇరు దేశాలను ఒప్పించానని ఆయన పేర్కొన్నారు. మోదీ హయాంలో భారత స్థాయి పెరుగుదలను హిందూ జాతీయవాద సంస్థలు రాజకీయ లబ్ధి కోసం బాగా ఉపయోగించుకున్నాయి. 2023లో అవిశ్వాస తీర్మానంపై పార్లమెంట్‌లో చర్చ సందర్భంగా భారతదేశంపై అంతర్జాతీయంగా నమ్మకం పెరిగిందని మోదీ స్వయంగా చెప్పారు. తత్ఫలితంగా భారతీయుల్లోనూ విశ్వాసం పెరిగిందని ఆయన అన్నారు. 2024లో ప్రధాని మోదీ జోక్యం కారణంగా రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కొంతకాలం ఆగిందని, తద్వారా భారతీయ విద్యార్థులను తరలించేందుకు వీలు కలిగిందని బీజేపీ నేతలు ప్రకటించారు. అయితే, భారత్-పాకిస్థాన్ యుద్ధాన్ని ఆపివేసిన ఘనత తనదేనని ట్రంప్ ప్రకటించడంపై సోషల్ మీడియాలో ఎన్నో మీమ్స్ పేలాయి. వీటిని లక్షల మంది షేర్ చేశారు కూడా. భారతదేశ విధానాలు, నిర్ణాయక స్వాతంత్ర్యంపై ప్రశ్నించే అవకాశాన్ని ఈ ఘటన విపక్షాలకు కల్పించింది మోదీ హయాంలో భారత్ విశ్వబంధుగా ఎదిగిందని బీజేపీ ప్రచారం చేసుకున్నప్పటికీ, ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి తర్వాత మోదీ మిత్రులు లేనివాడిగా, ఒంటరిగా కనిపించారు. పలు దేశాలు, కూటములు ఉగ్రదాడిని ఖండించి, భారతదేశానికి సంఘీభావం ప్రకటించాయి. కానీ, పాకిస్థాన్ పేరెత్తకుండా ఉగ్రవాదులకు ఆశ్రయం ఇస్తున్నట్టు ఆరోపించాయి. 2014 నుంచి ప్రధాని మోదీ 151 విదేశీ పర్యటనలు చేశారని, 72 దేశాలను సందర్శించారని, అమెరికాను పది సార్లు సందర్శించారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు. అయినప్పటికీ, మోదీ ప్రభుత్వ విదేశాంగ విధానం కారణంగా మన దేశం ఒంటరిగా మిగిలిపోయిందని ఖర్గే విమర్శించారు.

ట్రంప్ తన మిత్రుడని మోదీ గతంలో స్వయంగా ప్రకటించారు. మతపరమైన వివక్ష, మైనారిటీల అణచివేత లాంటి సున్నితమైన భారతదేశ ఆంతరంగిక వ్యవహారాల్లో ట్రంప్ తక్కువగా జోక్యం చేసుకుంటారని కేంద్ర పాలకులు భావించారు. కానీ, అందుకు విరుద్ధంగా జాతీయ భద్రత, అంతర్జాతీయ వ్యవహారాల్లో వైఖరి వంటి ఎంతో ముఖ్యమైన విషయాల్లో మోదీని ట్రంప్ ఇరుకునపెట్టారు. ట్రంప్ ఉగ్రవాదానికి సహజ వ్యతిరేకి అని భారత హిందూ జాతీయవాదులు భావించారు. ట్రంప్ ముస్లిం వ్యతిరేక ప్రచారాన్ని చూసి వారు అలా భావించి ఉండొచ్చు. అయితే, ట్రంప్ మాత్రం భారత్‌కు కొరుకుడుపడని విధంగా పాకిస్థాన్‌కు ఎక్కువ విలువిచ్చారు. భారత ప్రధాన శత్రువు పాక్ సైన్యాధిపతి అసిమ్ మునీర్‌తో కలిసి ఆయన భోజనం కూడా చేశారు. అయితే, ఈ ఒంటరితనం కాలక్రమేణా మరింత స్పష్టమైంది. ఐరాస భద్రతా మండలి సభ్యులను ఒప్పించడానికి అఖిలపక్ష బృందాలను కేంద్రం పంపినప్పటికీ పాక్‌ను తాలిబన్ ఆంక్షల కమిటీ చైర్మన్, కౌంటర్ టెర్రరిజం కమిటీ వైస్ చైర్మన్‌గా ఎన్నిక కాకుండా ఆపడంలో భారత్ విఫలమైంది. పాకిస్థాన్‌ను ఉగ్రవాద సంస్థలకు ఆశ్రయం ఇస్తున్న దేశంగా ప్రపంచ ముందు ఒంటరిని చేయలేకపోయింది. బదులుగా భారతదేశమే ఒంటరిగా నిలిచినట్టు కనిపిస్తున్నది. భారత్ అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ ఐఎంఎఫ్, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్‌ల నుంచి పాక్ భారీగా రుణాలను పొందింది. ఉగ్రవాదులకు ఆశ్రయం ఇస్తున్నందుకు పాక్‌ను ప్రపంచవ్యాప్తంగా ఒంటరిని చేయాలని భారత్ భావించింది. కానీ, వాస్తవానికి భారతే ఒంటరైంది. రష్యా నుంచి ముడిచమురు కొనుగోలు విషయంలో పశ్చిమ దేశాల ఆంక్షలను ధిక్కరించడం వల్ల మొదలైన టారిఫ్ యుద్ధం మోదీ-ట్రంప్ బంధాన్ని మరింత సంక్లిష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఆగస్టులో చైనాతో మోదీ స్నేహం చేయాల్సి వచ్చింది. అయితే, గత కొన్నేండ్లుగా భారత హిందూ జాతీయవాదులకు దేశీయ కథనాలు అల్లడంలో చైనాయే ప్రధాన ముడిసరుకుగా ఉన్న విషయం విదితమే. అమెరికా, చైనా వంటి ప్రపంచ శక్తులు మాత్రమే కాదు, ఇతర దేశాలు కూడా భారత్‌ను కాదని పాక్‌కు గట్టి మద్దతుగా నిలిచాయి. మోదీ ప్రభుత్వం ఎప్పటినుంచో చెప్తున్నట్టు గ్లోబల్ సౌత్ గొంతుకగా మారడంలో కూడా భారత్ విఫలమైంది. ఇజ్రాయెల్-గాజా యుద్ధం ప్రపంచ సమస్యగా మారుతున్న సమయంలో దృఢమైన పాలస్తీనా అనుకూల వైఖరి చైనా గ్లోబల్ సౌత్ గొంతుకగా మారడానికి దోహదపడింది. మరోవైపు భారతదేశం తన సాంప్రదాయ పాలస్తీనా అనుకూల వైఖరి నుంచి దూరం జరిగి ఇజ్రాయెల్‌తో సన్నిహిత సంబంధాలను నెరిపింది.

ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి బెజాలెల్‌ను భారత్‌కు ఆహ్వానించడాన్ని సెప్టెంబర్ 9న కేరళ ముఖ్యమంత్రి పినరాయి విజయన్ తీవ్రంగా ఖండించారు. బెజాలెల్‌ను రైట్ వింగ్ తీవ్రవాదిగా, ఇజ్రాయెల్ ఆక్రమణ, విస్తరణవాద ఎజెండాకు ప్రధాన కారకుడిగా విజయన్ వర్ణించారు. గాజాలో మారణహోమం జరుగుతున్న సమయంలో నెతన్యాహు సర్కారుతో ఒప్పందాలు కుదుర్చుకోవడం పాలస్తీనా పట్ల భారత చారిత్రక సంఘీభావానికి తీరని ద్రోహం చేయడమేనని విమర్శించారు.

## మాజీ సర్పంచ్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన వినయ్ కుమార్ రెడ్డి దంపతులు





**విజేత, ఆర్మూర్ :** ఆర్మూర్ మాజీ సర్పంచ్ రామచంద్ర హండే దంపతుల పెళ్లిరోజు కార్యక్రమంలో పాల్గొని వారికి 45వ సంవత్సర పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపి అభినందించిన వినయ్ కుమార్ రెడ్డి దంపతులు హండే దంపతులు ఇలాంటి పెళ్లి రోజులు ఇంకా ఎన్నో చేసుకోవాలని ఆకాంక్షించిన వినయ్ కుమార్ రెడ్డి వారితో పాటు పాల్గొన్న ఆర్మూరు కాంగ్రెస్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు ఏఎంసీ చైర్మన్ సాయిబాబా గౌడ్,కౌన్సిలర్ శాల ప్రసాద్ నాయకులు కొంతం మురళి,జిమ్మీ రవి తదితరలు,కార్యకర్తలు, అనుచరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం



**విజేత ఇల్లంతకుంట :** మండలంలోని అనంతారం గ్రామంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పాలకవర్గం సహకారంతో కరీంనగర్ అపెక్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్,ఆద్య చిల్డ్రన్స్ హాస్పిటల్ వైద్యుల నేతృత్వంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈ శిబిరం జరిగింది.ఈ శిబిరంలో డాక్టర్లు ఎండి అల్మాస్ తాలిబ్,ఎండి భరత్ వైద్య సేవలు అందించారు.ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగిన శిబిరంలో సుమారు 300 మందికి ఈసీజీ,జీఆర్బీఎస్,షుగర్,బీపీ తదితర పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచిత మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యం తమకు అత్యంత ప్రాధాన్యమని తెలిపారు.ప్రతి ఒక్కరు తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించి నివారించుకోవచ్చన్నారు.అవసరమైనప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించడం ద్వారా ఆరోగ్య సమస్యలను నియంత్రించుకోవచ్చని సూచించారు.శిబిరం ఏర్పాటు చేసిన వైద్య బృందానికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కదం జయంత్, వార్డ్ మెంబర్లు గ్రామ ప్రజలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లిపాయలను నేరుగా తినడం ఇష్టం లేదా..? అయితే వాటితో టీ ఇలా తయారు చేసి తాగండి.. ఎన్నో లాభాలు కలుగుతాయి..!



ఉల్లిపాయలను మనం రోజువారి ఆహారంలో భాగంగా తింటూనే ఉంటాం. ఉల్లిపాయలను మనం రోజూ కూరల్లో లేదా వివిధ రకాల వంటల్లో వేస్తుంటాం. దీని వల్ల వంటలకు చక్కని రుచి వస్తుంది. ఉల్లిపాయలను కొందరు రోజూ పచ్చిగానే తింటుంటారు. అయితే ఉల్లిపాయలు ఘాటుగా ఉంటాయి కనుక కొందరు పచ్చిగా తినేందుకు ఇష్టపడరు. పైగా ఉల్లిపాయలను తింటే నోరు వాసన వస్తుంది. కనుక ఉల్లిపాయలను తినేందుకు కొందరు ఇష్టపడరు. అయితే ఉల్లిపాయలతో టీ తయారు చేసి తాగవచ్చు. దీంతో అనేక లాభాలు కలుగుతాయి. ఉల్లిపాయలను పచ్చిగా తింటే ఎలాంటి లాభాలు కలుగుతాయో, దీంతో టీ తయారు చేసి తాగినా కూడా అలాంటి లాభాలే కలుగుతాయి. పైగా ఘాటుదనం కాస్త తగ్గుతుంది. నోరు కూడా వాసన రాదు. కనుక ఉల్లిపాయల టీని ఎవరైనా సరే తాగవచ్చు. దీంతో అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

### సీజనల్ వ్యాధులకు చెక్..

ఉల్లిపాయల టీని పలు సంప్రదాయ వైద్య విధానాల్లో ఔషధంగా కూడా ఉపయోగిస్తారు. ఇది గొంతు సమస్యలను తగ్గిస్తుంది. దగ్గు నుంచి ఉపశమనం లభించేలా చేస్తుంది. ఉల్లిపాయల్లో క్వర్సెటిన్, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి కనుక ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ వైరల్ గుణాలను కలిగి ఉంటాయి. ఇవి ఇన్ ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తాయి. దీంతో సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉల్లిపాయల్లో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. దీని వల్ల శరీరం ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. దీంతో రోగాల నుంచి త్వరగా బయట పడవచ్చు.

### జీర్ణ వ్యవస్థకు..

ఉల్లిపాయల్లో ఉండే క్వర్సెటిన్ యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది కనుక శరీరంలోని తీవ్రమైన వాపులు సైతం తగ్గిపోతాయి. ముఖ్యంగా కీళ్ల నొప్పులు, ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. కీళ్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉల్లిపాయల టీ సహజసిద్ధమైన ఎక్స్ పెక్టోరెంట్ గా పనిచేస్తుంది. ఇది గొంతు, ఊపిరితిత్తులలో ఉండే కఫాన్ని తొలగిస్తుంది. దీని వల్ల ఛాతి పట్టేయడం, ముక్కు దిబ్బడ వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. బ్రాంకైటిస్ తగ్గుతుంది. ఉల్లిపాయల టీ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. అజీర్తిని తగ్గిస్తుంది. ఈ టీ ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తుంది. దీని వల్ల జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణ సమస్యలు రాకుండా చేస్తుంది.

### ఎలా తయారు చేయాలి..?

బీపీ ఉన్నవారికి ఉల్లిపాయల టీ ఎంతో మేలు చేస్తుంది. ఉల్లిపాయల్లో ఉండే క్వర్సెటిన్, సల్ఫర్ సమ్మేళనాలు రక్త నాళాలను ప్రశాంతంగా మారుస్తాయి. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. ఇక ఉల్లిపాయల టీని ఎలా తయారు చేయాలో చూద్దాం. ఇందుకు గాను 1 మీడియం సైజ్ ఉల్లిపాయ, 2 నుంచి 3 కప్పుల నీళ్లు, కొన్ని అల్లం ముక్కలు, 2 టీస్పూన్ల తేనె, కొద్దిగా నిమ్మరసం తీసుకోవాలి. ఉల్లిపాయను చిన్న ముక్కలుగా కట్ చేయాలి. పాత్రలో నీటిని పోసి అందులో ఉల్లిపాయ, అల్లం ముక్కలు వేసి నీటిని బాగా మరిగించాలి. స్టవ్‌ను సిమ్‌లో పెట్టి నీళ్లను 10 నుంచి 15 నిమిషాల పాటు మరిగించిన తరువాత ఆ నీళ్లను వడకట్టి అందులో తేనె, నిమ్మరసం కలపాలి. దీంతో ఉల్లిపాయల టీ రెడీ అవుతుంది. దీన్ని గోరు వెచ్చగా ఉన్నప్పుడు తాగేయాలి. ఈ టీని రోజూ ఒక కప్పు మోతాదులో తాగుతున్నా చాలు, అనేక లాభాలు కలుగుతాయి.

## వి6 రిపోర్టర్ నటరాజ్ గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మెదక్ జిల్లా ఎంపీ!!

**విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రానికి చెందిన వి6 రిపోర్టర్ పెద్దగోని నటరాజ్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా మెదక్ పార్లమెంటు సభ్యులు శ్రీ మాధవినేని రఘునందన్ రావు శివంపేట లోని బ్రహ్మశ్రీ శాస్త్రుల విశ్వనాథ శర్మ శతజయంతి ఉత్సవ వేడుకలకు విచ్చేసిన సందర్భంగా వి6 రిపోర్టర్ నటరాజ్ గౌడ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. అలాగే జిల్లా బిజెపి అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్,శివంపేట తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంతి చంద్ర గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకాంచి సుదర్శన్ గౌడ్ ,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజా రమణా గౌడ్, బిజెపి రాష్ట్ర కౌన్సిలర్ నెంబర్ వెంకన్న గారి కొండల్ రావు,మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, బిజెపి



సీనియర్ నాయకులు మామిడి నర్సారెడ్డి,శివంపేట గ్రామ సర్పంచ్ రాజపేట వెంకటేశ్వర్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దగాల లక్ష్మీ నరసయ్య, దొడ్ల అశోక్,మరియు పాత్రికేయ బృందం బొడ్డు రవి,అబ్దుల్ అజీజ్,వజ్జరాజు, బాసంపల్లి పోచ గౌడ్, బాలేష్,సానె ఆనంద్, మరియు చిన్ననాటి స్నేహితులు వజ్జ నాగేష్, బాసంపల్లి నరసింహులు గౌడ్, గొల్ల ఆంజనేయులు, నీరుడి కృష్ణ,



సుధాకర్ గౌడ్, ఆంజనేయులు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు సమీకృత కలెక్టరేట్‌లో యధావిధిగా ప్రజావాణి

### ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### కలెక్టర్ ప్రతిమా సింగ్

**విజేత మెదక్ :** మెదక్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నేడు యధావిధిగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం కల్పించేందుకు జిల్లా పరిపాలన ప్రజావాణిని సమర్థవంతంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలు, వినతిపత్రాలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి ద్వారా అందుతున్న వినతులు జిల్లా అభివృద్ధికి సూచికలుగా నిలుస్తున్నాయని తెలిపారు. ప్రతి వినతిని గౌరవంగా స్వీకరించి, సంబంధిత శాఖలకు తక్షణమే పంపి, నిర్దిష్ట గడువులో పరిష్కారం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పెండింగ్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొన్నారు. అధికారులంతా సమయానికి హాజరై ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యల స్వరూపం తెలుసుకుని చట్టపరిమితులలో పరిష్కారం చూపాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు. రెవెన్యూ, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, విద్య, వైద్యం, సామాజిక సంక్షేమం తదితర శాఖలకు సంబంధించిన సమస్యలను స్వీకరించనున్నట్లు అధికారులు తెలిపారు. భూమి సమస్యలు, పెన్షన్లు, రేషన్ కార్డులు, ఉపాధి హామీ, విద్యుత్, నీటి సరఫరా, ఆరోగ్య సేవలపై వచ్చిన వినతులకు ప్రాధాన్యతనిస్తూ పరిష్కారం అందించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు అవసరమైన ఆధారపత్రాలతో పాటు తమ వినతిపత్రాలను సమర్పించాలని జిల్లా యంత్రాంగం సూచించింది. సమస్యల పరిష్కార ప్రక్రియ వేగవంతం చేయడం లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. పాలనను



పారదర్శకంగా మార్చడం, ప్రజలతో మమేకమవడం ప్రజావాణి ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజల అభిప్రాయాలు, సూచనలు స్వాగతించబోతున్నామని, వారి భాగస్వామ్యంతో సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. మార్చి 2న జరగనున్న ప్రజావాణికి ప్రజలు పెద్దఎత్తున హాజరై తమ సమస్యలను వినిపించాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ కోరారు.

## వణుకు పుట్టిస్తున్న 'ఎస్టీ' అస్త్రం..

### ఖమ్మం అధికారుల మెడపై జాతీయ కమిషన్ కత్తి!

### "వారం రోజుల్లో రిపోర్ట్ ఇవ్వకపోతే ఢిల్లీకి ఈడ్చుకెళ్తాం"..

### అధికారుల గుండెల్లో రైళ్లు ద

### పరిగెత్తిస్తున్న హుస్సేన్ నాయక్ వార్నింగ్.

### కుర్చీలు కదులుతాయి.. జైలు ఊచలు లెక్కపెడతారు!

### రెవెన్యూ యంత్రాంగంపై జాతీయ ఎస్టీ కమిషన్ సింహగర్జన.

### కమిషన్ వస్తే ముఖం చాటేస్తారా?

### బరితెగించిన అధికారుల భరతం పట్టనున్న కేంద్ర ప్యానెల్.

### సస్పెన్షన్లు ఖాయం.. అట్రాసిటీ కేసులు తథ్యం!

### బిక్కుబిక్కుమంటున్న అధికార యంత్రాంగం.

**( గడల నరసింహారావు, సీనియర్ జర్నలిస్ట్, ఖమ్మం) :** ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన బాధితుల కన్నీటి ఉప్పెన ఎట్టకేలకు ఢిల్లీ పీఠాన్ని తాకింది. దశాబ్దాలుగా సొంత జాగల కోసం పోరాడుతున్న పేదల ఆర్తనాదాలు విన్న జాతీయ ఎస్టీ కమిషన్.. ఖమ్మం అధికార యంత్రాంగంపై ఉరుములేని పిడుగులా విరుచుకుపడింది. బాధితుల కడగండ్లు స్వయంగా తెలుసుకునేందుకు వచ్చిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ రాకతో.. స్థానిక అధికారుల బండారం బట్టబయలైంది. రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవిలో ఉన్న జాతీయ స్థాయి బాధ్యుడు వస్తే, కనీస సమాచారం ఇవ్వకుండా, అందుబాటులో లేకుండా పోయిన రెవెన్యూ అధికారుల తీరుపై ఎస్టీ కమిషన్ నిప్పులు చెరిగింది. బరితెగించిన అధికారుల వెన్నులో వణుకు పుట్టేలా, కుర్చీలు కదిలిపోయేలా హుస్సేన్ నాయక్ చేసిన సింహగర్జన ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది.

**దాక్కుంటే వదిలేస్తామా?.. అధికారులపై కన్నెర్రజేసిన కమిషన్**

ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన రెవెన్యూ యంత్రాంగం కళ్లు నెత్తికెక్కి ప్రవర్తిస్తున్న తీరును జాతీయ ఎస్టీ కమిషన్ తీవ్రంగా పరిగణించింది. చంటి పిల్లలకు పాలు కూడా దొరకని దీనస్థితిలో బాధితులు విలవిలలాడుతుంటే, కనీస మానవత్వం లేకుండా వ్యవహరించిన అధికారుల తీరుపై హుస్సేన్ నాయక్ ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ప్రజల పన్నుల మీద జీతాలు తీసుకుంటూ వారికి కష్టం వస్తే ముఖం చాటేస్తారా అని, కమిషన్ వస్తే దాక్కుంటారా అని ఆయన తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పేదల ఉసురు పోసుకుంటున్న ఏ ఒక్క అధికారినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. వెలుగుమట్లలో జరిగిన అక్రమాలు, బాధితులకు జరిగిన అన్యాయంపై వారం రోజుల్లోగా సమగ్రమైన, వాస్తవిక నివేదికను తమ టేబుల్ మీద ఉంచాలని అల్టిమేటం జారీ చేశారు. ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా, తప్పుడు నివేదికలు ఇచ్చి బుకాయించాలని చూసినా కఠిన చర్యలు తప్పవని ఖబడ్దార్ అంటూ గట్టిగా హెచ్చరించారు.

**ఢిల్లీకి లాక్కెళ్లి భరతం పడతాం.. వణికిపోతున్న యంత్రాంగం**

ఈ వ్యవహారం ఇక్కడితో ముగిసిపోలేదని, వారం రోజుల్లో కచ్చితమైన సమాధానం రాకపోతే అధికారులను ఢిల్లీకి ఈడ్చుకెళ్తామని హుస్సేన్ నాయక్ చేసిన హెచ్చరికలతో అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. అక్కడ బోనులో నిలబెట్టి అధికారుల బండారం బయటపెడతామని స్పష్టం చేయడంతో బి తహసీల్దార్ల నుంచి మొదలుపెట్టి.. కలెక్టరేట్ లోని ఉన్నతాధికారుల వరకు ఇప్పుడు నిద్రలేని రాత్రులు గడపటం ఖాయం అవుతుంది. దశాబ్దాలుగా సాగుతున్న భూదాన భూముల బాగోతంలో ఎవరెవరి పాత్ర ఉందో అన్నీ బయటకు లాగుతామని కమిషన్ తేల్చి చెప్పడంతో, భూదాన బోర్డు, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులకు తీవ్ర భయం పట్టుకుంది. నిన్నటి దాకా రాజాలా వ్యవహరించిన అధికారులు ఇప్పుడు తమ ఉద్యోగాలు ఎక్కడ ఊడుతాయో అని బిక్కుబిక్కుమంటున్నారు.

**ఎస్టీ కమిషన్ కొరడా ఝుళిపిస్తే పరిణామాలు ఇలాగే ఉంటాయి!**

జాతీయ ఎస్టీ కమిషన్ హెచ్చరికలను ఎందుకు లైట్ తీసుకోకూడదు, అసలు కమిషన్ రంగంలోకి దిగితే అధికారుల పరిస్థితి ఎంత దారుణంగా మారుతుందనేది ఇప్పుడు జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 338ఎ ప్రకారం జాతీయ ఎస్టీ కమిషన్‌కు సివిల్ కోర్టుకు ఉండే సర్వాధికారాలు ఉంటాయి. ఈ అధికారాలను ఉపయోగించి ఏ అధికారినైనా, దేశంలోని ఏ మూల నుంచైనా ఢిల్లీకి పిలిపించి విచారించే అత్యున్నత అధికారం, సమన్లు జారీ చేసే సత్తా కమిషన్‌కు ఉంది. హుస్సేన్ నాయక్ విధించిన వారం రోజుల గడువులోగా అధికారుల నివేదిక రాకపోయినా, లేదా వారు ఇచ్చిన వివరణ ఏమాత్రం సంతృప్తికరంగా లేకపోయినా తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదు. బాధితుల పట్ల పక్షపాతంగా, నిర్లక్ష్యంగా వ్యవహరించారని రుజువైతే.. తక్షణమే సంబంధిత అధికారులపై 'ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం' కింద నాన్-బెయిలబుల్ క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కమిషన్ నేరుగా పోలీసులను ఆదేశిస్తుంది. అంతేకాకుండా, విధి నిర్వహణలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన అధికారులపై తక్షణ సస్పెన్షన్ వేటు వేయాలని, శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర డీవోపీటీ కి కమిషన్ గట్టిగా సిఫార్సు చేస్తుంది. కమిషన్ చేసిన ఇలాంటి సిఫార్సులను బుట్టదాఖలు చేసే సాహసం ఏ రాష్ట్ర ప్రభుత్వమూ చేయదు. ఒకవేళ కమిషన్ సీరియస్ అయ్యి సదరు అధికారులను ఢిల్లీలో విచారణకు పిలిపిస్తే, ఆ వ్యవహారం వారి సర్వీస్ రికార్డుల్లో తీవ్రమైన మాయని మచ్చగా మిగిలిపోతుంది. దీని వల్ల వారికి భవిష్యత్తులో రావాల్సిన ప్రమోషన్లు ఆగిపోవడమే కాకుండా, పదవీ విరమణ తర్వాత వచ్చే పెన్షన్ ప్రయోజనాలపై కూడా ఊహించని స్థాయిలో ప్రతికూల ప్రభావం పడుతుంది. అవసరమైతే కటకటాల వెనక్కి నెట్టి జైలు పాలు చేసేంత భయంకరమైన పరిణామాలు అధికారులను వెంటాడుతాయి.

**కంటిమీద కునుకులేని ఖమ్మం అధికారులు**

ఎస్టీ కమిషన్ తదుపరి తీసుకోబోయే యాక్షన్ తో ఖమ్మం అధికార యంత్రాంగంలో మునుపెన్నడూ చూడని ప్రక్షాళన జరగడం ఖాయంగా కనిపిస్తోంది. వారం రోజుల గడువులో ఏ క్షణాన ఢిల్లీ నుంచి పిలుపు వస్తుందో, ఏ క్షణాన తమపై సస్పెన్షన్ వేటు పడుతుందోనని అధికారులు తీవ్ర ఆందోళనలో కూరుకుపోవడం తప్పదు. ఇప్పటివరకు ఫైళ్లను తొక్కిపెట్టి, పేదలను అరిగోస పెట్టిన వారంతా ఇప్పుడు తమ ఉద్యోగాలను ఎలా కాపాడుకోవాలో తెలియక న్యాయ నిపుణులను, పైస్థాయి అధికారులను ఆశ్రయించక తప్పదు. ఏది ఏమైనా, వెలుగుమట్ల బాధితుల కన్నీటికి జాతీయ ఎస్టీ కమిషన్ రూపంలో న్యాయం జరిగే సమయం ఆసన్నమైందని, తప్పు చేసిన అధికారుల కుర్చీలు కదలడం ఖాయమని సర్వత్రా విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి.

## విశ్వ బంధువే.. కానీ ఒంటరి!



మార్చి 10 నాటి బీజేపీకి సంబంధించిన ఒక సోషల్ మీడియా పోస్టులో ఇలా ఉంది. భారత ఇమేజ్‌ను ప్రధాని మోదీ ప్రపంచ స్థాయికి తీసుకెళ్తున్నారని, అనన్యసామాన్యమైన గ్లోబల్ గుర్తింపుతో భారతదేశాన్ని ఆయన నడిపిస్తున్నారని, మోదీకి 20కి పైగా ప్రతిష్టాత్మక అంతర్జాతీయ పురస్కారాలు లభించడం ఆయన నాయకత్వానికే కాదు, ప్రపంచ వేదికపై 140 కోట్ల మంది భారతీయులకు దక్కిన గౌరవమని ఆ పోస్టులో బీజేపీ రాసుకొచ్చింది. సంక్షిప్తంగా చెప్పాలంటే.. మోదీ ప్రపంచవ్యాప్తంగా మిత్రులను, పురస్కారాలను, ప్రశంసలను సంపాదించి, వివిధ దేశాల ప్రభుత్వాధినేతలతో సమావేశమవడం, ఫొటోలు దిగడం ద్వారా 140 కోట్ల మంది భారతీయులు గర్వపడే పనిచేశారని, తద్వారా ప్రపంచ యవనికపై ప్రతి భారతీయుడి గౌరవం ఇనుమడించిందని, మోదీ విదేశీ పర్యటనలు, అక్కడ ఆయన చేసే కార్యక్రమాల పట్ల భారతీయులు గర్వపడాలన్నది ఆ పోస్ట్ సారాంశం. సరిగ్గా రెండు నెలల తర్వాత మే 10న 55 ఏండ్ల కిందటి ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. విదేశీ శక్తులతో భారత ప్రధాని ఎలా వ్యవహరించాలో హిందూ జాతీయవాదులకు తెలియజేయడమే ఈ వీడియో ప్రధాన ఉద్దేశం. 'మూణ్నాలుగు వేల మైళ్ల దూరంలో ఉన్న ఏ దేశమైనా సరే వర్ణాధిపత్యం ఆధారంగా భారతీయులకు ఆదేశాలిచ్చే కాలం చెల్లింది' అని 1971లో అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్‌కు నాటి ప్రధాని ఇందిరాగాంధీ చెప్పిన సందేశం ఆ వీడియోలో ఉంది. అమెరికా, చైనా హెచ్చరికలను సైతం ధిక్కరించి పాకిస్థాన్ విభజనకు కారణమైన యుద్ధాన్ని ఇందిరాగాంధీ ఎలా కొనసాగించారన్న విషయాన్ని మోదీ విమర్శకులు ఈ వీడియోలో ప్రముఖంగా చూపించారు.

మే 10న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ప్రధాని మోదీకి అత్యంత ఇబ్బందికరమైన పరిణామాల్లో ఒకదాన్ని సృష్టించారు. భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణను భారత్ కంటే ముందు ప్రకటించడమే కాదు, కాల్పుల విరమణ ఘనత తనదేనని కూడా ట్రంప్ చెప్పారు. అది కూడా వాణిజ్యం నిలిపివేస్తాననే బెదిరింపుల ద్వారా ఇరు దేశాలను ఒప్పించానని ఆయన పేర్కొన్నారు. మోదీ హయాంలో భారత స్థాయి పెరుగుదలను హిందూ జాతీయవాద సంస్థలు రాజకీయ లబ్ధి కోసం బాగా ఉపయోగించుకున్నాయి. 2023లో అవిశ్వాస తీర్మానంపై పార్లమెంట్‌లో చర్చ సందర్భంగా భారతదేశంపై అంతర్జాతీయంగా నమ్మకం పెరిగిందని మోదీ స్వయంగా చెప్పారు. తత్ఫలితంగా భారతీయుల్లోనూ విశ్వాసం పెరిగిందని ఆయన అన్నారు. 2024లో ప్రధాని మోదీ జోక్యం కారణంగా రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కొంతకాలం ఆగిందని, తద్వారా భారతీయ విద్యార్థులను తరలించేందుకు వీలు కలిగిందని బీజేపీ నేతలు ప్రకటించారు. అయితే, భారత్-పాకిస్థాన్ యుద్ధాన్ని ఆపివేసిన ఘనత తనదేనని ట్రంప్ ప్రకటించడంపై సోషల్ మీడియాలో ఎన్నో మీమ్స్ పేలాయి. వీటిని లక్షల మంది షేర్ చేశారు కూడా. భారతదేశ విధానాలు, నిర్ణాయక స్వాతంత్ర్యంపై ప్రశ్నించే అవకాశాన్ని ఈ ఘటన విపక్షాలకు కల్పించింది మోదీ హయాంలో భారత్ విశ్వబంధుగా ఎదిగిందని బీజేపీ ప్రచారం చేసుకున్నప్పటికీ, ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి తర్వాత మోదీ మిత్రులు లేనివాడిగా, ఒంటరిగా కనిపించారు. పలు దేశాలు, కూటములు ఉగ్రదాడిని ఖండించి, భారతదేశానికి సంఘీభావం ప్రకటించాయి. కానీ, పాకిస్థాన్ పేరెత్తకుండా ఉగ్రవాదులకు ఆశ్రయం ఇస్తున్నట్టు ఆరోపించాయి. 2014 నుంచి ప్రధాని మోదీ 151 విదేశీ పర్యటనలు చేశారని, 72 దేశాలను సందర్శించారని, అమెరికాను పది సార్లు సందర్శించారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు. అయినప్పటికీ, మోదీ ప్రభుత్వ విదేశాంగ విధానం కారణంగా మన దేశం ఒంటరిగా మిగిలిపోయిందని ఖర్గే విమర్శించారు.

ట్రంప్ తన మిత్రుడని మోదీ గతంలో స్వయంగా ప్రకటించారు. మతపరమైన వివక్ష, మైనారిటీల అణచివేత లాంటి సున్నితమైన భారతదేశ ఆంతరంగిక వ్యవహారాల్లో ట్రంప్ తక్కువగా జోక్యం చేసుకుంటారని కేంద్ర పాలకులు భావించారు. కానీ, అందుకు విరుద్ధంగా జాతీయ భద్రత, అంతర్జాతీయ వ్యవహారాల్లో వైఖరి వంటి ఎంతో ముఖ్యమైన విషయాల్లో మోదీని ట్రంప్ ఇరుకునపెట్టారు. ట్రంప్ ఉగ్రవాదానికి సహజ వ్యతిరేకి అని భారత హిందూ జాతీయవాదులు భావించారు. ట్రంప్ ముస్లిం వ్యతిరేక ప్రచారాన్ని చూసి వారు అలా భావించి ఉండొచ్చు. అయితే, ట్రంప్ మాత్రం భారత్‌కు కొరుకుడుపడని విధంగా పాకిస్థాన్‌కు ఎక్కువ విలువిచ్చారు. భారత ప్రధాన శత్రువు పాక్ సైన్యాధిపతి అసిమ్ మునీర్‌తో కలిసి ఆయన భోజనం కూడా చేశారు. అయితే, ఈ ఒంటరితనం కాలక్రమేణా మరింత స్పష్టమైంది. ఐరాస భద్రతా మండలి సభ్యులను ఒప్పించడానికి అఖిలపక్ష బృందాలను కేంద్రం పంపినప్పటికీ పాక్‌ను తాలిబన్ ఆంక్షల కమిటీ చైర్మన్, కౌంటర్ టెర్రరిజం కమిటీ వైస్ చైర్మన్‌గా ఎన్నిక కాకుండా ఆపడంలో భారత్ విఫలమైంది. పాకిస్థాన్‌ను ఉగ్రవాద సంస్థలకు ఆశ్రయం ఇస్తున్న దేశంగా ప్రపంచ ముందు ఒంటరిని చేయలేకపోయింది. బదులుగా భారతదేశమే ఒంటరిగా నిలిచినట్టు కనిపిస్తున్నది. భారత్ అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ ఐఎంఎఫ్, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్‌ల నుంచి పాక్ భారీగా రుణాలను పొందింది. ఉగ్రవాదులకు ఆశ్రయం ఇస్తున్నందుకు పాక్‌ను ప్రపంచవ్యాప్తంగా ఒంటరిని చేయాలని భారత్ భావించింది. కానీ, వాస్తవానికి భారతే ఒంటరైంది. రష్యా నుంచి ముడిచమురు కొనుగోలు విషయంలో పశ్చిమ దేశాల ఆంక్షలను ధిక్కరించడం వల్ల మొదలైన టారిఫ్ యుద్ధం మోదీ-ట్రంప్ బంధాన్ని మరింత సంక్లిష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఆగస్టులో చైనాతో మోదీ స్నేహం చేయాల్సి వచ్చింది. అయితే, గత కొన్నేండ్లుగా భారత హిందూ జాతీయవాదులకు దేశీయ కథనాలు అల్లడంలో చైనాయే ప్రధాన ముడిసరుకుగా ఉన్న విషయం విదితమే. అమెరికా, చైనా వంటి ప్రపంచ శక్తులు మాత్రమే కాదు, ఇతర దేశాలు కూడా భారత్‌ను కాదని పాక్‌కు గట్టి మద్దతుగా నిలిచాయి. మోదీ ప్రభుత్వం ఎప్పటినుంచో చెప్తున్నట్టు గ్లోబల్ సౌత్ గొంతుకగా మారడంలో కూడా భారత్ విఫలమైంది. ఇజ్రాయెల్-గాజా యుద్ధం ప్రపంచ సమస్యగా మారుతున్న సమయంలో దృఢమైన పాలస్తీనా అనుకూల వైఖరి చైనా గ్లోబల్ సౌత్ గొంతుకగా మారడానికి దోహదపడింది. మరోవైపు భారతదేశం తన సాంప్రదాయ పాలస్తీనా అనుకూల వైఖరి నుంచి దూరం జరిగి ఇజ్రాయెల్‌తో సన్నిహిత సంబంధాలను నెరిపింది.

ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి బెజాలెల్‌ను భారత్‌కు ఆహ్వానించడాన్ని సెప్టెంబర్ 9న కేరళ ముఖ్యమంత్రి పినరాయి విజయన్ తీవ్రంగా ఖండించారు. బెజాలెల్‌ను రైట్ వింగ్ తీవ్రవాదిగా, ఇజ్రాయెల్ ఆక్రమణ, విస్తరణవాద ఎజెండాకు ప్రధాన కారకుడిగా విజయన్ వర్ణించారు. గాజాలో మారణహోమం జరుగుతున్న సమయంలో నెతన్యాహు సర్కారుతో ఒప్పందాలు కుదుర్చుకోవడం పాలస్తీనా పట్ల భారత చారిత్రక సంఘీభావానికి తీరని ద్రోహం చేయడమేనని విమర్శించారు.

# ఈ టైమ్‌లో ఏసీ అస్సలు ఆన్ చేయొద్దు.. చేస్తే మీ జేబుకు చిల్లు పడటం ఖాయం..







ఎండలు మండిపోతున్నాయి.. ఇంట్లో ఏసీ లేకపోతే నిమిషం కూడా ఉండలేని పరిస్థితి. కానీ నెల చివర్లో కరెంట్ బిల్లు చూస్తేనే గుండె ఆగినంత పనవుతోంది. ఏసీ ఎంత అవసరమో, కరెంట్ బిల్లు అంత భారంగా మారుతోంది. మరి ఏసీ వాడినా, బిల్లు తక్కువ వచ్చేలా చేయడం సాధ్యమేనా? అవును ఈ చిన్న చిన్న చిట్కాలు పాటిస్తే చాలు.. మీ జేబుకు చిల్లు పడకుండా వేసవిని హాయిగా ఆస్వాదించవచ్చు.

మధ్యాహ్నం 12 నుండి 4 గంటల మధ్య ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఈ సమయంలో ఏసీ ఆన్ చేస్తే గది చల్లబడటానికి ఎక్కువ సమయం పట్టి, కరెంట్ ఎక్కువగా ఖర్చవుతుంది. కాబట్టి ఉదయం పూట లేదా సాయంత్రం వేళల్లో బయట ఉష్ణోగ్రత తక్కువగా ఉన్నప్పుడు ఏసీని ఆన్ చేయడం మంచిది. ఏసీని 24 నుండి 26 డిగ్రీల మధ్య సెట్ చేయండి. దీని వల్ల విద్యుత్ ఆదా అవ్వడమే కాకుండా మన శరీరానికి కూడా ఆరోగ్యకరమైన చల్లదనం లభిస్తుంది.

**1 / 5**

ఫ్యాన్ వాడకం: ఏసీ ఆన్ చేసిన వెంటనే ఫ్యాన్‌ను కూడా ఆన్ చేయండి. ఇది గదిలోని చల్లని గాలిని అన్ని మూలలకు త్వరగా వ్యాపింపజేస్తుంది. ఏసీ ఆన్ చేసిన తర్వాత గదిలోని చల్లదనం బయటకు పోకుండా తలుపులు, కిటికీలను సరిగ్గా మూసివేయాలి.

**2 / 5**

ప్రీ-కూలింగ్: మధ్యాహ్నం వేళ ఏసీ వాడకుండా, ఉదయమే ఏసీతో గదిని పూర్తిగా చల్లబరచండి. ఆ తర్వాత ఏసీ కట్టేసి, మధ్యాహ్నం వేళలో కేవలం ఫ్యాన్లతో ఆ కూలింగ్‌ను కాపాడుకోవచ్చు.

**3 / 5**

సాధారణ ఏసీల కంటే ఇన్వర్టర్ ఏసీలు విద్యుత్‌ను చాలా తక్కువగా వినియోగిస్తాయి. ఇవి గది ఉష్ణోగ్రతను బట్టి కంప్రెసర్ వేగాన్ని సర్దుబాటు చేసుకుంటాయి. స్మార్ట్ థర్మోస్టాట్స్ ఉపయోగించి ఏసీని మనకు కావాల్సిన సమయానికి ఆటోమేటిక్‌గా ఆన్,ఆఫ్ అయ్యేలా షెడ్యూల్ చేసుకోవచ్చు.

**4 / 5**

కిటికీలకు మందపాటి కర్టెన్లు వేయడం వల్ల సూర్యరశ్మి నేరుగా ఇంట్లోకి రాకుండా, గది వేడెక్కకుండా ఉంటుంది. ఇంటి చుట్టూ మొక్కలు పెంచడం వల్ల కూడా సహజంగానే ఉష్ణోగ్రతలు తగ్గుతాయి.

# బ్యాంక్ అకౌంట్ ఉన్నవాళ్లకు గుడ్ న్యూస్.. ఆర్బీఐ కీలక ఆదేశాలు.. ఇక ఆ బాధ ఉండదు..





డిజిటల్ బ్యాంకింగ్ రోజురోజుకూ పెరుగుతున్నా.. అందులోని పారదర్శకతపై అనుమానాలు అలాగే ఉన్నాయి. కస్టమర్ల అనుమతి లేకుండానే సేవలను యాక్టివేట్ చేయడం, దాగుడుమూతల ఛార్జీలు విధించడంపై ఆర్‌బీఐ కొరడా ఝుళిపించింది. బ్యాంకులు తమ వెబ్‌సైట్లు, మొబైల్ యాప్‌లలో వినియోగదారులను మోసం చేసే డార్క్ ప్యాటర్న్స్‌పై కీలక ఆదేశాలు జారీ చేసింది. డిజిటల్ బ్యాంకింగ్ యుగంలో మన చేతిలో మొబైల్ ఉంటే చాలు.. బ్యాంకింగ్ పనులన్నీ చిటికెలో పూర్తవుతాయి. అయితే ఈ సౌలభ్యంతో పాటు కొన్ని ప్రమాదాలు కూడా పొంచి ఉన్నాయి. ముఖ్యంగా బ్యాంక్ యాప్‌లు, వెబ్‌సైట్ల రూపకల్పనలో వినియోగదారులను తప్పుదారి పట్టించే డార్క్ ప్యాటర్న్స్ పట్ల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి మోసపూరిత విధానాలకు స్వస్తి పలకాలని బ్యాంకులకు గడువు విధించింది.

### ఏమిటీ డార్క్ ప్యాటర్న్స్?

బ్యాంకింగ్ సేవలను వాడుకునేటప్పుడు మనకు తెలియకుండానే అదనపు ఛార్జీలు పడటం, అవసరం లేని ఇన్సూరెన్స్ లేదా సర్వీసులను పదేపదే పాప్ అప్‌ల ద్వారా చూపించడం, క్లిష్టమైన నిబంధనలతో గందరగోళానికి గురిచేయడం వంటి వాటిని డార్క్ ప్యాటర్న్స్ అంటారు. ఇవి వినియోగదారులను తప్పుదోవ పట్టించి, డబ్బులు ఖర్చు పెట్టేలా చేస్తాయి.

### ఆర్‌బీఐ కీలక ఆదేశాలు.. 2026 జూలై డెడ్ లైన్

వినియోగదారుల ప్రయోజనాలను రక్షించడానికి ఆర్‌బీఐ రెస్పాన్సిబుల్ బిజినెస్ కండక్ట్ అమెండ్మెంట్ డైరెక్షన్ 2026 ముసాయిదా మార్గదర్శకాలను విడుదల చేసింది.

బ్యాంకులు తమ వెబ్‌సైట్లు, మొబైల్ యాప్‌లలో ఉన్న అన్ని రకాల డార్క్ ప్యాటర్న్స్‌ను 2026 జూలై నాటికి పూర్తిగా తొలగించాలి.

ఆర్థిక ఉత్పత్తులను ప్రచారం చేసేటప్పుడు వినియోగదారులను తప్పుదారి పట్టించే ప్రకటనలు చేయకూడదు.

ఏదైనా కొత్త సేవను అందించే ముందు లేదా అదనపు ఛార్జీ విధించే ముందు వినియోగదారుడి నుండి స్పష్టమైన అనుమతి తీసుకోవడం తప్పనిసరి.

### వినియోగదారులకు కలిగే లాభాలు:

తాము తీసుకునే సేవలు, వాటి ఛార్జీల గురించి పూర్తి అవగాహన ఏర్పడుతుంది.

తెలియకుండా జరిగే లావాదేవీలు ఆగిపోతాయి.

పారదర్శకమైన విధానాల వల్ల బ్యాంకింగ్ వ్యవస్థపై కస్టమర్ల విశ్వాసం పెరుగుతుంది.

ఆర్‌బీఐ తీసుకున్న ఈ నిర్ణయం డిజిటల్ బ్యాంకింగ్‌ను మరింత సురక్షితంగా, బాధ్యతాయుతంగా మార్చనుంది. వినియోగదారులు కూడా బ్యాంకింగ్ యాప్‌లను ఉపయోగించేటప్పుడు నిబంధనలను జాగ్రత్తగా చదవడం మంచిది.

# హెచ్‌డీఎఫ్‌సీ కస్టమర్లకు షాకింగ్ న్యూస్.. ఆ ఛార్జీలు భారీగా పెంపు.. ఇక నుంచి బాదుడే..




హెచ్‌డీఎఫ్‌సీ కస్టమర్లకు బిగ్ అలర్ట్. లాకర్ల నిర్వహణకు సంబంధించి కీలక మార్పులు చేసింది. ఇక నుంచి లాకర్లను యాక్సెస్ చేయాలంటే ఆధార్ బయోమెట్రిక్ వివరాలను ఇవ్వాల్సి ఉంటుంది. ఇక లాకర్ల ఛార్జీలను కూడా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ భారీగా పెంచింది. వాటి వివరాలు ఏంటో ఇప్పుడు చూద్దాం. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ లాకర్ల రూల్స్‌లో కీలక మార్పులు చేసింది. లాకర్లను కస్టమర్లు యాక్సెస్ చేసుకునే రూల్స్‌ను కఠినతరం చేసింది. ఇక నుంచి లాకర్లను ఓపెన్ చేయాలంటే ఖచ్చితంగా ఆధార్ అథెంటికేషన్ చేయాల్సి ఉంటుంది. ఆ ప్రక్రియ పూర్తి చేస్తేనే లాకర్‌ను వినియోగదారులు యాక్సెస్ చేయగలరు. లాకర్లను యాక్సెస్ చేసే ముందు వినియోగదారులు అందరూ తప్పనసరిగా ఆధార్ ఆథెంటికేషన్ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుందని, అప్పుడే లాకర్‌కు యాక్సెస్ మంజూరు అవుతుందని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తెలిపింది. ఇక నుంచి బ్యాంక్ ప్రతినిధిని లాకర్ గది బయటే ఉంచుతారు. లాకర్ సురక్షితంగా ఉందని నిర్ధారించేందుకు ఇది ఉపయోగపడుతుందని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ స్పష్టం చేసింది.

### లాకర్ ఎలా యాక్సెస్ చేయాలంటే..?

ఇక నుంచి హెచ్‌డీఎఫ్‌సీ కస్టమర్లు తమ లాకర్‌ను యాక్సెస్ చేయాలంటే ముందుగా ఆధార్‌తో అనుసంధానమైన బయోమెట్రిక్ వివరాలను అందించాల్సి ఉంటుంది. ఆ బయోమెట్రిక్ వివరాలు ఉపయోగించే లాకర్లను యాక్సెస్ చేసుకోవచ్చు. లేకపోతే లాకర్లను తెరవడానికి కుదరదు. ఇప్పటినుంచి కాగిత రహిత విధానంలోని లాకర్ల యాక్సెస్‌ను మార్చుతున్నట్లు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ స్పష్టం చేసింది. లాకర్లకు భద్రత కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు బ్యాంక్ అధికారులు తెలిపారు. సురక్షితంగా, సమర్థవంతంగా లాకర్లను నిర్వహించుకునేందుకు ఈ ప్రక్రియ ఏర్పడుతుందని స్పష్టం చేశారు. ఇక కస్టమర్లు లాకర్లను తెరిచి ఉపయోగించుకున్న తర్వాత బ్రాంచ్ కస్టోడియన్లు తిరిగి చెక్ చేయాల్సిన అవసరం ఉందని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తన ప్రకటనలో స్పష్టం చేసింది.

### లాకర్ ఫీజులు పెంపు

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ లాకర్ల హోల్డర్లకు షాక్ ఇచ్చింది. లాకర్ల ఫీజులను భారీగా పెంచుతూ నిర్ణయం తీసుకుంది. మెట్రో, అర్బన్, సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో లాకర్ల ఛార్జీలను పెంచింది. మెట్రో నగరాల్లో లాకర్లను ఉపయోగించుకునేందుకు ఏడాదికి రూ.5 వేలు చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుతం రూ.2,250గా ఉన్న వార్షిక ఫీజులను ఒకేసారి భారీగా పెంచింది. ఇక పెద్ద లాకర్ల ఛార్జీలను రూ.10 వేల నుంచి రూ.15 వేలకు పెంచింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారమే వీటిని పెంచినట్లు వెల్లడించింది. దాదాపు దశాబ్దం తర్వాత లాకర్ల ఛార్జీలను మార్కెట్ ప్రమాణాలకు అనుగుణంగా పెంచినట్లు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ స్పష్టం చేసింది. కాగా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకుల్లో హెచ్‌డీఎఫ్‌సీ 10వ స్థానంలో ఉండగా.. దేశంలో తొలి స్థానంలో నిలిచింది. లాకర్లకు అదనపు భద్రత, నిర్వహణ ఖర్చుల కారణంగా ఛార్జీలను పెంచినట్లు స్పష్టం చేసింది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి కొత్త రూల్స్ అమల్లోకి రానున్నాయి.

# పీపీఎఫ్ ఖాతాదారులకు కేంద్రం అలర్ట్.. అమల్లోకి కొత్త రూల్.. రెండు అకౌంట్లు ఓపెన్ చేస్తే..

పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ అకౌంట్ గురించి మనందరికీ తెలిసిందే. దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన సేవింగ్స్ స్కీమ్ ఇది. లక్షల మంది ఇందులో పెట్టుబడులు పెడుతున్నారు. సామాన్యులు కూడా తక్కువ మొత్తంలో సొమ్మును ఇందులో పొదుపు చేసుకోవచ్చు. దాదాపు 7.1 శాతం వడ్డీ లభిస్తుంది. డబ్బులు పొదుపు చేసుకోవాలనుకునేవారి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పొదుపు పథకాలను అమలు చేస్తోంది. అందులో బాగా పాపులర్ అయిన, అందరికీ తెలిసిన స్కీమ్ పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్(ప్రాఫీ). ఉద్యోగులు, వ్యాపారులు మాత్రమే కాకుండా సామాన్య ప్రజలు కూడా ఇందులో పెట్టుబడి పెట్టవచ్చు. ఇందులో ఇన్వెస్ట్ చేస్తే అధిక ఆదాయంతో పాటు ట్యాక్స్ బెనిఫిట్స్ కూడా ఉన్నాయి. దీంతో అధిక మొత్తంలో జీతం తీసుకునేవారికి, వ్యాపారులకు ఇది మంచి పథకమని చెప్పవచ్చు. అధిక ఆదాయం, ట్యాక్స్ బెనిఫిట్స్, ప్రభుత్వం నిర్వహించే సేవింగ్స్ స్కీమ్ కావడంతో భద్రత ఉంటుందనే ఉద్దేశంతో చాలామంది పీపీఎఫ్‌లో పెట్టుబడులు పెడుతూ ఉంటారు.

### రెండు పీఎఫ్ ఖాతాలు ఓపెన్ చేయవచ్చా..?

ఒక వ్యక్తి పేరుపై ఒకటి కంటే ఎక్కువ పీపీఎఫ్ ఖాతాలు తెరవచ్చా అనే అనుమానం చాలామందికి ఉంటుంది. కానీ పీపీఎఫ్ నిబంధనల ప్రకారం.. ఒక వ్యక్తి ఒక అకౌంట్ మాత్రమే తెరవడానికి అనుమతి ఉంటుంది. పీపీఎఫ్ స్కీమ్ 2019 నిబంధనల ప్రకారం ఫారం-1 నింపి ఏ వ్యక్తి అయినా సులువుగా ఈ అకౌంట్ తెరవొచ్చు. ఒకటి కంటే ఎక్కువ ఖాతాలు, ఉమ్మడి ఖాతాలు తెరవడానికి అనుమతి లేదు. ఆర్థికశాఖ ఆధ్వర్యంలోని నేషనల్ సేవింగ్స్ ఇన్‌స్టిట్యూట్ అధికారిక వెబ్ సైట్‌లో ఈ వివరాలు స్పష్టంగా ఉన్నాయి.



### రెండో అకౌంట్ చెల్లదు

ఒక వ్యక్తి పేరు మీద రెండు అకౌంట్లు తెరిస్తే.. రెండోసారి తెరిచిన అకౌంట్ చెల్లదు. మీ పీపీఎఫ్ అకౌంట్ పాన్ నెంబర్‌తో లింక్ అయి ఉంటుంది. దీని మీరు రెండో అకౌంట్ ఓపెన్ చేస్తే ఆటోమేటిక్‌గా తెలిసిపోతుంది. దీంతో రెండో అకౌంట్‌ను చెల్లనిదిగా పరిగణిస్తారు. మీరు రెండో ఖాతాలో జమ చేసిన సొమ్మును వడ్డీ లేకుండా తిరిగి ఇచ్చేస్తారు. ఒక వ్యక్తి పేరుపై ఒక పీపీఎఫ్ ఖాతా మాత్రమే తెరవడానికి అనుమతి ఉంది. ఇక మైనర్లకు కూడా పీపీఎఫ్ అకౌంట్ ఓపెన్ చేయవచ్చు. కానీ వారికి 18 ఏళ్లు వచ్చేంతవకు సంరక్షకుడి ఆధ్వర్యంలో ఇది నిర్వహించాల్సి ఉంటుంది. ఒక ఆర్థిక సంవత్సరంలో కనీసం రూ.500 నుంచి గరిష్టంగా రూ.1.50 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. 15 ఏళ్ల పాటు పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. మీకు మెచ్యూరిటీ పిరియడ్ తర్వాత అధిక మొత్తంలో ఒకేసారి వడ్డీతో సహా పొందవచ్చు. ప్రస్తుతం పీపీఎఫ్ వడ్డీ రేటు 7.1 శాతం ఉంది. బ్యాంకుల ఫిక్స్ డ్ డిపాజిట్లతో పోలిస్తే ఇది ఎక్కువనే చెప్పవచ్చు. ఎక్కువ పెట్టుబడి పెట్టాలంటే ఇతర సేవింగ్స్ స్కీమ్‌ను ఎంచుకోవాల్సి ఉంటుంది.

# ఐదేండ్లలో 500 నెక్సా స్టూడియోలు




కార్ల తయారీలో అగ్రగామి సంస్థ మారుతి సుజుకీ ఇండియా.. ప్రీమియం రిటైల్ చెయిన్ నెక్సాను భారీ స్థాయిలో విస్తరించబోతున్నది. 2030-31 నాటికి దేశవ్యాప్తంగా నెక్సా స్టూడియోల సంఖ్యను 700కి పెంచబోతున్నట్టు కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ అధికారి పార్థో బెనర్జీ తెలిపారు. తన 200 అవుట్‌లెట్‌ను హర్యానాలో శుక్రవారం ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ..కంపెనీ మొత్తం విక్రయాల్లో 25-30 శాతం చిన్నగా ఏర్పాటు ప్రీమియం రిటైల్ అవుట్‌లెట్ల నుంచి సమకూరుతుండటంతో వీటిపై ప్రత్యేక దృష్టి సారించినట్టు చెప్పారు. గడిచిన ఏడాదిన్నరలో ప్రతి మూడు రోజులకు ఒక నెక్సా స్టూడియో(అవుట్‌లెట్)ను ప్రారంభించినట్టు చెప్పారు. కంపెనీ మొత్తం విక్రయాల్లో నెక్సా నుంచి 40 శాతం సమకూరుతుండగా, మిగతా 60 శాతం అరెనా షోరూంల నుంచి లభిస్తున్నాయని తెలిపారు. చిన్న స్థాయిలో ఏర్పాటు చేయనున్న నెక్సా స్టూడియోల్లో ప్రీమియం అనుభూతి కల్పించనున్నట్టు, ముఖ్యంగా మెట్రోలు, ఈవీ చార్జింగ్ సదుపాయం కూడా ఈ స్టూడియోలో ఉంటుందన్నారు. ఇటీవల మార్కెట్లోకి విడుదల చేసిన తన తొలి ఈ-విటారా ఎస్‌యూవీ కోసం చార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయబోతున్నది.

# 5 లక్షల కోట్ల సంపద ఆవిరి..
# సెన్సెక్స్ 961, నిఫ్టీ 318 పాయింట్ల పతనం



దేశీయ స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా నిధులను తరలించుకుపోవడం, అంతర్జాతీయ మార్కెట్లు బలహీనంగా ట్రేడవుతుండటం, పలు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో మదుపరులు అమ్మకాలకు మొగ్గుచూపారు. నష్టాల్లో ప్రారంభమైన సూచీలకు మధ్యాహ్నం తర్వాత గ్లోబల్ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలు మరింత నష్టాల్లోకి నెట్టాయి. ఇంట్రాడేలో వెయ్యి పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ వారాంతపు ట్రేడింగ్ ముగిసే సరికి 961.42 పాయింట్లు లేదా 1.17 శాతం కోల్పోయి 81,287.19 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ 317.90 పాయింట్లు లేదా 1.25 శాతం నష్టపోయి 25,178.65 వద్ద స్థిరపడింది. దీంతో మదుపరులు రూ.5 లక్షల కోట్ల సంపదను కోల్పోయారు. బీఎస్‌ఈలో లిస్టైన కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ విలువ రూ.4,98, 603.42 కోట్లు కరిగిపోయి రూ.4,63, 50, 671.27 కోట్లు (5.10 ట్రిలియన్ డాల ర్లు) చేరుకున్నది. దేశీయ స్టాక్ మార్కె ట్లు దిద్దుబాటుకు గురవుతున్నాయని, అంతర్జాతీయ మార్కెట్లు బలహీనంగా ఉండటంతో మదుపరుల్లో సెంటిమెంట్‌ను నీరుగార్చిందని జియోజిట్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు. అమెరికా-ఇరాన్ దేశాల మధ్య యుద్ధమేఘాలు కమ్ముకుంటుండటం, ఏఐకి సంబంధించి అనిశ్చిత పరిస్థితులు కూడా తోడవడంతో మదుపరులు తమ పెట్టుబడులను ఈక్విటీల నుంచి బంగారం వైపు మళ్లించడం కూడా పతనానికి ఆజ్యంపోశాయన్నారు. సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండిగో, మారుతి, కొటక్ బ్యాంక్ షేర్లు రెండు శాతానికి పైగా కోల్పోయాయి. వీటితోపాటు అల్ట్రాటెక్, అదానీ పోర్ట్స్, హెచ్‌యూఎల్, ఐసీఐసీఐ బ్యాంక్, బజాజ్‌ఫైనాన్స్, పవర్‌గ్రిడ్, టాటా స్టీల్, ఐటీసీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బీఈఎల్, రిలయన్స్, ఏషియన్ పెయింట్స్, యాక్సిస్ బ్యాంక్, ఎస్బీఐ, టీసీఎస్, టెక్ మహీంద్రా, టైటాన్, ఎల్‌అండ్‌టీ షేర్లు కూడా నష్టపోయాయి.

హెచ్‌సీఎల్, ట్రెంట్, ఇన్ఫోసిస్, ఎటర్నల్, ఎన్‌టీపీసీ షేర్లు లాభాల్లో ముగిశాయి.

బీఎస్‌ఈ స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ ఇండెక్స్‌లు ఒక్క శాతం వరకు పతనం చెందాయి.

రంగాలవారీగా రియల్టీ సూచీ అత్యధికంగా 2.25 శాతం నష్టపోగా, టెలికాం 1.83 శాతం, ఆటో 1.81 శాతం, మెటల్ 1.57 శాతం, కమోడిటీస్ 1.56 శాతం, ఎఫ్‌ఎంసీజీ 1.52 శాతం, ఆర్థిక సేవలు 1.50 శాతం చొప్పున పతనం చెందాయి.

కానీ, ఐటీ, ఐటీ అనుబంధ రంగాల సూచీ లాభాల్లో ముగిసింది.

ఈ వారం సెన్సెక్స్ 1,527.52 పాయింట్లు లేదా 1.84 శాతం, నిఫ్టీ 392.60 పాయిం ట్లు లేదా 1.53 శాతం పతనం చెందాయి.

# తగ్గిన దేశ వృద్ధిరేటు..
# కొత్త సిరీస్‌లో జీడీపీ గణాంకాలు విడుదల

**అక్టోబర్-డిసెంబర్‌లో 7.8 శాతంగా నమోదు**

**అంతకుముందు త్రైమాసికంలో 8.4 శాతంగా రికార్డు**

**ఈ ఆర్థిక సంవత్సరం 7.6 శాతంగా అంచనా**




దేశ జీడీపీ వృద్ధిరేటు తగ్గుముఖం పట్టింది. పాత సిరీస్‌ను కాదని, కొత్త సిరీస్‌ను తెచ్చి లెక్కించినా.. భారతీయ ఆర్థిక వ్యవస్థలో నెలకొన్న నిస్తేజాన్ని దాచలేకపోయింది నరేంద్ర మోదీ సర్కార్. ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) మూడో త్రైమాసికం (అక్టోబర్-డిసెంబర్)లో ఆర్థిక ప్రగతి రేటు 7.8 శాతంగానే ఉన్నట్టు తేలింది మరి. అంతకుముందు త్రైమాసికం (జూలై-సెప్టెంబర్)తో పోల్చితే 0.6 శాతం పడిపోయింది. నాడు 8.4 శాతంగా ఉన్నది. శుక్రవారం కేంద్ర గణాంకాలు, కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ.. 2022-23 బేస్ ఇయర్ (ఆధారిత సంవత్సరం)తో నూతన వార్షిక, త్రైమాసిక జాతీయ పద్దు అంచనాల సిరీస్‌ను విడుదల చేసింది. ఇప్పటిదాకా ఉన్న 2011-12 బేస్ ఇయర్ జీడీపీ గణన సిరీస్ స్థానంలో దీన్ని తీసుకొచ్చింది. కాగా, జీడీపీ గణనకు బేస్ ఇయర్‌లను ఇలా సవరించడం ఇది తొమ్మిదోసారి.

**ఇదీ సంగతి..**

కొత్త సిరీస్‌తో దేశ జీడీపీ లెక్కింపు పద్ధతిని కేంద్రం సవరించింది. బేస్ ఇయర్‌ను మార్చడమేగాక, దేశంలోని ఆర్థిక కార్యకలాపాలన్నీ ప్రతిబింబించేలా వస్తు, సేవల పన్ను (జీఎస్టీ), ఈ-వాహన్ పోర్టల్‌ల డాటానూ జీడీపీ గణనకు అనుసంధానం చేశారు. ఇంతకుముందు జీఎస్టీ, ఈ-వాహన్ పోర్టల్ డాటా.. జీడీపీ లెక్కింపు పరిధిలోకి వచ్చేది కాదు. ఇదిలావుంటే కొత్త సిరీస్ నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికం జీడీపీ గణాంకాలను కేంద్రం సవరించింది. పాత సిరీస్ ప్రకారం 8.2 శాతంగా ఉంటే.. ఇప్పుడది 8.4 శాతానికి పెరిగింది. దీంతో చూస్తే.. అక్టోబర్-డిసెంబర్ జీడీపీ వృద్ధిరేటు 0.6 శాతం పడిపోయి 7.8 శాతానికే పరిమితమైంది. అయితే గత ఆర్థిక సంవత్సరం (2024-25) అక్టోబర్-డిసెంబర్‌తో పోల్చితే మాత్రం పెరిగింది. అప్పుడు 7.4 శాతంగా ఉన్నది. ఇక ఈసారి తయారీ, సేవా రంగాల్లో వృద్ధి కనిపించినట్టు కేంద్రం చెప్తున్నది.

**ఈసారి 7.6 శాతం**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం దేశ జీడీపీ వృద్ధిరేటు 7.6 శాతంగా నమోదు కావచ్చని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అంచనా వేసింది. పాత సిరీస్‌లో ఈ అంచనా 7.4 శాతంగానే ఉన్నది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 7.1 శాతంగా నమోదైన సంగతి విదితమే. కాగా, జీడీపీ గణనలో బేస్ ఇయర్ మార్పుతో దేశంలోని ఆర్థిక కార్యకలాపాల అసలు విలువ మరింత స్పష్టంగా తెలుస్తుందని మోదీ సర్కార్ భావిస్తున్నది. అందుకే మొత్తం ఆర్థిక సంవత్సరం జీడీపీ అంచనాను పెంచింది. ఇక ఈ 2025-26లో దేశ జీడీపీ విలువ రూ.322.58 లక్షల కోట్లుగా ఉండొచ్చని అంచనా. 2024-25లో రూ.299.89 లక్షల కోట్లుగా ఉన్నట్టు కేంద్ర గణాంకాలు, కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ చెప్తున్నది.

## భారత్ ఎగుమతులు పెరిగాయ్- జనవరిలో

# రూ.7.30 లక్షల కోట్ల ఎక్స్‌పోర్ట్స్- వాణిజ్య లోటు డబుల్ కేంద్రం

2026 జనవరిలో 13.16 శాతం పెరిగిన భారత్ ఎగుమతులు- రూ.6.45 లక్షల కోట్ల నుంచి రూ.7.30 లక్షల కోట్లకు జంప్- రూ.48వేల కోట్ల నుంచి రూ.94వేల కోట్లకు పెరిగిన వాణిజ్య లోటు



ఈ ఏడాది జనవరిలోనూ విదేశాలకు భారతదేశ వస్తు, సేవల ఎగుమతులు 13.16 శాతం పెరిగాయి. 2025 జనవరిలో భారత్ రూ.6.45 లక్షల కోట్ల ఎగుమతులు చేయగా, ఈ సంవత్సరం అదే నెలలో రూ.7.30 లక్షల కోట్లు విలువైన ఎగుమతులను సాధించింది. ఇక దిగుమతులు సైతం 18.77 శాతం పెరిగాయి. 2025 జనవరిలో విదేశాల నుంచి భారత్ రూ.6.94 లక్షల కోట్లు విలువైన వస్తు,సేవలను దిగుమతి చేసుకుంది. 2026 జనవరిలో మన దేశం చేసుకున్న దిగుమతుల విలువ మరింత పెరిగి రూ.8.24 లక్షల కోట్లకు చేరింది. ఈవివరాలను కేంద్ర వాణిజ్యశాఖ కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ సోమవారం మీడియాకు వెల్లడించారు. ఈ సంవత్సరం జనవరిలో భారత్ రూ.94వేల కోట్ల (10.38 బిలియన్ డాలర్ల) వాణిజ్య లోటును ఎదుర్కొందని ఆయన తెలిపారు. 2025 జనవరిలో ఏర్పడిన రూ.48వేల కోట్ల (5.39 బిలియన్ డాలర్ల) వాణిజ్య లోటుతో పోలిస్తే ఇది రెట్టింపు అన్నారు. మొత్తం మీద విదేశాలకు వస్తు,సేవల ఎగుమతిలో భారత్ వేగం కొనసాగిందని రాజేశ్ అగర్వాల్ పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం (2025 – 2026)లో భారత్ మొత్తం ఎగుమతుల విలువ రూ.78 లక్షల కోట్లు (860 బిలియన్ డాలర్ల) దాటే అవకాశం ఉందని ఆయన చెప్పారు. ఇందులో ఒక్క సేవారంగ ఉత్పత్తుల ఎగుమతుల విలువే రూ.37.19 లక్షల కోట్ల దాకా ఉంటుందన్నారు.

10 నెలల్లో భారత్ సాధించిన ఫలితాలివీ

“2025 జనవరితో పోలిస్తే 2026 జనవరిలో విదేశాలకు భారతదేశ వస్తువులు, సరుకుల ఎగుమతి విలువ రూ.3.29 లక్షల కోట్ల నుంచి రూ.3.31 లక్షల కోట్లకు పెరిగింది. ఇక ఇదే వ్యవధిలో భారతదేశ సేవారంగ ఉత్పత్తుల ఎగుమతి విలువ రూ.3.15 లక్షల కోట్ల నుంచి రూ.3.98 లక్షల కోట్లకు పెరిగింది. 2024 ఏప్రిల్ నుంచి 2025 జనవరి మధ్యకాలంలో రూ.61.59 లక్షల కోట్ల వస్తు,సేవల ఎగుమతులు చేసిన భారత్, 2025 ఏప్రిల్ నుంచి 2026 జనవరి మధ్యకాలంలో రూ.65.38 లక్షల కోట్ల ఎగుమతులు చేసింది. స్థూలంగా ఈ ఆర్థిక సంవత్సరం తొలి 10 నెలల్లో (2025 ఏప్రిల్ – 2026 జనవరి) భారతదేశ ఎగుమతుల విలువ 6.15 శాతం పెరిగింది. ఈ వ్యవధిలో అదనంగా రూ.3.62 లక్షల కోట్ల ఎగుమతులను మనం సాధించగలిగాం. వస్తు,ఉత్పత్తులతో పాటు సేవల ఎగుమతుల్లోనూ పురోగతిని నమోదు చేశాం” అని కేంద్ర వాణిజ్యశాఖ కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ వివరించారు.

ట్రేడ్ డీల్‌పై వచ్చే వారం వాషింగ్టన్‌లో చర్చలు

భారత్ – అమెరికా ట్రేడ్ డీల్‌పై లీగల్ అగ్రిమెంట్‌కు అవసరమైన కార్యాచరణపై వచ్చే వారం వాషింగ్టన్ వేదికగా చర్చలు జరుగుతాయని కేంద్ర వాణిజ్యశాఖ కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ వెల్లడించారు. దీనిపై అమెరికా ప్రతినిధులతో చర్చించేందుకు చీఫ్ నెగోషియేటర్ దర్పణ్ జైన్ సారథ్యంలో భారత ప్రతినిధుల బృందం అమెరికాకు వెళ్తుందని ఆయన తెలిపారు. ప్రస్తుతానికి వాణిజ్య ఒప్పందంపై అమెరికా, భారత్ ప్రతినిధుల మధ్య వర్చువల్‌గా సంప్రదింపులు జరుగుతున్నాయని చెప్పారు. ఈ డీల్‌పై లీగల్ అగ్రిమెంట్‌ను రాయడానికి, దానిపై ఇరుదేశాలు ఏకాభిప్రాయానికి రావడానికి కొంత సమయం పడుతుందన్నారు. ఈ ఏడాది మార్చి నెలాఖరు కంటే ముందే అమెరికాతో భారత్ ట్రేడ్ డీల్ కుదిరే అవకాశం ఉందని రాజేశ్ అగర్వాల్ పేర్కొన్నారు. కెనడాతోనూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకునే దిశగా భారత్ ముమ్మర కసరత్తు చేస్తోందన్నారు. దీనితో ముడిపడిన టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్‌లకు భారత్, కెనడాల ప్రతినిధులు ఇప్పటికే తుదిరూపును ఇచ్చారన్నారు.

అమెరికా మార్కెట్ భారత్‌లోని ఆ రంగాలకు ఆరోప్రాణం

“అమెరికా అనేది భారత్‌కు బలమైన మార్కెట్. భారత్‌లోని కార్మిక ఆధారిత రంగాలకు అమెరికా మార్కెట్ ఆరో ప్రాణం లాంటిది. భారత్‌కు చెందిన వస్తు,సేవలపై అమెరికా విధించనున్న 18 శాతం సుంకం విషయానికొస్తే, ఆసియా ఖండంలోనే ఇంతకంటే ఎక్కువ అమెరికా సుంకాలను భరిస్తున్న దేశాలు చాలానే ఉన్నాయి. ఈ సుంకాలను వినియోగదారులు, పరిశ్రమలకు బదిలీ చేస్తే, భారత్‌కు అమెరికా మార్కెట్‌లోకి పూర్తిస్థాయి ప్రవేశం లభిస్తుంది. తప్పకుండా అమెరికా మార్కెట్‌లో ఇతర దేశాలతో భారత వస్తు,ఉత్పత్తులు పోటీపడగలవు. గత క్రిస్మస్ సమయంలో భారత ఎగుమతిదారులు గడ్డుకాలాన్ని చవిచూశారు. అమెరికా మార్కెట్ గిరాకీని వాళ్లు మిస్సయ్యారు. రాబోయే కాలంలో ఈ సమస్య ఉండదు. దేశ రైతులు, మత్స్యకారులు, పాడి రైతులు, డైరీల గురించి ఆలోచించే అన్ని ట్రేడ్ డీల్స్ కుదుర్చుకుంటున్నాం. సున్నిత రంగాలను కాపాడుకుంటున్నాం” అని కేంద్ర వాణిజ్యశాఖ కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ తెలిపారు.

# దుబాయ్‌లో చిక్కుకుపోయిన సింధు పరిస్థితి భయంకరంగా ఉందంటూ పోస్ట్!

పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులు- గల్ఫ్ గగనతలం మూసివేత- దుబాయ్ ఎయిర్ పోర్టులో చిక్కుకున్న పీవీ సింధు



పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు దుబాయ్ ఎయిర్ పోర్ట్ లో చిక్కుకుపోయింది. యుద్ధ ఉద్రిక్తతల ప్రభావం విమాన సర్వీసులపై పడంతో గల్ఫ్ దేశాల్లో విమాన సర్వీసులు నిలిచిపోయాయి. తదుపరి నోటీసు వరకు అన్ని విమాన సర్వీసులను రద్దు చేశారు. దీంతో ఆల్ ఇంగ్లాండ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ కోసం తమ టీమ్ తో కలిసి ఇంగ్లాండ్ వెళ్తున్న సింధు దుబాయ్ లోనే ఆగిపోయింది. ఈ క్రమంలో ఆమె సోషల్ మీడియా వేదికగా అక్కడి తాజా పరిస్థితిని షేర్ చేసింది. ప్రస్తుతానికి తాను సురక్షితంగానే ఉన్నట్లు సింధు పేర్కొంది. దుబాయ్ ఎయిర్ పోర్టు సిబ్బంది, ఇండియా హై కమిషన్ అధికారులు అక్కడి పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని తెలిపింది. ‘ఈ కఠిన పరిస్థితులు కొనసాగుతునే ఉన్నాయి. ఇక్కడ గంట గంటకూ పరిస్థితి మరింత భయంకరంగా మారుతోంది. కొన్ని గంటల కిందటే, విమానాశ్రయంలో మేం చిక్కుకున్న ప్రదేశానికి సమీపంలో పేలుడు సంభవించింది. నా కోచ్ కు దగ్గరలోనే ఆ పొగ, శిథిలాలకు పడడంతో ఆయన అక్కడ్నుంచి త్వరగా తప్పించుకున్నారు‘ ‘మా అందరికీ ఇవి ఉద్రిక్తమైన, భయంకరమైన క్షణాలు. దుబాయ్ ఎయిర్ పోర్ట్ సిబ్బంది, దుబాయ్ అధికారుల అవిశ్రాంత కృషికి థాంక్స్ . మమ్మల్ని సురక్షితమైన ప్రదేశానికి తరలించారు. ప్రస్తుతం మేం సేఫ్ గా ఉన్నాం. మా పరిస్థితిని గమనిస్తూ, మమ్మల్ని సురక్షితంగా ఉంచడానికి నిరంతరం కృషి చేస్తున్న దుబాయ్‌లోని భారత హైకమిషన్‌కు కూడా ప్రత్యేక ధన్యవాదాలు. ప్రస్తుతానికి, మేం విశ్రాంతి తీసుకుంటున్నాం. త్వరలోనే పరిస్థితులు అదుపులోకి వస్తాయని ఆశిస్తున్నాం‘ అని సింధు తమ తాజా పరిస్థితిని వివరించింది

ప్రస్తుత పరిస్థిని షేర్ చేసుకున్న సింధు

కాగా, ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దళాలు శనివారం దాడికి దిగాయి. ప్రతీకారంగా గల్ఫ్ దేశాలు దుబాయ్, బహ్రెయిన్, కువైట్, జోర్డాన్, సౌతా అరేబీయా, ఇరాక్, ఖతార్ దేశాల్లో ఉన్న అమెరికా స్థావరాలపై ఇరాన్ ప్రతి దాడి చేసింది. దీంతో గల్ఫ్ ప్రాంతంలో గగనతలాన్ని మూసి వేశారు. దీంతో అనేక విమాన సర్వీసులకు అంతరాయం కలిగింది. వందలాది ఫ్లైట్లు రద్దు అయ్యాయి. మోదీజీ నాకు హెల్ప్ చేయండి! బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కూడా ప్రస్తుతం దుబాయ్ లో ఉన్నారు. అయితే ఇప్పుడు అక్కడ నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులతో ఆమె ఆందోళన చెందుతున్నారు. ఎలాగైనా ఆమెను భారత్ కు తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ సోషల్ మీడియాలో ఓ పోస్టు షేర్ చేశారు. ‘ప్రధాని నరేంద్ర మోదీ జీ, ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం కారణంగా నేను ప్రస్తుతం దుబాయ్‌లో చిక్కుకున్నా. ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారంగా విమాన సర్వీసులు రద్దు అయ్యాయి. భారత్‌కు రిటర్న్ వచ్చేందుకు ఇప్పుడు సరైన మార్గం లేదు. నేను సేఫ్ గా ఇండియాకు వచ్చేందుకు నాకు సహకారం అందించండి‘ అని సోనాల్ ఇన్ స్టాగ్రామ్ స్టోరీలో పోస్టు పెట్టారు. అయితే సోనాల్ ఇటీవల హాలీడే ట్రిప్ కోసం కొన్ని రోజులు దుబాయ్ వెళ్లినట్లు తెలుస్తోంది.

# ఒక ప్రాణాంతక వ్యాధి – ఎవరికి వస్తుందో తెలుసా

## కండరాల బలహీనత – ఒక్క ఇంజెక్షన్ రూ.16 కోట్లు – అసలేంటిది



చిన్నారి “పునర్విక“ పేరు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరలవుతోంది. ఈ చిన్నారికి పునర్జన్మను ఇవ్వడం కోసం తెలుగు రాష్ట్రాల యువత ఏకమై విరాళాలు సేకరిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లాలోని వెల్దుర్తికి చెందిన సురేశ్ కుమార్, పుష్పావతి దంపతులకు 2025 ఏప్రిల్ 12న జన్మించింది. అయితే, 6 నెలలైనా చిన్నారిలో ఎలాంటి కదలికలు లేకపోవడంతో తల్లిదండ్రులు వైద్య పరీక్షలు చేయించారు. అప్పుడు పాప అరుదైన స్పైనల్ మస్క్యులర్ అంట్రోఫీ (ఎస్ఎంఏ) అనే సమస్యతో బాధపడుతున్నట్లు బయటపడింది. దీనికి రూ. 16 కోట్ల విలువ చేసే ఇంజెక్షన్ మాత్రమే చికిత్స అని డాక్టర్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఎస్ఎంఏ అంటే కారణమేంటి? లక్షణాలు? నివారించుకోవచ్చా లాంటి విషయాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం! పుట్టిన తర్వాత నెలలు గడుస్తున్న కొద్దీ మెడ నిలపటం, బోర్లా పడటం, పాకటం, కూర్చోవటం, నిల్చోవటం, నడవడం ఇలా ఒక్కొక్కటిగా అలవడుతూ వస్తుంటాయి. చిన్నారుల దృష్టితో చూస్తే ఒక్కోటీ ఒక్కో ఘన విజయమే. బలం మొత్తం కూడదీసుకొని ఒక్కో పని నేర్చుకుంటారు. ఇందుకు వెన్నుపాములోని నాడీ కణాలు కీలక పాత్ర పోషిస్తాయి. వీటి నుంచి అందే సంకేతాల మీదనే కండరాల కదలికలు ఆధారపడి ఉంటాయి. ఎస్ఎంఏ సమస్యతో పుట్టిన పిల్లల్లో ఇవే కొరవడతాయి. మన దేశంలో ఏటా సుమారు 4 వేల మంది శిశువులు ఈ సమస్యతో జన్మిస్తున్నారని గణాంకాలు చెబుతున్నాయి. ఈ ప్రాబ్లమ్ వచ్చిందంటే ఒకప్పుడు ఆశలు వదులుకునేవారు. కానీ, ఇప్పుడు దీనికి చికిత్స ఉంది. ఇది జన్యు చికిత్సలోనే ఓ అత్యద్భుత విజయంగా నిలుస్తోంది. దీన్ని ముందే గుర్తించటం, ఆధునిక చికిత్స అందించడం వల్ల ఎంతో మంది పిల్లలు హాయిగా జీవించగలుగుతున్నారు. కానీ.. ఈ జన్యు చికిత్స అత్యంత ఖరీదైంది కావటమే అడ్డంకిగా మారింది.

ఏంటీ సమస్య : స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ అనేది కండరాల బలహీనతను మరింత తీవ్రతరం చేసే జన్యుపరమైన పరిస్థితి అని అధ్యయనం పేర్కొంది. ఇది వెన్నుపాములోని ప్రత్యేకమైన యాంటీరియల్ హార్న్ సెల్స్ (నాడీ కణాల) మీద తీవ్ర ప్రభావం చూపుతుంది. కూర్చోవటం, నిల్చోవటం, పాకటం, నడవటం, మింగటం, శ్వాస తీసుకోవటం వంటి పనులకు సాయం చేసే కండరాలను ఈ యాంటీరియల్ హార్న్ కణాలే నియంత్రిస్తాయని ప్రముఖ న్యూరోసైన్సెస్ పీడియాట్రిక్ న్యూరాలజిస్ట్ డా. రమేశ్ కోణంకి చెబుతున్నారు. ఇవి క్షీణించినా, మరణించినా కండరాలు క్రమంగా బలహీనం అవుతాయని అంటున్నారు. ఇదే జరిగితే.. పిల్లలు కూర్చోవటం, లేవటం, నడవటం కష్టమవుతుందని పేర్కొంటున్నారు. కొన్నిసార్లు శ్వాస తీసుకోవటం, ఆహారం మింగటమూ కష్టం కావొచ్చని తెలియజేస్తున్నారు. వీరి తెలివి తేటలు అందరిలా మామూలుగానే ఉన్నప్పటికీ.. కాళ్లూ, చేతుల భాగాల్లో కదలికలు దెబ్బతింటాయని చెబుతున్నారు. కారణమేంటి : (సర్వైవల్ మోటర్ న్యూరాన్1) జన్యువులో లోపం కారణంగా ఎస్ఎంఏ తలెత్తుతుందట. వెన్నుపాములోని చలన నాడీ కణాలు సజీవంగా ఉండటానికి, సక్రమంగా పనిచేయటానికిది ఎస్ఎంఎన్1 జన్యువులు తోడ్పడుతాయని రమేశ్ కోణంకి చెబుతున్నారు. శరీరంలోని వివిధ కండరాల కదలికలను నియంత్రించటంలో కీలక పాత్ర పోషించే ఎస్ఎంఎన్ ప్రొటీన్ దీన్నుంచే పుట్టుకొస్తుందట. ఈ జన్యువు లోపిస్తే ప్రొటీన్ తగినంత ఉత్పత్తి కాదని పేర్కొంటున్నారు. దీంతో చలన నాడీ కణాలు క్రమంగా దెబ్బతింటూ వస్తాయని తెలియజేస్తున్నారు. ఫలితంగా, మెదడు, కండరాల మధ్య సంకేతాల ప్రసారం ఆగిపోతుందని వివరిస్తున్నారు. ఇది క్రమంగా కండరాల బలహీనతకు, చచ్చుబడటానికి దారితీస్తుందని చెబుతున్నారు. అనేది వయసుతో పాటు ముదురుతూ వచ్చే సమస్య. అంటే, పిల్లలు పెద్దగా అవుతున్న కొద్దీ బలహీనమవుతూ వస్తారని చెబుతున్నారు. నిజానికి, ఎస్ఎంఎన్1 జన్యు లోపాన్ని ఎస్ఎంఎన్2 జన్యు ప్రతుల సంఖ్యను బట్టి తీవ్రత ఆధారపడి ఉంటుందని పేర్కొంటున్నారు. వీటి ప్రతులు ఎంత ఎక్కువగా ఉంటే జబ్బు తీవ్రత అంత తగ్గుతుందని తెలియజేస్తున్నారు. శిశువుల్లో : కండరాలు, కాళ్లూ, చేతులూ వదులుగా, వేలాడుతున్నట్టుగా (హైపోటోనియా) ఉంటాయంటున్నారు. అంతేకాదు, మెడ సరిగా నిలపలేకపోవటం, పక్కకు దొర్లలేకపోవటం, బలహీనంగా ఏడవటం, పాలు సరిగా తాగకపోవటం, శ్వాస తీసుకోవటంలో ఇబ్బంది పడటం కనిపిస్తుందని పేర్కొంటున్నారు. కాస్త పెద్ద పిల్లల్లో : నిద్రపోయిన తర్వాత లేచి కూర్చోవడానికి చాలా ఇబ్బంది పడతారని నిపుణులు చెబుతున్నారు. అలాగే, కూర్చున్నప్పుడు ముందుకు వంగుతారని చెబుతున్నారు. దేనినైనా పట్టుకొని లేవటమూ, నడవటమూ కష్టంగా ఉంటుంది. పెద్ద పిల్లల్లో : నడుస్తున్నప్పుడు పక్కలకు ఊగటం, నేల మీది నుంచి లేవటానికి కష్టపడటం, మెట్లు ఎక్కటానికి, దిగటానికి ఇబ్బంది పడటం, చేతులు వణకటం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. బలంగా దగ్గలేకపోవటం, తరచూ ఛాతీ ఇన్ ఫెక్షన్లు రావటం, వీపు కండరాల బలహీనత మూలంగా పెద్ద పిల్లల్లో వెన్నెముక పక్కకు వంగటం వంటి లక్షణాలు ఉంటాయట. నాలుగు రకాలు : అప్పుడే పుట్టిన శిశువుల దగ్గరి నుంచి పెద్దవారి వరకూ ఏ వయసులో అయినా రావొచ్చంటున్నారు నిపుణులు. జబ్బు లక్షణాలు ఏ వయసులో మొదలయ్యాయి దాని తీరు, తీవ్రత ఎలా ఉన్నాయి ఆధారంగా ఎస్ఎంఏను నాలుగు రకాలుగా వర్గీకరించారని అధ్యయనం పేర్కొంది. టైప్ 1 : ఇందులో కండరాల బలహీనత 3 నుంచి 4 నెలల వయసు నుంచే మొదలవుతుంది. అరుదుగా కొంతమందికి పుట్టుకతోనే బలహీనత ఉండొచ్చు. ఈ పిల్లలు మెడ సరిగా నిలపలేకపోవడం, పాకటంలో ఇబ్బంది పడతారు. సరిగా కూర్చోలేరు. తరచూ శ్వాస సమస్యలతో ఇబ్బంది పడుతుంటారు. సరైన చికిత్స అందకపోతే ఇలాంటి పిల్లలు రెండేళ్లలోపే మరణించవచ్చంటున్నారు నిపుణులు. శ్వాస తీసుకోవటానికి తోడ్పడే కండరాలు బలహీనంగా ఉండడమే ఈ పరిస్థితికి ప్రధాన కారణమని చెబుతున్నారు. టైప్ 2 : సాధారణంగా 18 నెలలు (ఏడాదిన్నర) వయసు వచ్చేసరికి కండరాల బలహీనత ప్రారంభమవుతుంది. వీళ్లు తమంత తాము కూర్చోగలరు. కానీ సొంతంగా నడవలేరు. దేనినైనా పట్టుకొని లేవటానికీ కష్టపడతారు. వయసు పెరుగుతున్న కొద్దీ బలహీనత ఎక్కువవుతుందంటున్నారు నిపుణులు. 5-10 ఏళ్లు వచ్చేసరికి కూర్చునే సామర్థ్యాన్నీ కోల్పోతారని పేర్కొంటున్నారు. అలాగే, శ్వాస కండరాల బలహీనత, వెన్నుపాము లోపాల మూలంగా జీవనకాలమూ తగ్గుతుందని తెలియజేస్తున్నారు. టైప్ 3 : ఇది 18 నెలల తర్వాత కనిపిస్తుంది. ఈ పిల్లలు తమంత తాము నడవగలరు. కానీ, కింద కూర్చొని లేవటానికి ఇబ్బంది పడతారు. మెట్లు ఎక్కటం, పరుగెత్తటమూ కష్టంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఏళ్లు గడుస్తున్న కొద్దీ నడిచే సామర్థ్యమూ కొరవడుతుందని అంటున్నారు. టైప్ 4 : 18 ఏళ్ల తర్వాత టైప్ 4 అభివృద్ధి చెందుతుంది. లక్షణాలలో తేలికపాటి నుంచి మితమైన కాళ్ల కండరాల బలహీనత, ఇతర లక్షణాలు కనిపిస్తాయి. అధునాతన చికిత్సలు : వీలైనంత త్వరగా గుర్తించి, చికిత్స ప్రారంభించటం చాలా ముఖ్యం. లేకపోతే కండరాలు బలహీనమై కూర్చోవటమే కష్టం కావొచ్చంటున్నారు నిపుణులు. కొన్నిసార్లు ప్రాణాంతకంగానూ పరిణమించొచ్చని హెచ్చరిస్తున్నారు. గతంలో ఎస్ఎంఏకు దన్నుగా నిలిచే చికిత్స తప్ప మరొకటి ఉండేది కాదని, ఇప్పుడు జబ్బును మార్చేయగల చికిత్సలు అందుబాటులోకి వచ్చాయని సూచిస్తున్నారు. న్యూసినెర్సన్ : అన్నిరకాల ఎస్ఎంఏకు అనుమతి పొందిన తొలి ఔషధం ఇదే. దీన్ని ఇంజెక్షన్ల రూపంలో వెన్నుపాములోకి ఇస్తారు. ప్రతి 4 నెలలకు ఒక మోతాదు ఇస్తే సరిపోతుంది. ఇది ఎస్ఎంఎన్2 ప్రొటీన్ ఉత్పత్తిని పెంచటం ద్వారా జబ్బు అదుపులో ఉండటానికి తోడ్పడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ ఇంజెక్షన్లను పిల్లలు జీవితాంతం తీసుకోవాల్సి ఉంటుందని తెలియజేస్తున్నారు. ఇంట్రావీనస్ జన్యు చికిత్స : దీన్ని లైఫ్ లో ఒక్కసారి తీసుకుంటే చాలు. ఇందులో కృత్రిమంగా తయారుచేసిన ఎస్ఎంఎన్1 జన్యు ప్రతిని రక్తనాళం ద్వారా రక్తంలో ప్రవేశపెడతారు. ఇది మెదడు, చలన నాడీ కణాలకు చేరుకుంటుందని నిపుణులు చెబుతున్నారు. ఎస్ఎంఎన్1 ప్రొటీన్ ఉత్పత్తిని పెంచుతుందని అంటున్నారు. దీన్ని శిశువులకు, రెండేళ్ల లోపు పిల్లలకు ఇవ్వచ్చని సూచిస్తున్నారు. రిస్డిప్లామ్ : ఇది నోటి ద్వారా తీసుకునే ఔషధం. పొడి రూపంలో ఉండే దీన్ని ద్రవ రూపంలోకి మార్చి తీసుకోవాల్సి ఉంటుందంటున్నారు నిపుణులు. రోజుకోసారి చొప్పున జీవితాంతం వాడుకోవాలని చెబుతున్నారు. చిన్నారుల దగ్గరి నుంచి పెద్దవాళ్ల వరకూ అన్ని రకాల ఎస్ఎంఏలకూ పనిచేస్తుంది. ఇంట్రాథీకల్ జన్యు చికిత్స : ఇది ఈ మధ్యకాలంలో అనుమతి పొందిన అధునాతన చికిత్స. దీన్ని నేరుగా వెన్నుపాములోకి ఇవ్వాల్సి ఉంటుందంటున్నారు నిపుణులు. ఇందులోనూ కృత్రిమ ఎస్ఎంఎన్1 జన్యు ప్రతిని శరీరంలోకి ప్రవేశపెడతారని చెబుతున్నారు. ఒకసారి తీసుకుంటే సరిపోతుందని పేర్కొంటున్నారు. దీన్ని 2 నుంచి 18 ఏళ్ల పిల్లలకు ఇవ్వచ్చని వివరిస్తున్నారు. నిపుణుల బృందం అవసరం : నాడీకండర బలహీనత చికిత్సకు రకరకాల నిపుణులు అవసరం ఉంటుంది. మందులతో పాటు ముమ్ముందు ఇతరత్రా సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తగా ఉండటం తప్పనిసరంటున్నారు నిపుణులు. అందువల్ల నిపుణుల బృందం పర్యవేక్షణలో సమష్టిగా ప్రయత్నించాల్సి ఉంటుందని తెలియజేస్తున్నారు. ఎస్ఎంఏ బాధితులకు కండరాలు బలం పుంజుకోవటానికి, కదలికలు సాఫీగా సాగేలా చూడటానికి ఫిజికల్ థెరపీ, రిహాబిలిటేషన్ అవసరమవుతుందని వెల్లడిస్తున్నారు. తల్లిదండ్రులకు జన్యులోపమున్నా కారక జన్యు లోపం తల్లిదండ్రుల నుంచి పిల్లలకు సంక్రమిస్తుందని అధ్యయనం పేర్కొంది. అయితే తల్లిదండ్రులకు జన్యు లోపం ఉన్నా పిల్లలకు కచ్చితంగా రావాలనేమీ లేదు. తల్లిదండ్రుల్లో ఎవరో ఒకరికి జన్యు లోపముంటే పిల్లలకు జబ్బు రాదు. ఇద్దరికీ జన్యు లోపముంటే 25 శాతం ముప్పు పొంచి ఉంటుందంటున్నారు నిపుణులు. అంటే ప్రతి నలుగురిలో ఒకరికి మాత్రమే జబ్బుగా మారుతుందట. మిగతా వారిలో జన్యు లోపమున్నా ఆరోగ్యంగానే ఉంటారని చెబుతున్నారు. కాకపోతే పెద్దయ్యాక వీరి నుంచి పిల్లలకు జన్యులోపం సంక్రమించే అవకాశముందని తెలియజేస్తున్నారు. నిర్ధారణ ఇలా : నాడుల పనితీరును తెలిపే నర్వ్ కండక్షన్ పరీక్ష ద్వారా ఎస్ఎంఏను నిర్ధారిస్తారు. అలాగే మీథ్యా అనే రక్త పరీక్ష కూడా అవసరమవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఎస్ఎంఎన్1 జన్యువు లోపించినా, మార్పులు తలెత్తినా బయటపడతాయని పేర్కొంటున్నారు. ఒకప్పుడు ఎస్ఎంఏ నిర్ధారణకు కండరం నుంచి చిన్న ముక్కను తీసి పరీక్షించేవారని, మీథ్యా రక్త పరీక్ష అందుబాటులోకి వచ్చాక దీని అవసరం లేదని తెలియజేస్తున్నారు. చాలా పాశ్చాత్య దేశాల్లో నవజాత శిశువులకు ముందస్తు పరీక్షల్లో భాగంగా ఎస్ఎంఏ పరీక్షనూ చేస్తున్నారట. దీంతో లక్షణాలు ఆరంభం కావటానికి ముందే జబ్బును పట్టుకోవటం సాధ్యమవుతోందని అంటున్నారు. ఆనవాళ్లు కనిపిస్తే సత్వరం చికిత్స మొదలెట్టటానికీ వీలవుతోందని తెలియజేస్తున్నారు. నివారించుకోవచ్చా : పిల్లలు పుట్టిన తర్వాత ఎస్ఎంఏ నివారణ సాధ్యం కాదు. కానీ, పుట్టక ముందు జాగ్రత్త పడొచ్చంటున్నారు నిపుణులు. కొత్తగా పెళ్లయి, సంతానం కోసం ప్రయత్నించే వారు ముందుగానే జన్యు పరీక్ష చేయించుకొని, లోపాన్ని గుర్తించొచ్చని తెలియజేస్తున్నారు. ఒకవేళ గర్భం ధరించినా ఉమ్మనీటిని పరీక్షించి, జన్యులోపాన్ని తెలుసుకోవచ్చని చెబుతున్నారు. ఒక జన్యు ప్రతి తల్లి నుంచి, మరో ప్రతి తండ్రి నుంచి సంక్రమిస్తుందని పేర్కొంటున్నారు. రెండింటిలో లోపం ఉంటేనే బిడ్డకు జబ్బు లక్షణాలు మొదలవుతాయని వివరిస్తున్నారు. ఒక ప్రతిలోనే మార్పులుంటే ఆరోగ్యంగానే ఉంటారని వెల్లడిస్తున్నారు. కాబట్టి, వీటి ఆధారంగా గర్భాన్ని కొనసాగించాలో, వద్దో నిర్ణయించుకోవచ్చని సూచిస్తున్నారు. పుట్టిన తర్వాత నవజాత శిశువులకు ముందస్తు పరీక్ష చేయించవచ్చని చెబుతున్నారు. ఇది జన్యు లోపాన్ని ఆపలేదు కానీ కండరాలు దెబ్బతినక ముందే చికిత్స ఆరంభిస్తే వైకల్యం బారినపడకుండా కాపాడుకోవచ్చని పేర్కొంటున్నారు. రాత్రిపూట బైప్యాప్ పరికరంతో శ్వాస సరిగా తీసుకునేలా చూసుకోవాల్సి ఉంటుందని తెలియజేస్తున్నారు. లంగ్స్ నుంచి జిగురు ద్రవం బయటకు వెళ్లటానికి, శ్వాస సరిగా తీసుకునేలా చూడటానికి, శ్వాస సమస్యల నివారణకు ఛాతీ ఫిజియోథెరపీ కూడా అవసరమంటున్నారు. డాక్టర్లు సలహా మేరకు మంచి పోషకాహారం తీసుకోవటం చాలా అవసరమని చెబుతున్నారు. కండరాలకు సత్తువ లభించేలా, రోగనిరోధకశక్తి పెంపొందేలా ఆహారంలో మార్పులు చేసుకోవాల్సి ఉంటుందని వివరిస్తున్నారు. వెన్నెముక, కీళ్లు బాగుండటానికి ఎముకల నిపుణుల తోడ్పాటు కావాలని తెలియజేస్తున్నారు. వంగిన వెన్నెముకను సరిచేయటమూ ముఖ్యమట. న్యుమోనియా వంటి శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ల నివారణకు అవసరమైన టీకాలు ఇప్పించటం చాలా అవసరమని చెబుతున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# టీ20 వరల్డ్ కప్ చరిత్రలో ‘ఒకేఒక్కడు‘- మూడుసార్లు ఫైనల్ ఆడిన ఏకైక భారత క్రికెటర్

## టీ20 వరల్డ్ కప్ లో అరుదైన ఘనత- మూడు సార్లు ఫైనల్స్ ఆడిన ఏకైక భారత ఆటగాడిగా రికార్డ్




క్రికెట్ లో ఎన్నో రికార్డులు చూస్తుంటాం కానీ కొన్ని మాత్రం చాలా స్పెషల్ గా ఎప్పటికీ గుర్తుండిపోతాయి. ముఖ్యంగా వరల్డ్ కప్ లాంటి మెగా టోర్నీలో ఏ ప్లేయరైనా ఫైనల్ కు వెళ్లి టైటిల్ నెగ్గాలని అనుకుంటాడు. ఇలాంటి మెగా టోర్నీల్లో ఫైనల్ వరకు వెళ్లడం అనేది పెద్ద సవాలుతో కూడుకున్నది. అలాంటిది ఒక క్రికెటర్ ఒకటికాదు, రెండు కాదు ఏకంగా మూడుసార్లు తన కెరీర్లో టీ20 వరల్డ్ కప్ ఫైనల్ ఆడాడు. అది కూడా భారత ప్లేయరే కావడం విశేషం. 2007లో ఈ పొట్టి ఫార్మాట్ మొదలైనప్పటి నుంచి టీమ్ఇండియా ఎంతో మంది దిగ్గజాలను చూసింది. కానీ ఇన్నేళ్లలో ఒక్కడంటే ఒక్కడే మూడుసార్లు ఫైనల్ మ్యాచ్ ఆడాడు. అందుకో రెండుసార్లు ట్రోఫీని ముద్దాడాడు. మరి ఈ అరుదైన ఘనత దక్కించుకున్న మన భారత క్రికెటర్ ఎవరో? ఆ జర్నీ ఏంటో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం!

ఎంట్రీలోనే పాకిస్థాన్ పై సూపర్ విక్టరీ

ఆ ఆటగాడు మరెవరో కాదు, మన ‘హిట్ మ్యాన్ రోహిత్ శర్మ‘. తన కెరీర్ ప్రారంభంలోనే రోహిత్ కు 2007 టీ20 వరల్డ్ కప్ ఫైనల్ ఆడే అవకాశం వచ్చింది. సౌతాఫ్రికాలో జరిగిన ఆ టోర్నీలో దాయాది దేశం పాకిస్థాన్ తో ఫైనల్ ఫైట్ జరిగింది. ఆ ఉత్కంఠభరితమైన మ్యాచ్ లో రోహిత్ మెరుపు ఇన్నింగ్స్‌తో అదరగొట్టాడు. 16 బంతుల్లోనే 30 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఎంఎస్ ధోనీ కెప్టెన్సీలో భారత్ ఆ మ్యాచ్ గెలిచి తొలిసారి వరల్డ్ ఛాంపియన్ గా నిలిచింది. యువ క్రికెటర్ గా కెరీర్ తొలినాళ్లలోనే ప్రపంచ కప్పును ముద్దాడటం రోహిత్ కు ఎప్పటికీ ప్రత్యేకంగా ఉండిపోతుంది.

రెండోసారి ఫైనల్- ఈసారి మిస్!

ఏడేళ్ల గ్యాప్ తర్వాత 2014లో టీమ్ఇండియా రెండోసారి టీ20 ఫైనల్ చేరింది. ఈ జట్టులోనూ రోహిత్ శర్మ సభ్యుడే. బంగ్లాదేశ్ వేదికగా జరిగిన ఈ టోర్నీలో భారత్ అదరగొట్టి ఫైనల్ దాకా వెళ్లింది. అయితే అక్కడ శ్రీలంకతో జరిగిన మ్యాచ్ లో టీమ్ఇండియాకు నిరాశ ఎదురైంది. ధోనీ కెప్టెన్ గా ఉన్నప్పుడు ఐసీసీ ఫైనల్ లో భారత్ ఓడిపోయిన ఏకైక మ్యాచ్ ఇదే కావడం గమనార్హం. రోహిత్ ఈ మ్యాచ్ లో 26 బంతుల్లో 29 పరుగులు చేశాడు.

ఈసారి కెప్టెన్‌గా!

రోహిత్ శర్మ కెరీర్ లోనే హైలైట్ గా నిలిచిపో సందర్భం 2024 టీ20 వరల్డ్‌కప్. వెస్టిండీస్- అమెరికా సంయుక్త వేదికలుగా జరిగిన ఈ టోర్నీలో రోహిత్ కెప్టెన్ గా భారత జట్టును నడిపించాడు. సౌతాఫ్రికాతో జరిగిన హోరాహోరీ ఫైనల్ మ్యాచ్ లో టీమ్ఇండియా ఉత్కంఠ విజయం సాధించింది. దీంతో 18ఏళ్ల తర్వాత భారత్ మళ్లీ టీ20 వరల్డ్ ఛాంపియన్ గా నిలిచింది. ఈ మ్యాచ్ తో రోహిత్ శర్మ మూడు టీ20 వరల్డ్ కప్ ఫైనల్స్ ఆడిన ఏకైక భారతీయ క్రికెటర్‌గా సరికొత్త చరిత్ర సృష్టించాడు.

కోహ్లీ ధోనీకి కూడా సాధ్యం కాని రికార్డ్

ప్రపంచవ్యాప్తంగా చూస్తే, మూడు సార్లు టీ20 వరల్డ్ కప్ ఫైనల్స్ ఆడిన ప్లేయర్లు చాలా తక్కువ మంది ఉన్నారు. మన దేశం నుంచి ఆ గౌరవం కేవలం రోహిత్ శర్మకు మాత్రమే దక్కింది. విరాట్ కోహ్లీ, ధోనీకి కూడా సాధ్యం కానీ ఈ అరుదైన ఫీట్ ను రోహిత్ సాధించడం విశేషం. ధోనీ (2007, 2014), విరాట్ (2014, 2024) రెండుసార్లే ఫైనల్స్ ఆడారు. అలా యువ ఆటగాడిగా అరంగేట్రం చేసి, అదే జట్టుకు కెప్టెన్ గా వరల్డ్ ఛాంపియన్ గా నిలబెట్టిన ఘతన హిట్ మ్యాన్ కే దక్కుతుంది.

సక్సెస్ ఫుల్ గా రిటైర్మెంట్

2024 వరల్డ్ కప్ గెలిచిన వెంటనే రోహిత్ శర్మ టీ20 ఫార్మాట్కు రిటైర్మెంట్ ఇచ్చేశాడు. 18ఏళ్ల సుదీర్ఘ టీ20 కెరీర్ లో రోహిత్ 159 మ్యాచ్ ల్లో 4231 పరుగులు చేశాడు. ఇందులో 5 సెంచరీలు ఉండడం విశేషం. అలాగే రోహిత్ టీ20లకు గుడ్ బై చెప్పే నాటికి ఈ ఫార్మాట్ లో అత్యధిక పరుగులు బాదిన బ్యాటర్ గా అతడే టాప్ లో ఉన్నాడు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com